ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
: fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
26-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 85 పేజీలు : 10+4 వెల : 6.50

మైత్రి మూవీమేకర్స్‌పై ఐటి దాడులు 3లో

సిసోడియా సహా నలుగురిపై సిబిఐ మరో ఛార్జిషీటు 7లో



మంగళవారం తిరువనంతపురంలో జెండా ఊపి వందేభారత్‌రైలు ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ

# అర్థాకలితో 'అతిథు'ల అగచాట్లు




### ఆరె నెలలుగా వేతనాలు అందని 'గెస్టు లెక్చరర్లు'
### సంవత్సరంలో అయిదారు నెలలకే జీతాలు!
### అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చినా అమలు కాని వైనం
### సమాన పనికి సమాన వేతనం కరవు
### తీవ్ర ఇబ్బందుల్లో అతిథి అధ్యాపకులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** త్రిమెన్ కమిటీ ద్వారా నియామకం అయిన ఇంటర్ అతిథి (గెస్ట్) అధ్యాపకులు, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉండగా, రాష్ట్రప్రభుత్వం గత 6 నెలల నుండి వేతనాలు ≫2



రెగ్యులర్, కాంట్రాక్ట్ లెక్చరర్లతో సమానంగా పనిచేస్తున్నా.. సమాన వేతనం ఇవ్వడం లేదు.
-గుర్రాల సాయికృష్ణ, జగిత్యాల



వేతనాల్లో కోతలు పెడుతున్నారు. మాకు 12 నెలల పని కల్పించాలి. ప్రతి నెల వేతనం అందజేయాలి.
-ఉప్పుల శిరీష



ప్రతి నెల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి. మా ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా.
-కల్లెపల్లి శంకరయ్య



మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి. సంవత్సర ప్రారంభంలోనే విధుల్లోకి తీసుకోవాలి.
-మల్లారపు ప్రవీణ్ కుమార్



## ఎన్డీఏపై వ్యతిరేకత లేదు
### ప్రత్యేక హోదా కోసమే బయటికొచ్చాం
### రిపబ్లిక్ టివి సమ్మిట్‌లో టిడిపి అధినేత చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్25:** ఇంగ్లీష్ న్యూస్ ఛానల్ 'రిపబ్లిక్ టీవీ' మంగళవారం నిర్వహించిన ప్రారంభ సమ్మిట్‌లో తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. టైమ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్... ది నీడ్ టు కీప్ ఫైటింగ్ అనే అంశంపై రిపబ్లిక్ టీవీ రెండు రోజుల సమ్మిట్ నిర్వహిస్తుంది. ఈ సమ్మిట్‌లో వివిధ సెషన్స్‌లో... ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలు, పలు రంగాల నిపుణులు,ప్రముఖులు పాల్గొననున్నారు. ≫7

# కళ్లాల్లో క'న్నీ'ళ్లు!



ఖమ్మం జిల్లాలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి ధాన్యం కళ్లాలు జలమయమైన దృశ్యం

### చేతికందే దశలో పంటలు వర్షార్పణం
### ఉత్తర తెలంగాణను వణికించిన వడగండ్ల వాన
### తడిసి ముద్దయిన వరి, మిర్చి
### వెన్ను విరిగిన మొక్కజొన్న
### నేలరాలిన మామిడి, అరటి

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

పంట చేతికి అందే వేళ పగబట్టినట్లుగా పడుతున్న వడగండ్ల వానలు కర్షకుల కంట నీరు పెట్టిస్తున్నాయి. ఆరుగాలం శ్రమ అకాల వర్షాల పాలవడంతో నిలువెల్లా కుంగిపోవడం రైతుల వంతవుతోంది. కల్లాల్లో విలయానికి సిద్ధంగా ఉన్న దశలో వరిధాన్యం వర్షార్పణం అవడంతో అన్నదాతలకు కన్నీళ్లు దిక్కవుతున్నాయి. వడగండ్ల వానతో పాటు భారీ గాలులు వీచడంతో వెన్ను విరిగినట్లుగా మొక్కజొన్న పంట నేల వాలిన దృశ్యాలు తెలంగాణ జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లోనూ కనిపిస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల మాటెలా ఉన్నా మంగళవారం ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షం రైతాంగానికి తీరని నష్టాన్ని మిగిల్చింది. వేలాది ఎకరాల్లో పంటలు నీట పాలయ్యాయి. కోత కొచ్చిన వరి, మామిడి, మిరప లాంటి పంటలు దెబ్బతాన్నాయి. మరోవైపు పంట నష్టాన్ని అంచనా వేయాలని ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించింది. తెలంగాణలో గత పదిరోజులుగా వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి.పగలంతా భరించలేని ఎండలు, సాయంత్రం ఊహించని వర్షాలు. వాతావరణం సాయంత్రం ఒక్కసారిగా చల్లబడి విచిత్ర పరిస్థితి నెలకొంటోంది. ఈదురు గాలులతో వర్షాలు కురుస్తున్నాయి. వడగండ్లు పడుతున్నాయి. అయితే ఉత్తర తెలంగాణలో మంగళవారం కురిసిన అకాల వర్షం రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది. కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో కురిసిన వడగండ్ల వానకు కంది, మిరప, మామిడి, పెసర, పత్తి, వరిపంటలు దెబ్బతిన్నాయి. చేతికి వచ్చిన పంట కళ్ల ముందే వర్షార్పణం కావడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వరిపంట, మిర్చి, మొక్కజొన్న ≫7



### కొత్త సచివాలయంలోకి
## నేటి నుంచి 'శాఖలు'
### ఐదో అంతస్తు వరకు మంత్రులకు ఛాంబర్లు
### 6వ అంతస్తులో సిఎం కెసిఆర్, సిఎస్ చాంబర్లు, 5లో జిఎడి
### 30న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ప్రారంభం
### ఆ రోజు మధ్యాహ్నం 1.20 కి సీట్లో కూర్చోనున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్ తెలంగాణ సచివాలయ భవనం ఈనెల 30వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అందులోకి కార్యాలయాల తరలింపు ప్రక్రియ అధికారికంగా బుధవారం నుంచే ప్రారంభం కానుంది. ఈ మేరకు అన్ని శాఖలకు ప్రభుత్వ ≫2

## మన్‌కీబాత్ వీక్షకులు 100 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** ప్రధాని నరేంద్రమోడీ నిర్వహించిన నెలవారీ రేడియో కార్యక్రమం మన్‌కీబాత్‌ను కనీసం ఒక్కసారైనా చూసిన వారు దేశంలో సుమారు వందకోట్లమందికిపైగా ఉన్నట్లు రోహతక్ ఐఐఎం నిర్వహించిన సర్వేలో తేలింది. ప్రసారభారతి, ఐఐఎంలు సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించాయి. ఈనెల 30న వందవ ఎపిసోడ్ మన్‌కీబాత్‌నుప్రసారంచేయనున్న నేపథ్యంలో ఇప్పటివరకూ నిర్వహించిన మన్‌కీబాత్‌ప్రసారాలను దేశంలో ఎంతమంది వీక్షించారన్న సర్వేలో కనీసం వంద కోట్లమంది భారతీయులు ఒక్కసారైనామన్‌కీబాత్‌ను వీక్షించినట్లు తేలింది. దేశంలోని విభిన్న రాష్ట్రాల్లో సుమారు 10,003 మందిని సర్వే చేసారు. విభిన్నరంగాల వృత్తినిపుణులను సర్వేచేసిన ఈ కార్యక్రమంఓలసు మారు 96శాతం మంది ఈ మన్‌కీబాత్‌ను వీక్షించినట్లు తెలిపారు.2014 అక్టోబరు 3వ తేదీ నుంచి ప్రారంబించిన ఆకాశవాణి మన్‌కీబాత్ కార్యక్రమం నిర్విరామంగా ప్రతి నెల చివరి ఆదివారం కొనసాగిన సంగతి తెలిసిందే. ఈ నెల 30వ తేదీ శతాధిక మన్‌కీబాత్‌కార్యక్రమం ప్రసారంకానుంది. ఇందుకుఉత్తర, దక్షిణ, తూర్పు,పశ్చిమ ప్రాం తా లనుంచి డేటా సేకరించినట్లు ఐఐఎం వెల్లడించింది.



మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో షర్మిల

## బెయిల్‌పై షర్మిల విడుదల
### ప్రశ్నించే గొంతుకను అణచివేస్తే ప్రజలే ప్రశ్నిస్తారు: వైఎస్ విజయమ్మ

**హైదరాబాద్ (సైదాబాద్), ఏప్రిల్ 25 ప్రభా త వార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన ఒక్క వాగ్ధానాన్ని కూడా నిలబెట్టు కోలేదని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల అన్నారు. చంచల్‌గూడ మహిళా కారా గారంలో ఉన్న ఆమె న్యాయస్థానం ఆదేశాల మేరకు బెయిల్‌పై మంగళవారం విడుదలయ్యారు. అనంతరం షర్మిల మీడియా తో మాట్లాడుతూ తాను ఒక్కదాన్నే సిట్‌కు వెళ్లి రిప్రజెంటేషన్ ఇవ్వాలని అకున్నానని అయితే పోలీసులు అక్రమంగా తనను అడ్డుకున్నారని అన్నారు. సిట్ కార్యాల యానికి వెళ్తున్న తనను ఎందుకు అడ్డుకున్నారో పోలీసులు చెప్పాలన్నారు. తాను ఎక్కకు వెళ్తే పోలీసులకు ఏమి అవసరమన్నారు. ప్రతిపక్ష నాయకురాలిగా తనకు ప్రజల కోసం ఎక్కడకైనా వెళ్లే హక్కుందన్నారు. ప్రతిపక్షాల గొంతును ప్రభుత్వం నొక్కి వేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదన్నారు. తెలంగాణా ఆఫ్గనిస్తాన్‌లా మారిందని,తాలిబన్లపాలన నడుస్తుందని ఆమె విమర్శించారు. ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశ్యం కెసిఆర్ ప్రభుత్వానికి ≫2

# బెయిలు వస్తుందో! లేదో?

### ఎంపి అవినాష్ బెయిల్ వ్యవహారం మళ్లీ హైకోర్టుకు..
### నేటికి వాయిదాతో పెరిగిన ఉత్కంఠ
### సునీత భర్త రాజశేఖర్‌ను మళ్లీ విచారించిన సిబిఐ





**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ పి టిషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు బుధవారానికి వాయిదా వేసింది. ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు మంగళవారం ఇచ్చిన ఆదేశాల ప్రతి ఇంకా తమకు చేరనందున విచారణను వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. మరోవైపు ఇదే కేసులో మంగళవారం మరో రెండు కీలకపరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ కేసులో ఇంప్లీడ్ పిటిషన్ వేసిన వివేకానందరెడ్డి తనయ డాక్టర్ సునీతా రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డితో పాటు వివేకా బావమరిదిని హైదరాబాద్‌లో సిబిఐ అధికారులు రెండుగంటలకు పైగా విచారించారు. మరోవైపు వివేకా హత్య కేసులో నిందితుడుగా వుంటూ బెయిల్‌పై వున్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలని సిబిఐ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు బుధవారం విచారించనుంది. సంచలనం రేపిన వివేకానంద రెడ్డి హత్య కేసులో మంగళవారం నాడు మరిన్ని పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో సహ నిందితుడుగా వున్న ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై బుధవారంనాడు తెలంగాణ హైకోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించనుంది. ఈ విషయంలో ఇంతకు ముందు తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డిని ఈ నెల 25వ తేదీ వరకు అరెస్టు చేయ కుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం తెలిసిందే. దీనిపై వివేకానంద రెడ్డి తనయ డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించి, ఇది అన్యాయమని విన్నవించడం విదితమే. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు సోమవారం నాడు తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డికి ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయడంతో పాటు, రెగ్యులర్ బెయిల్ విషయంలో తెలంగాణ కోర్టులో తేల్చు కోవాలని అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులను ఆదేశం చింది. దీంతో అవినాష్‌రెడ్డి బెయిలువిషయం మళ్లీ తెలంగాణ హైకోర్టు వద్దకు వచ్చింది. దీనిపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వుండడం, ఈ పిటిషన్ మంగళవారం విచారణ జరగనుండడంతో ఈ విషయమై ≫2

## ఊరిలో ఎంపి.. వెలుపల సిబిఐ

**పులివెందుల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో గత కొన్ని రోజులుగా పులివెందులలో మకాం వేసిన సీబీఐ అధికారులు మంగళవారం కూడా పులివెందుల పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యంగా పులివెందుల ప్రాంతానికి ఎవరెవరు వస్తున్నారు, ఎవరెవరు ఎక్కడున్నారు అన్న సమాచారంపై నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. హత్యాకేసులో పలువురిని అనుమానితులుగా సీబీఐ అధికారులు చేసిన విచారణలో గుర్తించినట్లు వారి కదలికలపైన నిఘా పెట్టి ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో అనుమానితులుగా వివేకా ఇచ్చిన పేర్ల ప్రకారం కూడా సీబీఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఎంపీ అవినాష్ మినహా మిగిలిన అనుమానితుల జాబితాలో ఉన్న వారిని అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందు అనుమానితులందరినీ అరెస్టు చేసి ≫2

## విద్యుత్ సంస్థల్లో సమ్మె ప్రారంభం
### ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంల వద్ద భారీ భద్రత
### అర్ధరాత్రి నుండే కార్మిక సంఘాల నేతల అరెస్టు
### ఎస్మాపై వెనుకడుగు వేయబోమంటున్న ఆర్టిజన్లు
### విధుల నుండి తొలగించేందుకు అధికారులు సిద్ధం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** వేతన సవరణతో కూడిన దీర్ఘకాలిక, న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లు సమ్మెను ప్రారంభించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, విద్యుత్ పంపిణీ సంస్థలైన ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లో పనిచేస్తున్న ఆర్టిజన్లు మంగళవారం ఉదయం 8 గంటల నుండి విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెలోకి ≫7



## ఇది ఎన్నికల యేడు... ఆదమరిచి ఉండొద్దు
### సిరిసిల్ల బిఆర్ఎస్ ప్లీనరీ వేడుకల్లో మంత్రి కెటిఆర్



**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఇది ఎన్నికల సంవత్సరమని ఎవరు ఆదమరిచి ఉండొద్దని పచ్చని ఇంట్లో పాము సొచ్చినట్లు మతం, కులంపేరుతో చిచ్చుపెట్టే సన్నాసులున్నారని మున్సిపల్, మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ప్లీనరీ సమావేశం అపెరల్ పార్క్ వద్ద ఘనంగా జరిగింది. ఈ ప్లీనరీలో పాల్గొన్న మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎక్కడ లేని విదంగా భారీ మెజారిటితీ గెలిపించారని అదే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదమరిచి ఉండడంతో ఓడిపోయామని తెలిపారు. కులం, మతం పేరుతో మంచి ≫2



సోమవారం మధ్యప్రదేశ్‌లోని రేవాలో పంచాయతీరాజ్ దినోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# ఊరికో ఉద్యోగమైనా ఇచ్చారా?

≫శాసనసభ సాక్షిగా చెప్పిన కెసిఆర్ ఇంటికో ఉద్యోగం కాదు. ఊరికొక్కటైన ఉద్యోగం ఇచ్చారా అని ప్రశ్నించారు. 1969లో ఖమ్మంలో ఉద్యోగాల కోసంప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష తొలి ఉద్యోమం 2014లో సాకారమైందని అన్నారు. ఇక్కడ రాజేసిన నిప్పే రాష్ట్ర ఏర్పాటుకు కారణమైందని అందుకు ఖమ్మం జిల్లా ప్రజలనుఅభినందిస్తున్నానన్నారు. నిరుద్యోగ సమస్యపై చేపట్టిన నిరసన ర్యాలీ ఇంత పెద్ద మొత్తంలో జయప్రదం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ, రేణుకా చౌదరికి, భట్టి విక్రమార్కకు ధన్యవాదలు తెలిపారు. ఇదే విషయాన్ని ఢిల్లీలో సోనియాకు, ప్రియాంకాలకు చెపుతానని అన్నారు. పేపర్ లీకులను గురించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా సమాచారం ఇచ్చిన వారిని పిలిచి విచారించడాన్ని రేవంత్ తప్పు పట్టారు. టీఎస్ పీఎస్ ప్రశ్నాపత్రాల లీకు వల్ల 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు అందకారం అయ్యాయని ప్రభుత్వ చర్యలను దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తుందని, నిరుద్యోగులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ప్రశ్నించే వారిపై కేసులు పెడుతుందని తనపై ఇప్పటికే 130 కేసులు పెట్టిందని, ఇక్కడ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలపై కేసులు పెట్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ సారి ఎన్నికల్లో ఆయన్ను ఇంటికి పంపిస్తారా అంటూ సభికులను ప్రశ్నించారు. ముందు ఇల్లందు క్రాస్ రోడ్డు నుంచి మయూరి సెంటర్ వరకు నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించారు. రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు.
యువకులు చాలా మంది ర్యాలీ సందర్భంగా 10కి 10 అంటుంటే అర్థం కాలేదు. నేను అడిగా ఏమిటని ఉమ్మడి జిల్లాలో గులాబీ పార్టీకి 2014 ఒకటే సీటు 2018 ఎన్నికల్లో ఒకటే సీటు వచ్చిందని అన్నారు. ఈసారి10 కి 10 తెస్తామని అంటున్నారు. మీరు పదికి పది తెస్తే రాష్ట్రంలో 90 కాంగ్రెస్ పార్టీకి వచ్చే బాధ్యతను మేము తీసుకంటామని సభికుల హర్షధ్వానాల మధ్య తెలిపారు. సభలో మాజీ పిసిసి అధ్యక్షుడు వి. హనుమంతరావు, కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే పొందెం వీరయ్య, మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, సంభాని చంద్రశేఖర్, మాల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభలో పిసిసి ఉపాధ్యక్షుడు పోట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## రోల్ మోడల్

≫ఎలక్ట్రిక్ వాహనాలతో వాహన కాలుష్యం ఉండదని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు, ఇతర పరికరాల తయారీని ఇక్కడే ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. స్థానికులకే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కర్మాగారం సిఇఒ సుమన్ నాయర్‌కు సూచించారు. స్కిల్స్ లేని యువతకు ఇక్కడే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి శిక్షణ కల్పించి కర్మాగారంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌ను ఆదేశించారు. సమావేశంలో మహీంద్రా అండ్ మహీంద్రా సిఇఒ లాజిస్టిక్ సుమన్ నాయర్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర్వులు రద్దు

≫ఇప్పటికే కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్‌కుమార్ రెడ్డిలను అరెస్టు చేసిన సిబిఐ చివరగా అవినాష్ రెడ్డిని సైతం అరెస్టు చేసేందుకు రెడీ అవడం తెలిసిందే. అయితే దీనిపై తెలంగాణ హై కోర్టును ఆశ్రయించిన అవినాష్ రెడ్డి ఈ నెల 25వ తేదీ వరకు సిబిఐ అరెస్టు చేయకుం డా మధ్యంతర బెయిలు పొందడం విదితమే. అయితే అప్పటి వరకు సిబిఐ విచారణకు ఆయన సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వ డాన్ని వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి తప్పుపడుతూ దీనిపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సునీతా రెడ్డి పిటిషన్‌ను వారం రోజుల క్రితం విచారణకు స్వీకరించిన సుప్రీం కోర్టు దీనిపై అవినాష్ రెడ్డితో పాటు సిబిఐకి కూడా నోటీసులు జారీ చేసింది. దీనిపై సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు విచారణ చేబట్టిన చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం మొదట అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదుల వాదనలు విన్నది. అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు అన్యాయంగా ఇరికిస్తున్నారని ఆరోపించారు. కేవలం దస్తగిరి వాంగ్మూలం మినహాయించి ఇంకా ఎలాంటి ఆధారం లేకుండానే అవినాష్ రెడ్డిని ఇందులో దోషిగా చూపేందుకు యత్నిస్తున్నారని వారు వాదించారు. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను మరిన్ని రోజులు పొడిగించాలని వారు కోరారు. అయితే సునీతా రెడ్డి తరపు న్యాయవాదులు దీంతో విభేదించారు. ఒక కేసు విచారణను సిబిఐ ఎలా చేయాలనే దానిపై అవినాష్ రెడ్డి లేదా వారి తరపు న్యాయవాదులు ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు. ఇదే సమయంలో సిబిఐ తరపు న్యాయవాది కూడా తన వాదనలు వినిపించారు. వివేకానంద రెడ్డి హత్యకేసులో సిబిఐ విచారణ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ఇందులో ఒకరిపై ప్రేమ, మరొకరిపై ద్వేషం వుందనేది అపవాదు మాత్రమేనని సిబిఐ తరపు న్యాయవాది వాదించారు. దీని తరువాత సుప్రీం కోర్టు దీనిపై కీలక ఆదేశాలు వెల్లడించింది.
వివేకానందరెడ్డి హత్యకేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను కొట్టివేసింది. ఇదే సమయంలో అవినాష్‌రెడ్డిని విచారించే విషయంలో ఆయనకు సిబిఐ అధికారులు ప్రశ్నావళిని అందించాలని హైకోర్టు ఎలా ఆదేశాలు ఇస్తుందని సుప్రీం కోర్టు ప్రశ్నించడంతో పాటు ఈ సూచనలను సైతం కొట్టివేసింది. ఒక హత్యకేసులో సహ నిందితుడుగా వున్న వ్యక్తికి హైకోర్టు ఇలాంటి వెసులుబాటు ఎలా ఇస్తుందని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఇలాంటి సాంప్రదాయం ఎంతమాత్రం మంచిది కాదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇక అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ విషయంలో తాము ఎంతమాత్రం జోక్యం చేసుకోబోమని, ఈ విషయమై తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులకు సుప్రీం కోర్టు సూచించింది. ఈ కేసులో సిబిఐ విచారణ పారదర్శకంగానే జరుగుతోందని సుప్రీం కోర్టు పేర్కొంది. అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయాలనుకుంటే ఈ పాటికే చేసివుండేదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఈ విషయంలో తమ నిర్ణయం తెలంగాణ హైకోర్టుపై ఎలాంటి ప్రభావం చూపదని సుప్రీం కోర్టు పేర్కొంది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిలు ఇవ్వాలా? వద్దా? అనేది తెలంగాణ హైకోర్టు నిర్ణయిస్తుందని, ముందస్తు బెయిల్ పిటిషన్‌ను వెనక్కు తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ సుప్రీం ఆదేశాలతో తొలగిపోయినట్లయ్యింది. ఇక వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ గడువును కూడా సుప్రీం కోర్టు పొడిగించింది. ఇంతకు ముందు విధించిన గడువు ప్రకారం ఈ నెల 30వ తేదీలోగా ఈ కేసు విచారణ పూర్తి చేయాల్సి వుండగా దర్యాప్తు ఇంకా కొలిక్కిరాలేదని సిబిఐ వినతి మేరకు ఈ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తున్నట్లు సుప్రీం కోర్టు తెలిపింది. ఈ కేసులో వివేకానందరెడ్డి హత్య జరిగిన సమయంలో కడప ఎస్‌పిగా వున్న రాహుల్‌దేవ్ శర్మను హైదరాబాద్‌లో సిబిఐ అధికారులు రెండు గంటల పాటు ప్రశ్నించి నాటి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అప్పట్లో ఎపి సర్కారు ఏర్పాటు చేసిన సిట్‌లో శర్మ సభ్యుడుగా వుండడంతో ఆయనను ఢిల్లీ సిబిఐ అధికారులు విచారించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

**నేడు తెలంగాణ హైకోర్టులో అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ**

ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనున్నది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డికి ఇంతకు ముందు ఈ నెల 25వ తేదీ వరకు మధ్యంతర బెయిలు ఇవ్వడం తెలిసిందే. అయితే ఈ మధ్యంతర బెయిల్‌ను సుప్రీం కోర్టు సోమవారం కొట్టి వేయడంతో మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టులో జరగనున్న విచారణ కీలకం కానుంది. అవినాష్ రెడ్డికి బెయిల్ ఇచ్చే విషయంలో తెలంగాణ హైకోర్టుకు సుప్రీంకోర్టు పూర్తి స్వేచ్ఛను ఇవ్వడంగమనార్హం. ఒకవేళ అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు వివేకా హత్య కేసులో ముందస్తు బెయిలు ఇస్తే సిబిఐ అరెస్టు నుంచి ఆయన తప్పించుకునే వీలుంది.



సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఆసియా పసిఫిక్ లీడర్ల మహాసభలో
నీతి ఆయోగ్ సభ్యుడు డా. కె. వినోద్ పాల్గొన్న దృశ్యం

# అకాల వర్షాలు

≫ప్రధానంగా దెబ్బతినగా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానాల్లో గోధుమ పంటకు 15 నుండి 20 శాతం నాశనం అయింది. ఇక దేశంలోనే అతి పెద్ద ఆవాలు ఉత్పత్తి చేసే రాజస్థాన్, వరి, మొక్కజొన్న, మిరప పంటలను పండించే ప్రధాన రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. దాదాపు ఇంకా 50 శాతం రబీ పంటలను కోయాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాలు, వడగండ్ల వానలకు ముఖ్యంగా వరి, మిర్చి, మొక్కజొన్న, మామిడి తోటలు తదితర పంటలు దెబ్బతిన్నాయి. తెలంగాణలోని నిజామాబాద్, సిద్దిపేట్, హన్మకొండ, కామారెడ్డి, భూపాలపల్లి, కరీంనగర్, జగిత్యాల తదితర జిల్లాల్లో పంట చేలల్లోకి నీరు చేరడంతో ధాన్యం తడిసి ముద్దయింది. రోడ్లు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, కళ్లాల మీద ఆరబోసిన ధాన్యం నీటి పాలయ్యింది. అలాగే ఆరబోసిన మొక్కజొన్న, మిర్చి తదితర పంటలు వర్షార్పణం అయ్యాయి. ఈదురు గాలులకు మామిడి తోటలు దెబ్బతిన్నాయి. అంతంత మాత్రంగా ఉన్న కాయలు మళ్లీ రాలిపోగా, పలు చోట్ల చెట్లు విరిగి పడ్డాయి. కాగా గోధుమ పంటలో దాదాపు 1.5 మిలియన్ టన్నుల నుండి 2.50 మిలియన్ టన్నుల వరకూ నష్టాలు ఉన్నట్లు లెక్కకడుతున్నారు. ఆవాల పంటలో 7 లక్షల టన్నుల నుండి 1 మిలియన్ టన్నుల వరకూ ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

## విచారణ పూర్తి

≫అనంతరం ఈ కేసును విచారించిన కోర్టు ఇద్దరికి రిమాండు విధించడంతో సిబిఐ అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇందులో భాస్కర్ రెడ్డికి ఈ నెల 29వ తేదీ వరకు ఉదయ్‌కుమార్ రెడ్డిని ఈ నెల 26వ తేదీ వరకు కోర్టు రిమాండు విధించింది. కాగా ఆరు రోజుల విచారణలో వీరినుంచి సిబిఐ అధికారులు కీలక సమాచారం సేకరించారని తెలిసింది. ముఖ్యంగా వివేకా హత్య సమయంలో వున్నవారు ఎవరు? హత్యకు 40కోట్ల సుపారి ఇచ్చింది ఎవరు? ఈ డబ్బులు ఎవరు సమకూర్చారు? హత్యకు ముందు, ఆతరువాత నిందితులంతా బసచేసింది ఎక్కడ? అనేవివరాలను సేకరించారు. కాగా బాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిల కస్టడీ విచారణ సమయంలోనే కడప ఎంపి అవినాష్ రెడ్డిని కూడా సిబిఐ అధికారులు మూడురోజులపాటు విచారించి వివరాలు సేకరించారు.

## సుశీల్ మోడీ కేసులో రాహుల్‌కు ఊరట

**పట్నా, ఏప్రిల్ 24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పట్నాహైకోర్టులో ఊరటలభించింది. మోడీ ఇంటి పేరుపై వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో దిగువ కోర్టు ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టేవిధించింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు.. తదుపరి విచారణను మే 15కు వాయిదా వేసింది. మోడీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రాహుల్‌పై బీహార్ మాజీ డిప్యూటీ సిఎం సుశీల్‌కుమార్ మోడీ 2019లో పరువునష్టం పిటిషన్ దాఖలు చేశారు. దానిపై విచారణ జరిపిన పట్నాలోని ట్రయల్ కోర్టు రాహుల్‌ను ఏప్రిల్ 12న కోర్టు ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. అయితే,తాను సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్ వేసే పనిలో ఉన్నానని, కోర్టుకు హాజరు కాలేనని రాహుల్ తెలిపారు. దాంతో, న్యాయస్థానం అందుకు అంగీకరించింది. ఏప్రిల్ 25న హాజరు కావాలని తెలిపింది. అయితే, మోడీ ఇంటిపేరుకు సంబంధించిన కేసులో ఇప్పటికే సూరత్ కోర్టు తీర్పు ఇచ్చింది. రెండేళ్ల జైలుశిక్ష కూడా విధించింది. దాంతో, ఒకే కేసుకు సంబంధించి రెండు కోర్టుల్లో విచారణ జరపడం చట్టవిరుద్ధమని, సుశీల్‌మోడీ పిటిషన్‌ను కొట్టివేయాలని రాహుల్ పట్నా హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు కింది కోర్టు ఆదేశాలపై మే 15 వరకూ స్టే విధించింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 455742
2nd Prize Rs.7000/- 82142
3rd Prize Rs.3500/-
20501 25665 34853 35972 37089
44292 83213 90030 94445 95281
4th Prize Rs.200/-
0189 0916 1296 1440 2159 3435 5918
7182 7432 7858
5th Prize Rs.100/-
0979 1235 3366 4296 6332 6976 7240
6th Prize Rs.50/-
0225 1557 2920 4548 5847 7245 8920
0285 1955 2985 4630 5889 7325 9175
0370 1993 3000 4773 6009 7365 9275
0415 2052 3225 4865 6139 7488 9308
0503 2071 3289 4981 6181 7679 9439
0647 2134 3290 5007 6400 7686 9565
0807 2248 3398 5010 6488 7857 9633
1008 2261 3482 5019 6489 7961 9754
1066 2264 3499 5131 6622 7979 9894
1123 2305 3505 5285 6884 8113 9914
1276 2350 3683 5356 7032 8230
1287 2411 3924 5389 7068 8231
1446 2489 4108 5445 7078 8503
1457 2790 4274 5464 7164 8524
1507 2871 4289 5531 7210 8602

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 935954
2nd Prize Rs.7000/- 98597
3rd Prize Rs.3500/-
23357 24107 25690 37980 46416
55670 67983 71711 97846 99050
4th Prize Rs.200/-
0848 1715 2855 3139 4239 4965 5804
6523 7453 9241
5th Prize Rs.100/-
2190 2236 3448 3777 6097 6690 8813
9268 9547 9799
6th Prize Rs.50/-
0318 1655 3007 3681 4861 7525 8932
0423 1773 3041 3738 5037 7650 8957
0525 1895 3212 3753 5087 7736 9105
0719 1944 3239 3888 5630 7870 9186
0828 1977 3276 3931 5713 7963 9572
0901 1979 3296 3961 5720 8119 9737
0991 2065 3487 3977 6269 8151 9744
1023 2298 3488 4018 6505 8172 9776
1127 2320 3512 4055 6530 8269 9940
1217 2326 3556 4130 6576 8379 9963
1237 2344 3605 4215 6847 8554
1397 2357 3635 4263 7128 8715
1454 2371 3642 4379 7373 8803
1503 2627 3657 4509 7480 8892
1622 2708 3665 4743 7510 8893

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:24/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 792539
2nd Prize Rs.7000/- 13636
3rd Prize Rs.3500/-
06231 15165 16476 21088 28311
43752 54159 58384 84611 93428
4th Prize Rs.200/-
0613 0698 3299 5460 6724 8155 8646
8790 8863 9465
5th Prize Rs.100/-
0146 1665 2846 3619 4803 5904 6535
7597 8226 9630
6th Prize Rs.50/-
0020 1502 2722 4715 5681 7945 9330
0050 1558 3004 4737 5731 8025 9510
0180 1609 3206 4872 5798 8081 9572
0431 1696 3267 5002 6000 8381 9653
0716 1768 3324 5073 6607 8468 9688
0789 1914 3439 5187 6642 8665 9753
0790 1938 3568 5236 7031 8667 9791
0824 1973 3586 5265 7140 8739 9870
0829 2023 3648 5300 7435 8753 9960
0896 2070 3701 5322 7480 8819
1360 2198 3972 5333 7607 8843
1369 2311 3981 5385 7652 9105
1383 2338 4022 5504 7674 9185
1484 2552 4550 5585 7897 9213

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 392485
2nd Prize Rs.7000/- 68631
3rd Prize Rs.3500/-
00202 00254 05419 28503 36754
50184 55265 62078 91732 96757
4th Prize Rs.200/-
0955 1051 2498 5722 6412 6540 6832
7477 7825 8336
5th Prize Rs.100/-
0400 0736 3789 3907 4632 5216 5528
5804 7536 8800
6th Prize Rs.50/-
0009 1086 2551 4021 5909 8128 8943
0120 1291 2603 4189 6017 8253 8944
0123 1304 2783 4234 6104 8310 8950
0144 1496 3028 4240 6157 8452 9023
0160 1609 3056 4289 6492 8465 9105
0265 1800 3088 4431 6564 8466 9250
0292 1803 3125 4456 6811 8501 9699
0355 1904 3126 4501 6985 8574 9789
0434 1978 3492 4518 7041 8698 9842
0451 2147 3547 5051 7362 8735 9909
0502 2151 3574 5104 7580 8740
0700 2171 3616 5186 7637 8771
0850 2180 3648 5239 7949 8822
0906 2285 3756 5365 8021 8859
0944 2416 3951 5411 8056 8894

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 456576
2nd Prize Rs.7000/- 90967
3rd Prize Rs.3500/-
26044 45536 53449 56464 58715
65658 79952 81955 82777 84811
4th Prize Rs.200/-
0753 1892 3371 4862 6030 6595 8039
8225 9182 9285
5th Prize Rs.100/-
1567 2249 2286 4614 4679 5378 7426
7586 8731 9052
6th Prize Rs.50/-
0045 1205 3249 4656 5969 6761 8895
0105 1245 3288 4662 6088 6830 8933
0399 1351 3299 4773 6204 7273 9033
0412 1608 3306 4806 6267 7329 9318
0485 1651 3322 4895 6298 7544 9396
0536 1791 3354 5065 6320 7695 9606
0748 1917 3406 5087 6401 7742 9672
0771 2182 3435 5117 6448 8192 9777
0817 2300 3541 5120 6452 8412 9799
0902 2317 3586 5279 6467 8529 9908
0939 2469 3704 5400 6662 8562
0969 2662 3907 5460 6669 8594
1075 2753 3940 5714 6681 8658
1139 3088 4301 5841 6687 8783
1162 3194 4487 5956 6690 8819

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 625318
2nd Prize Rs.7000/- 96854
3rd Prize Rs.3500/-
05472 09985 10467 44296 49323
56554 63296 68085 71107 85926
4th Prize Rs.200/-
0565 1806 3148 3324 5465 6234 7128
7188 7441 8250
5th Prize Rs.100/-
0452 1542 2242 2954 3775 5273 6301
7066 8660 9917
6th Prize Rs.50/-
0004 1400 2706 4563 6437 8022 9145
0016 1503 2757 4661 6455 8101 9178
0190 1511 2874 4776 6506 8306 9279
0379 1557 2899 4819 6680 8412 9529
0464 1688 2914 5000 6754 8436 9543
0492 1726 2919 5024 7161 8474 9608
0503 1866 3073 5050 7254 8574 9628
0523 2073 3114 5313 7350 8743 9758
0682 2105 3456 5325 7428 8770 9762
0746 2161 3490 5353 7440 8887 9940
0801 2278 3534 5747 7455 8942
0878 2296 3540 5801 7479 8950
0996 2481 3658 6057 7644 9031
1215 2681 4153 6099 7711 9034
1272 2698 4383 6266 7796 9123

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 673756
2nd Prize Rs.7000/- 33739
3rd Prize Rs.3500/-
24866 30398 30666 33298 51287
57706 78156 88880 90696 98505
4th Prize Rs.200/-
0221 0605 1898 5252 5272 5349 6817
7623 9666 9994
5th Prize Rs.100/-
3729 3912 4534 4664 4839 5771 6527
6871 7812 8615
6th Prize Rs.50/-
0099 1276 2484 3791 5514 7523 9340
0111 1344 2598 3868 5550 7541 9350
0134 1375 2651 3916 5869 7547 9365
0165 1395 2762 3926 5958 7681 9610
0239 1410 2780 3959 6034 7769 9645
0292 1527 2808 4177 6066 7922 9842
0373 1538 2870 4286 6083 8028 9846
0381 1567 2903 4372 6457 8110 9943
0599 1582 2942 4565 6503 8122 9973
0874 2027 3085 4588 6773 8282 9996
0899 2052 3236 4812 6791 8626
0908 2154 3287 4974 7150 8810
1040 2219 3336 5067 7183 9016
1140 2371 3548 5075 7390 9100
1235 2388 3700 5408 7394 9221

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 354955
2nd Prize Rs.7000/- 17202
3rd Prize Rs.3500/-
04390 05345 05967 37283 66964
71583 74648 93958 95930 99907
4th Prize Rs.200/-
0875 2095 2818 2966 5192 5270 7230
7926 8065 8166
5th Prize Rs.100/-
0861 0877 3550 6891 8405 8718 8747
9608 9848 9914
6th Prize Rs.50/-
0070 1839 3133 3951 5729 7265 9251
0096 1941 3178 4015 5760 7296 9327
0287 2000 3247 4127 5786 7303 9391
0319 2021 3290 4248 5850 7324 9447
0390 2137 3324 4254 6034 7345 9450
0418 2246 3340 4277 6143 7425 9697
0465 2380 3520 4317 6153 7727 9702
0565 2435 3575 4559 6256 7906 9738
0577 2464 3629 4795 6301 8108 9800
0864 2466 3757 4957 6342 8427 9971
0973 2588 3803 5035 6780 8666
1254 2658 3841 5373 6800 8736
1280 2838 3911 5441 6977 8767
1594 2886 3945 5615 7063 8879
1607 2994 3949 5683 7116 9038

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 437125
2nd Prize Rs.7000/- 26885
3rd Prize Rs.3500/-
08167 12811 13736 25943 30225
61424 73887 73986 86549 89400
4th Prize Rs.200/-
0572 0675 0997 1568 2276 2688 3393
4757 6817 7295
5th Prize Rs.100/-
0483 0780 1737 2592 3696 3710 4361
4375 8267 8996
6th Prize Rs.50/-
0111 2229 3833 4699 6474 7788 9091
0128 2460 3919 4785 6481 7814 9116
0274 2581 4080 4858 6509 7871 9222
0331 2622 4158 4916 6538 8013 9233
0575 2692 4218 5217 6550 8054 9253
0608 2794 4303 5463 6755 8104 9707
0685 2898 4325 5525 6986 8210 9757
0708 3072 4373 5615 7183 8221 9842
0742 3142 4380 5623 7200 8231 9908
0904 3392 4396 5656 7244 8243 9923
1576 3513 4446 5811 7301 8388
1579 3574 4465 6011 7522 8518
1622 3659 4581 6080 7663 8591
1697 3769 4634 6301 7673 8684
1834 3829 4646 6343 7703 8851

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 943207
2nd Prize Rs.7000/- 35337
3rd Prize Rs.3500/-
08545 10537 25164 29761 30250
47909 84635 86359 91471 96926
4th Prize Rs.200/-
2103 2192 4089 4153 5684 6026 6076
6531 7399 9175
5th Prize Rs.100/-
0111 0563 0845 2277 2811 3030 4109
6788 7615 8599
6th Prize Rs.50/-
0048 2183 3931 5795 7100 8589 9620
0110 2203 3945 5987 7153 8605 9644
0255 2673 4022 6021 7226 8655 9736
0342 2703 4410 6429 7334 8778 9739
0484 2726 4584 6526 7388 8801 9781
0801 2848 4660 6536 7600 8821 9864
1079 2867 4696 6571 7622 8841 9875
1153 2943 4788 6643 7662 8969 9890
1369 3008 4840 6727 7817 8983 9940
1418 3164 4883 6805 7961 9042 9994
1545 3323 5266 6859 8013 9083
1696 3332 5288 6865 8247 9137
1983 3362 5314 6966 8268 9164
2012 3524 5547 7027 8324 9338
2032 3916 5676 7094 8403 9450

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/04/23

DAY - SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 728876
2nd Prize Rs.7000/- 41907
3rd Prize Rs.3500/-
17308 28102 39319 41434 52629
63138 63507 74135 85202 96709
4th Prize Rs.200/-
0890 3761 3815 4893 5589 5830 6477
6860 7757 7804
5th Prize Rs.100/-
0395 5522 6229 6577 8216 8328 8433
8891 9927 9936
6th Prize Rs.50/-
0276 1787 2814 3589 5283 7299 9083
0884 1879 2867 3632 5369 7640 9115
0889 2002 2875 3780 5376 7738 9533
1096 2021 2893 3828 5412 7791 9536
1161 2115 2957 3872 5658 7993 9633
1166 2216 3048 4110 5671 8133 9643
1199 2217 3101 4297 6001 8362 9791
1209 2218 3129 4608 6017 8518 9802
1336 2283 3283 4626 6029 8551 9840
1410 2294 3286 4635 6127 8641 9998
1439 2368 3298 4771 6162 8690
1490 2372 3314 5007 6258 8719
1633 2602 3416 5057 6843 8815
1638 2669 3428 5158 7099 8884
1656 2672 3457 5184 7121 9040

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 262292
2nd Prize Rs.7000/- 38967
3rd Prize Rs.3500/-
16639 27472 38212 49544 51854
62424 73269 84556 95281 95610
4th Prize Rs.200/-
0499 0745 0787 1882 2474 3266 5273
5650 9059 9233
5th Prize Rs.100/-
1242 2923 4462 4583 4630 5037 5781
6702 7363 7496
6th Prize Rs.50/-
0049 1484 3041 4092 5569 7406 8625
0123 1532 3190 4193 5575 7456 8738
0210 1557 3225 4237 5636 7468 8900
0278 1639 3284 4248 5668 7530 8957
0718 1767 3419 4272 6080 7549 9337
0728 1779 3518 4296 6299 7637 9441
0758 1928 3536 4328 6383 7650 9495
0783 2174 3545 4361 6561 7661 9576
0798 2461 3582 4402 6572 7675 9826
0833 2520 3683 4482 6809 7893 9930
1134 2710 3698 4666 6822 7973
1163 2790 3834 5059 6825 8359
1175 2794 3840 5140 7117 8387
1226 2803 3949 5363 7137 8496
1425 2934 3989 5379 7386 8519

# వేసవి సెలవులు

≫జూన్ 1 నుంచి పాఠశాల విద్య శాఖ ప్రారంభించనున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులకు మాత్రం వేసవి సెలవులు కేవలం 37 రోజులే కొనసాగనున్నాయి. జూన్ 1 నుంచే ఉపాధ్యాయులు రావల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు- మన బడి.. మన బస్తీ- మన బడి కార్యక్రమంలో మరమ్మత్తులను పరిశీలించడం.. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడం, గ్రామాల్లో ఉన్న బడి ఈడూ పిల్లలను గుర్తించడం కోసం బడి బాట కార్యక్రమాన్ని జూన్ 1 నుంచి ప్రారంభించనున్నారు. బడిబాట కార్యక్రమంలో పాల్గొనడం కోసం ఉపాధ్యాయులు జూన్ 2 నుంచే పాఠశాలలకు రావల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను మే నెలలో జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. బడిబాటకు సంబంధించిన మార్గదర్శకాలతోపాటు.. మన ఊరు- మన బడికి సంబంధించిన పనులపై మార్గదర్శకాల్లో పేర్కొననున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు 26,810 ఉండగా.. ప్రైవేటు పాఠశాలలు 11వేల వరకు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 24 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటుండగా.. ప్రైవేటు పాఠశాలల్లో సుమారు 26 లక్షల మంది వరకు చదువుతున్నారు. రాష్ట్రంలో ఈ నెల 12 నుంచి 20 వరకు 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు సమ్మేటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-2 పరీక్షలు జరిగాయి. పరీక్షలకు సంబంధించిన మూల్యాంకనాన్ని పూర్తి చేసి విద్యార్థుల ఫలితాలను సోమవారం అందజేశారు. నేటి(మంగళవారం) నుంచి వేసవి సెలువులు ఉంటాయని సోమవారం జరిగిన చివరి పనిదినంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు చెప్పారు. వేసవి సెలవుల్లో ఎలా ఉండాలనే అంశాలను ఉపాధ్యాయులు సూచాయగా విద్యార్థులకు చెప్పి జాగ్రత్తగా ఉండాలని సూచించి పంపించారు.

# ఒక బిల్లు తిరస్కృతి

≫సభల ప్రతినిధులు గవర్నర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కీలకమైన బిల్లులను గవర్నర్ తిప్పి పంపారని,అందులో ప్రజారోగ్యానికి సంబంధించింది కూడా ఉందని తెలిపారు. అయితే ఈ దశలో జోక్యం చేసుకున్న ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, వివరణ కోసం గవర్నర్ బిల్లులు తిప్పి పంపే అధికారం ఉందని స్పష్టం చేశారు. అయితే తిప్పి పంపడానికి ఇంత సమయం తీసుకోవడం సరికాదని, వెంటనే తిప్పి పంపొచ్చని దుష్యంత్ దవే అన్నారు. మధ్యప్రదేశ్ వారం రోజుల్లోగా బిల్లులపై నిర్ణయం తీసుకుంటారని,గుజరాత్‌లో గరిష్టంగా నెల రోజులు పడుతుందని ఉదహరించారు. తెలంగాణలో ప్రత్యర్థి రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నందున ఇలా జరుగుతోందని ఆరోపించారు. ఈ దశలో జోక్యం చేసుకున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా... ఇలా ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో చూడకూడదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన న్యాయాధికారిగతా ఉన్న తుషార్ మెహతా ఇలాగే అంటారని దవే వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్యుద్ధం చోటు చేసుకుంది. కోర్టులో గట్టిగా అరచినంత మాత్రాన ఫలితం ఉండదని తుషార్ మెహతా అన్నారు. తాను అరవడం లేదని,తానంటేనే సొలిసిటర్ జనరల్‌కు అలర్జీ అని,అందుకే ప్రతి కేసునూ వాయిదా కోరుతూ ఉంటారని దవే మండిపడ్డారు. తన 44 ఏళ్ల న్యాయవాద వృత్తిలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ చూడలేని అన్నారు. ఈ దశలో ధర్మాసనం జోక్యం చేసుకుని ఇద్దరినీ వారించింది. చివరగా గవర్నర్లు నిర్ణీత కాల వ్యవధిలోగా బిల్లులపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని దవే ధర్మాసనాన్ని కోరారు. కేసును ముగిస్తూ తీర్పు వెలువరించిన ధర్మాసనం రాజ్యాంగంలోని 200వ అధికరణంలో సాధ్యమైనంత త్వరగా అన్న పదానికి ఉన్న ప్రాధాన్యతను గవర్నర్లు దృష్టిలో పెట్టుకోవాలని పేర్కొన్నారు. తమ వద్దకు వచ్చిన బిల్లులపై నిర్ణయం తీసుకునే క్రమంలో ఆ అధికరణను దృష్టిలో పెట్టుకోవాలని హితవు పలికారు.అయితే తీర్పును డిక్టేట్ చేస్తున్న సమయంలో సొలిసిటర్ జనరల్ జోక్యం చేసుకుంటూ ధర్మాసనం ఈ అంశాలను ప్రస్తావించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయనకు సమాధానమిస్తూ తాము ఈ కేసులో ఈ గవర్నర్‌ను దృష్టిలో పెట్టుకుని మాత్రమే వ్యాఖ్యలు చేయడం లేదని అందరికీ ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు.

**3 పెండింగ్ బిల్లుల్లో ఒకటి తిరస్కరణ, రెండింటిపై వివరణ కోరిన గవర్నర్**

ఇదిలా ఉండగా, రాజ్‌భవన్ వద్ద పెండింగ్‌లో ఉన్న మరో మూడు బిల్లులపై గవర్నర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. గతంలోనే కొన్ని బిల్లులకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. మరో మూడు బిల్లులపై నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా వాటిలో సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభమయ్యే ముందు ఒకదాన్ని తిరస్కరించి... మిగిలిన రెండు బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వ వివరణ కోరారు. డీఎంఈ (డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) సహా వైద్యవిద్యలో పాలనాపరమైన పోస్టుల పదవీ విరమణ వయస్సు పెంపునకు ఉద్దేశించిన చట్ట సవరణ బిల్లును తమిళిసై తిరస్కరించారు. మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం గడువును మూడు నుంచి నాలుగేళ్లకు పొడిగింపు, కో-ఆప్షన్ సభ్యుల సంఖ్య పెంపునకు ఉద్దేశించిన మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, కొత్తగా మరికొన్ని ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకు అనుమతిస్తూ తీసుకొచ్చిన బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివరణ కోరారు. దీంతో ప్రస్తుతం గవర్నర్ దగ్గర ఎలాంటి బిల్లులు పెండింగ్‌లో లేవని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. మొత్తం 10 బిల్లుల్లో గతంలో 3 బిల్లులను ఆమోదించిన గవర్నర్, మరో రెండింటిని పరిశీలన,ఆమోదం కోసం రాష్ట్రపతి వద్దకు పంపిన విషయం తెలిసిందే. మరో రెండింటిపై రాష్ట్రప్రభుత్వం వివరణ కోరినట్లు ఇటీవల సుప్రీంకోర్టులో రాజ్‌భవన్ తరఫు న్యాయవాది తెలిపారు. పెండింగ్ బిల్లుల అంశంపై సోమవారం విచారణ ఉన్న నేపథ్యంలో మిగతా మూడింటిపైనా గవర్నర్ తమిళిసై నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సుప్రీంకోర్టుకు ఇదే అంశాన్ని నివేదించారు.

## వారం - వర్జ్యం

**25-4-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని
పంచమి ఉ.09-32; ఆరుద్ర తె.04-07
వర్జ్యం ఉ.11-16 ల 12-59
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభం.

**మిథునం:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు పరీక్షల్లో అపూర్వ విజయం.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. సమస్యలు పరిష్కారం.

**కన్య:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** ప్రతికూలతలు వున్నా పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కుంభం:** మానసిక అశాంతి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి.

**మీనం:** ఆర్థికాభివృద్ధి సంతృప్తినిస్తుంది. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

జూబ్లీహిల్స్ పబ్ వద్ద బాలిక గ్యాంగ్‌రేప్ ఘటనలో

# ఫోక్సో కోర్టు తీర్పును కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన జూబ్లీ హిల్స్ అమ్నీషియా పబ్ సమీపంలో విదేశీ బాలికపై జరిగిన గ్యాంగ్‌రేప్ ఘటనలో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరో నిందితుడుగా ఉన్న బాలుడిని మేజర్‌గా పరిగణించాలన్న పోలీసుల వినతికి ఫోక్సో కోర్టు సాను కూలంగా స్పందించడం తెలిసిందే. దీనిపై ఫోక్సో కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. గత యేడాది మే నెల 28న జూబ్లీహిల్స్‌లోని అమ్నీషియా పబ్‌లో పార్టీకి వచ్చిన రొమేనియాకు చెందిన బాలికను ఆరుగురు వ్యక్తు లు కారులో కిడ్నాప్‌చేసి జూబ్లీహిల్స్‌లోని నిర్జనప్రదేశానికి తరలించి కారులోనే సామూహిక అత్యాచారానికి పాల్పడడం తెలిసిందే. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు కేసు నమోదుచేసి ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. ఇందులో ఐదుగురు మైనర్లుగా ఉండడం విశేషం. అయితే జరిగిన ఘాతుకం తీవ్రమైన నేరం అవడంతో మైనర్లను కూడా మేజర్లుగా పరిగణించాలని పోలీసులు ఫోక్సో కోర్టును కోరారు. ఇందుకు నాంపల్లిలోని ఫోక్సో కోర్టు సానుకూలంగా స్పందించి వీరిని మేజర్లుగానే పరిగణించి ఈ మేరకు తీర్పును కూడా వెలువరించింది. అయితే ఇందులో ఓ బాలుడిపై అభియోగాలు తీవ్రంగా లేనందున అతడిని మైనర్‌గానే పరిగ ణించింది. అయితే ఫోక్సో కోర్టు తీర్పును మరో మైనర్ బాలుడు హైకోర్టులో సవాల్ చేశాడు. ఈ బాలుడి తండ్రి ఓ ప్రముఖ ప్రభుత్వ సంస్థకు ఛైర్మన్ కావడం గమ నార్హం. ఈ కేసును విచారించిన హైకోర్టు దీనిపై మంగళవారం తీర్పు చెబుతూ ప్రభుత్వ సంస్థ ఛైర్మన్ కుమారుడు సవాల్ చేసినట్లుగా అతను మైనర్‌గా పరిగణించాలని పోలీసు శాఖను ఆదేశించింది. ఈ కేసులో ఫోక్సో కోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసింది.

## జెఇఇ మెయిన్స్‌లో నెల్లూరు విద్యార్థి లోహిత్ ఆదిత్యకు పూర్తి మార్కులు


లోహిత్ ఆదిత్యసాయి (ఫైల్)

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** జెఇఇ మెయిన్ చివరి విడత పరీక్ష తుది కీని జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) సోమవారం రాత్రి విడుదల చేసింది. ఈ నెల 6వ తేది నుంచి 15 వరకు బీటెక్ సీట్ల కోసం పేపర్-1 పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రాథమిక కీని కొద్దిరోజుల క్రితం వెల్లడించిన ఎన్‌టీఏ దానిపై అభ్యంతరాలను స్వీకరించింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి తుది కీని ఎన్‌టీఏ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. ప్రాథమిక కీలో ఇచ్చిన జవాబుల్లో మొత్తం 24 ప్రశ్నలకు సమాధానాలను మార్చినట్టు నారాయణ విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ పి ప్రమీల తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షను రాశారు. గత జనవరిలో వచ్చి స్కోర్, తాజా పరీక్షల్లో వచ్చిన స్కోర్‌లలో ఉత్తమమైన దాన్ని ఎంచుకొని ర్యాంకులను ఇస్తారు. నెల్లూరుకు చెందిన పి లోహిత్ ఆదిత్య సాయి 300కి 300 మార్కులు సాధించారు. ఆయన మొదటి 10 ర్యాంకుల్లో నిలిచే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు. లోహిత్ పాఠశాల విద్య నుంచి ఇంటర్ వరకు నెల్లూరులోని నారాయణ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించాడు. జూన్ 4వ తేదిన జరిగే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ చదువుతానని లోహిత్ తెలిపారు. జెఇఇ మెయిన్‌లో కనీస కటాఫ్ మార్కులు నిర్ణయించి మొత్తం 2.50 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. వారు ఈ నెల 30వ తేది నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. అందుకు మే 7వ తేది తుది గడువు.

## విద్యుత్ సంస్థల్లో సమ్మె ప్రభావం లేదు

80 శాతం హాజరు

200 మంది ఆర్టిజన్ల తొలగింపు

ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో ఆర్టిజన్ల సమ్మె ప్రభావం ఎంత మాత్రం కనిపించ లేదని ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు. విద్యుత్ సంస్థల్లో 80 శాతం మంది ఆర్టిజన్లు సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు అయ్యారన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో వేతన సవరణ సరిపోలేదన్న సాకుతో కొందరు ఆర్టిజన్లు ఈ నెల 25వ తేదీ నుండి సమ్మెకు దిగిన నేపథ్యంలో విద్యుత్ సంస్థలపై చూపే ప్రభావంపై సమీక్షించడం జరిగిందని చెప్పారు. విద్యుత్ సంస్థల్లో అత్యవసర సర్వీసుల చట్టం ఎస్మా అమల్లో ఉందన్నారు. చట్ట వ్యతిరేక సమ్మెలో పాల్గొన్నట్లు గుర్తించి దాదాపు 200 మంది ఆర్టిజన్లను విధుల నుండి తొలగించినట్లు వెల్లడించారు. అలాగే అక్రమ సమ్మెలో పాల్గొనడంతో పాటు, సహ ఉద్యోగులను అందుకు ప్రేరేపించడంతో తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ 82) ప్రధాన కార్యదర్శి ఎస్ సాయిలును ఆర్టిజన్ గ్రేడ్-2 ఉద్యోగం నుండి, గ్రేడ్-1 ఆర్టిజన్, యూనియన్ హెల్త్ సెక్రటరీ జె శివశంకర్‌ను తొలగించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటల విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగించే ఏ దుశ్చర్యలనూ ఉపేక్షించడం జరగదని స్పష్టం చేశారు. బుధవారం ఉదయం లోగా విధులకు హాజరు కాని ఆర్టిజన్లు అందరినీ విధుల నుండి తొలగిస్తామని హెచ్చరించారు.



ప్రెస్‌క్లబ్‌లో వివరాలు వెల్లడిస్తున్న బత్తిని సోదరులు

## ఆస్తమా రోగులకు శుభవార్త!

జూన్ 9న చేప ప్రసాదం పంపిణీ

ప్రకటించిన బత్తిని సోదరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ఆస్తమా రోగులకు శుభవార్త.. ప్రసిద్ధిగాంచిన చేప ప్రసాదాన్ని బత్తిని సోదరులు త్వరలో పంపిణి చేయనున్నారు. జూన్ 9వ తేదీ ఉదయం 8 గంటలకు మృగశిర కార్తె ప్రవేశించగానే చేపప్రసాదం పంపిణి ప్రారంభం కానుంది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఒక రోజు అంటే 24 గంటలపాటు చేప ప్రసాదం పంపిణి చేయనున్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బత్తిని అమర్‌నాథ్ గౌడ్ మాట్లాడుతూ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ చేప ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రసాదం కోసం వచ్చేవారు నాలుగు గంటల ముందు ఎలాంటి ఆహారం తీసుకోకూడదని ..ప్రసాదం తీసుకున్నాక మరో రెండుగంటల ఆహారం తీసుకోవద్దన్నారు. కాగా ఏటా మృగశిర కార్తె సందర్భంగా అస్తమా బాధితులకు ఉచితంగా చేపప్రసాదం పంపిణీ చేస్తారు బత్తిని సోదరులు. అయితే కరోనా కారణంగా చేపప్రసాదం మూడేళ్లు నిలిచిపోగా మళ్ళీ ఈఏడాది ప్రారంభిస్తున్నారు. చేప ప్రసాదం పంపిణికి హైదరాబాద్‌లో బత్తిని సోదరులు ప్రసిద్ధి చెందారు. ఎన్ని వివాదాలొచ్చినా, చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదని కోర్టులకు వెళ్లినా సరే చేప ప్రసాదం ప్రతి ఏటా పంపిణి చేస్తూనే ఉన్నారు. అయితే కరోనా కారణంగా 2020 నుంచి చేప ప్రసాదం పంపిణి నిలిపివేశారు. వీరు అందించే చేప ప్రసాదం కోసం జనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతారు. వివిధ రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు వచ్చి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బసచేసి చేప ప్రసాదం కోసం ఎదురుచూస్తారు.

# మహారాష్ట్రకు కొత్త ముఖ్యమంత్రి



ఢిల్లీలో బిజెపి పెద్దల నిర్ణయం

మనస్తాపానికి గురైన షిండే:

ఎన్‌సిపి నేత క్లైడేక్యాస్ట్రో సంచలన వ్యాఖ్యలు

**ముంబయి, ఏప్రిల్ 25:** మహారాష్ట్రకు త్వరలో కొత్త ముఖ్యమంత్రి రాబోతున్నారని ఎన్‌సిపి అధికార ప్రతినిధి క్లైడే క్యాస్ట్రో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. సిఎం పదవి నుంచి తప్పుకోవాలని షిండేకు బిజెపి హుకుం జారీ చేసిందని..దాంతో, షిండే మనస్తాపానికి గురై మూడురోజులపాటు సెలవులపై వెళ్లారని క్యాస్ట్రో పేర్కొన్నారు. సిఎం షిండే, డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ తమ బాధ్యతలు మార్చుకోవాలని బిజెపి చెప్పిందని క్యాస్ట్రో అంటున్నారు. ఈ విషయంలో తనకు నమ్మకమైన సమాచార ముందని ఆయన ట్వీట్ చేశారు. ఢిల్లీలోని బిజెపి పెద్దలు ఈ అంశంపై ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారని ఆయన పేర్కొన్నారు.

ఇటీవలే శివసేన(ఉద్ధవ్‌వర్గం) నేత సంజయ్‌రౌత్ కూడా షిండే ప్రభుత్వానికి మరణశాసనం సిద్ధమైందంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మరో 15..20 రోజుల్లో షిండే ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని రౌత్ అన్నారు. ఇప్పుడు ఎన్‌సిపి కూడా షిండే ప్రభుత్వం కూలిపోతుందని వ్యాఖ్యానించడంతో మహారాష్ట్ర రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. గతేడాది జూన్‌లో ఉద్ధవ్ థాకరేపై తిరుగుబాటు చేసి బిజెపితో చేతులు కలిపిన షిండే తాను సిఎంగా, ఫడ్నవీస్ డిప్యూటీ సిఎంగా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

ఇటీవల హైదరాబాద్‌లో పర్యటించిన ఉద్ధవ్ కుమారుడు ఆదిత్య థాకరే చేసిన వ్యాఖ్యలు కూడా షిండేను బిజెపి నేతలు పరోక్షంగా బెదిరించి లొంగదీసుకున్నారన్న అర్థం వచ్చేలా ఉన్నాయి. బిజెపితో చేతులు కలపడానికి ముందు షిండే మాతోశ్రీ(శివసేన ఆఫీస్)కి వచ్చి ఏడ్చారని, తాను బిజెపిలో చేరకపోతే కేంద్ర ఏజెన్సీలు తనను అరెస్ట్ చేయడం ఖాయమని అన్నట్లు ఆదిత్యథాకరే పేర్కొన్నారు. మరో కథనం ప్రకారం కర్నాటక ఎన్నికల అనంతరం షిండే, ఫడ్నవీస్‌ల పదవుల మార్పిడి ప్రక్రియ జరగనున్నట్లు తెలుస్తోంది.

# పాఠశాలల ప్రారంభానికి ముందే యూనిఫామ్స్ అందజేత

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల అధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ)ల్లో చదివే విద్యార్థులకు ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో స్కూల్స్ ప్రారంభం కంటే ముందుగానే యూనిఫామ్స్‌ను అందజేయనున్నారు. గత ఏడాదిలాగ యూనిఫామ్స్ అందజేత ఆలస్యం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో పాఠశాల విద్య శాఖ అధికారులు ఇప్పటికే యూనిఫామ్స్ కోసం అవసరమైన క్లాత్‌ను తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్(టెస్కో) ద్వారా కొనుగోలు చేసింది. కొనుగోలు చేసిన బట్టను జిల్లా కేంద్రాలకు.. అక్కడి నుంచి మండల కేంద్రాలకు సైతం చేర్చారు. మండల కేంద్రం నుంచి విద్యార్థుల సంఖ్యను బట్టి పాఠశాలలకు క్లాత్‌ను పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 24,27,391 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్‌ను ప్రభుత్వం సరఫరా చేయనుంది.

ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వానికి 1,26,96,313.30 మీటర్ల క్లాత్ అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. దీనికి సంబంధించిన ఇన్‌డెంట్‌ను టెస్కోకు పంపించి.. వస్త్రాని కొనుగోలు చేశారు. ఇందుకు పాఠశాల విద్య శాఖ రూ. 140 కోట్లను ఖర్చు చేయనుంది. రాష్ట్రంలోని 1,23,850 మంది కేజీబీవీల్లోని విద్యార్థినులకు 10,25,005 మీటర్ల వస్త్రం అవసరం కానుంది. దానికి కూడా కొనుగోలు చేసిన అధికారులు.. మండల కేంద్రాల వరకు సరఫరా చేశారు. విద్యార్థులకు సరఫరా చేయనున్న యూనిఫామ్స్ స్టిచ్చింగ్ బాధ్యతలను గతంలో మాదిరిగా స్వయం సహాయ గ్రూపులకు కాకుండా స్థానికంగా ఉండే దర్జీలకు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. మొత్తం యూనిఫామ్స్‌లో 50 శాతం స్టిచ్చింగ్ బాధ్యతలను వారికే ఇవ్వాలని నిర్ణయించారు. ఒక్కో యూనిఫామ్ స్టిచ్చింగ్‌కు రూ. 50 వెచ్చిస్తున్నారు. రెండు జతలకు కలిపి రూ. 100 ఇవ్వనున్నారు. స్థానికంగా ఉండే దర్జీలతోనే యూనిఫామ్స్‌ను కుట్టిస్తున్నం దున పాఠశాల ప్రధానోపాధ్యా యులతోపాటు.. ఎస్ఎంసీ ఛైర్మన్లు పరిశీలించి త్వరగా పూర్తి చేయించేలా చూడాలని అధికా రులు సూచించారు. ఇప్పటికే స్కూల్ స్థాయి వరకు క్లాత్ చేరడం.. స్థానిక దర్జీలకు స్టిచ్చింగ్‌కు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో మే నెలాఖరు నాటికే విద్యార్థులకు అందజేయాల్సిన యూనిఫామ్స్ స్టిచ్చింగ్ పూర్తి కావాలని అధికారులు ఆదేశించారు. అయితే మే 31 నాటికి మాత్రం ఒక జత స్టిచ్చింగ్ పూర్తయి.. రెండో జత పూర్తి కావడానికి కొంత సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. జూన్ నెలాఖరు నాటికి జులై రెండో వారం వరకు రెండు జతల స్టిచ్చింగ్ కూడా పూర్తయ్యే అవకాశాలు ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

24.27 లక్షల మందికి రెండు జతలు

రూ. 140 కోట్లు కేటాయింపు

50 శాతం స్టిచ్చింగ్ స్థానిక దర్జీలకు అప్పగింత

మైత్రీ మూవీమేకర్స్‌పై ఐటి దాడులు

# హీరోలకు హవాలా ద్వారా చెల్లింపులు!

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** టాలీవుడ్‌లో అగ్ర నిర్మాణ సంస్థలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ కార్యాలయంపై ఐదు రోజులుగా జరి గిన ఐటి దాడుల్లో ఐటి అధికారులు కీలక సమాచారం సేకరించారని తెలిసింది. ఇందులో మైత్రీ మూవీ పెట్టుబడులకు సంబంధించిన కీలక సమాచారం ఐటి అధికారులు సేకరించారని తెలిసింది. మొదట ఈ దాడుల వెనుక తెలుగు రాష్ట్రాలకు చెందిన కీలక నేతలు వున్నారని జనసేన పార్టీ నేతలు ఆరోపిం చడం తెలిసిందే. అయితే ఐటి దాడుల వెనుక ఈ కోణం లేదని తాజాగా వెల్లడయ్యిందని సమాచారం. అయితే మైత్రీ మూవీ సంస్థల్లో 700 కోట్ల రూపా యల వరకు విదేశీ పెట్టుబడులు వచ్చినట్లుగా ఐటి అధికారులు గుర్తించినట్లు తెలిసింది. మొదట ముంబాయి బేస్ట్ కంపెనీకి ఈ పెట్టుబడులు బదిలీ కాగా ఆ తరువాత మరో ఏడు కంపెనీలకు ఇవి బదిలీ అయినట్లు ఐటి అధికారులు గుర్తించారని తెలిసింది. ఈ క్రమంలోనే మైత్రీ మూవీ సంస్థకు విదేశాల ను ంచి భారీగా పెట్టుబడులు వచ్చినట్లుగా ఐటి అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ఈ నిధుల నుంచి హవాలా ద్వారా మైత్రీ సంస్థ ఓ బాలీవుడ్ దర్శకుడికి 150 కోట్ల రూపా యలు చెల్లించినట్లు ఐటి అధికారులు గుర్తించారని సమాచారం. ఇదే సమయంలో మైత్రీ మూవీ సంస్థ ఓ సినిమాకు సీక్వేల్‌గా రూపొ ందిస్తున్న చిత్రంలో హీరోగా నటిస్తున్న ఓ ప్రముఖ నటుడికి సైతం హవాలా ద్వారానే డబ్బులు చెల్లించినట్లు ఐటి అధికారులు గుర్తించినట్లు తెలిసింది. వీ రిద్దరే కాకుండా గడచిన రెండేళ్లలో ఇద్దరు బడా హీరోలకు సైతం ఇదేరీతిన అనుమానాస్పద చెల్లింపులు జరిగినట్లు ఐటి అధికారులు గుర్తించారని తెలిసింది. దీనిపై ఆయా హీరోల ఖాతాలను ఐటి అధికారులు పరిశీలిస్తున్నట్లుగా సమాచారం. ఇందులో వాస్తవాలు వుంటే వీరిని ముంబాయికి పిలిపించి అక్కడ ఐటి అధికారులు విచారించే వీలుందని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

# బిజెపి పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి శూన్యం

తొమ్మిదేళ్లలో జరిగిన తెలంగాణ అభివృద్ధి ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

కెసిఆర్ అభివృద్ధి గురించి మాట్లాడితే..

అమిత్‌షా జైలు, కేసులు, నిర్బంధాలపై మాట్లాడుతారు

బిఆర్ఎస్ ప్రతినిధుల సమావేశంలో మంత్రి నిరంజన్‌రెడ్డి


అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** దేశం తిరోగమనం వైపు వెళ్లాలా..? ఆధునిక ప్రపంచంతో పోటీ పడి పురోగమనం వైపు వెళ్లాలా అన్నది దేశప్రజల ముందు ఉన్న పెద్ద సందేహం అని తెలంగాణలో ఆత్మలేని పార్టీలు ఇక్కడ ప్రతిపక్షాలుగా ఉండడం సిగ్గుచేటని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీకృష్ణ గార్డెన్ లో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి శూన్యమని తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి బీజేపీ పాలిత రాష్ట్రాలో జరగడం లేదని తెలంగాణ అభివృద్ధి యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అన్నారు. 9ఏళ్లలో జరిగిన అభివృద్ధి ఇతర రాష్ట్రాలకు ఆదర్శమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్రలోని ఔరంగబాదులో నిర్వహించిన భారీ బహిరంగ సభలో అభివృద్ధి గురించి మాట్లాడితే..చేవెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు అమిత్ షా హాజరై జైలు, కేసులు, నిర్బంధాల గురించి మాట్లాడుతున్నారని, రాజకీయాల్లో అవకాశం ఇస్తే ప్రజలకు ఏం చేస్తారో చెప్పకుండా ఆరోపణలు, అబద్దాలతో నిందలు వేయడం బీజేపీ నేతలకు అలవాటు అయ్యిందని ఆయన మండిపడ్డారు. త్వరలోనే వనపర్తి నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా బైపాస్ రహదారికి శంకుస్థాపన, సమీకృత మార్కెట్, టౌన్ హాల్, ఎస్పీ కార్యాలయాలను ప్రారంభించడంతో పాటు భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు పరీక్షగా ప్రజల ముందు ఉందని, ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోకపోతే దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో 3వ సారి తిరిగి అధికారంలోకి వచ్చేది కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.గతంలో దశాబ్దాల కాలం పాటు పాలించిన వారు ప్రజల జీవితాల్లో మార్పు కోసం వారి అభివృద్ధి కోసం చేసిన కృషి ఎంత ? ఈ 9ఏళ్లలో ప్రజల్లో వచ్చిన మార్పు ఎంత, ఆర్థిక అభివృద్ధి ఎంత అనే విషయం పై ప్రజల్లో చర్చ పెట్టి వారిని ఒప్పించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాక్షేత్రంలో ప్రజల కదలికలే నాయకుల ప్రతిభ కు గీటురాయిగా నిలుస్తాయని, 3ఏళ్లలో కట్టిన కాళేశ్వరం ఎత్తిపోతలు,దేశ విదేశి ఇంజనీరింగ్ నిపుణుల ప్రసంశలు అందుకుంటుందని, విమర్శలకు ప్రజల తీర్పుతోనే సమాధానం చెప్పాలని, ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, వారి మద్దతు కేసీఆర్ కే ఉందని, మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ బి.లక్ష్మయ్య, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ చైర్మెన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, పెబ్బేరు మున్సిపల్ చైర్మెన్ కరుణశ్రీ, జిల్లా బీఆర్ఎస్ శిక్షణ కమిటీ చైర్మెన్ పురుషోత్తం రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు గౌని బుచ్చారెడ్డి, లక్ష్మారెడ్డి, ఎత్తం రవి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ లు, సింగిల్‌విండో చైర్మెన్లు, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-5

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 52 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,418పాజిటీవ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 7006 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,70,480మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,944 మంది కోలుకోగా (99.47శాతం) మంగళవారం 52 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 363కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 25 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వడగళ్ల వాన

చాలా ప్రాంతాల్లో దెబ్బతిన్న

వరి, మామిడి, మొక్కజొన్న


వడగళ్ల వాన దృశ్యం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని చాలా ప్రాంతాల్లో వడగళ్ల వాన భీభత్సాన్ని సృష్టించింది. ఈ అకాల వర్షంతో వరి, మొక్కజొన్న, పత్తి, నువ్వు పంట, మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. నిర్మల్ జిల్లాలోని తానూర్, దిలావర్‌పూర్ మండలాల్లో వరి పంటకు తీవ్ర నష్టం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు మండలంలో సుంకిడి, నందిగామ, కొత్తూరు, తలమడుగులతో పాటు బోథ్ నియోజకవర్గంలోని మొక్కజొన్న పత్తి, నువ్వుల పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. పంటనష్టంతో పాటు ప్రాణనష్టం కూడా సంభవించింది. ఖానాపూర్ మండలంలోని రాజురా గ్రామ సమీపంలో మేకల కాపరి పాత కుంట మోహన్ అనే యువకుడు పిడుగుపాటుతో మరణించాడు. కడెం మండలంలో వడగండ్ల వాన వల్ల మామిడి తోటకు నష్టం వాటిల్లింది. నష్టాన్ని భరించే శక్తిలేకపోవడంతో రైతు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈదురుగాలులతో కురిసిన వడగళ్ల వానతో రైతులు తీవ్రంగా నష్ట పోయారు. అధికారులు వెంటనే స్పందించి నష్టపోయిన పంటలను సర్వేచేసి రైతులకు పంటనష్టపరిహారం అందించేలా కృషిచేయాలని రైతులు వేడుకుంటున్నారు.

# కెసిఆర్‌కు కౌంట్‌డౌన్

పాలమూరు క్లాక్‌టవర్ సాక్షిగా చెబుతున్నా..

నిరుద్యోగ మార్చ్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ సాక్షిగా చెబుతున్నా..కేసీఆర్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో చేపట్టిన బీజేపీ నిరుద్యోగ మార్చ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ ఇటీవల జరిగిన టీచర్ ఎమ్మెల్సీల ఎన్నికలే అందుకు నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ ఎన్ని శక్తులు ఒడ్డినా బీజేపీ అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డిని పాలమూరు ఉపాధ్యాయులు గెలిపించినట్లే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. 317 జీవో కోసం జైలుకెళ్లానని, మొన్న నిరుద్యోగుల కోసం కొట్లాడితే మళ్లీ జైలుకు పంపారని గుర్తుచేశారు. కేసీఆర్ మూర్ఖత్వపు, అవినీతి, కుటుంబ పాలన దించడమే తమ లక్ష్యమన్నారు. గతంలోనూ ఏ పార్టీ అధ్యక్షులు జైలుకు వెళ్లలేదన్నారు. తనను ఎందుకు అరెస్ట్ చేసిన్రో తెల్వదని, ఎక్కడికి తీసుకుపోతున్నారో కూడా తెలియకుండా పోలీస్ బండ్లల్లో తిప్పారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, బీఆర్ఎస్ పార్టీ పెద్దలు, కేసీఆర్ కుటుంబం వల్లే టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ అయిందన్నారు. 30లక్షల మంది యువత భవిష్యత్తును నాశనం చేసింది బీఆర్ఎస్ కుటుంబ పెద్దలే అని ఆరోపించారు. అందుకే మూడు డిమాండ్లతో బీజేపీ నిరుద్యోగ మార్చ్ ఓరుగల్లు గడ్డ నుంచి ప్రారంభించిందని తెలిపారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

## రాష్ట్రాభివృద్ధికి గుదిబండలా మారిన కెసిఆర్ తప్పులు

మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం పేరిట

తొమ్మిదేళ్ల బడ్జెట్ ఖర్చు చేసినా ఫలితం శూన్యం

సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** ప్రమాణం చేసిన భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ లౌకిక వాదానికి వ్యతిరేకంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వాఖ్యలపై కేసిఆర్ నోరు విప్పకపోవడం వెనుక టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక దోపిడి కారణం రాగద్వేషాలకు అతీతంగా పరిపాలన చేస్తామని ప్రమాణం చేసి రాజ్యాంగాన్ని రక్షించాల్సిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వాఖ్యలను కేసిఆర్ ఇప్పటి వరకు ఖండించకపోడం దురదృష్టకరమని ప్రతి సందర్భంలో బిజెపితో బిఆర్ఎస్ లాలూచి పడుతున్నది. కేసిఆర్ చేసిన తప్పిదాలు తెలంగాణ అభివృద్ధికి గుదిబండలాగా మారాయి. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన హక్కులను కేంద్రం వద్ద గట్టిగా మాట్లాడలేకపోవడానికి అడ్డు వేస్తున్న తప్పిదాల వల్ల అంతిమంగా రాష్ట్రం నష్టపోతున్నదన్నారు. కమీషన్ వేసి నాలుగు శాతం ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ కల్పిస్తే 12 శాతం రిజర్వేషన్ ప్రకటించిన కేసిఆర్ అమిత్‌షా వాఖ్యలను ఎందుకు ఖండించలేదున్నారు. దేశంలో జనగణన చేయాలని ఒక వైపుగా రాహుల్‌గాంధీ పోరాటం చేస్తుండగా మరో వైపు సుప్రిం కోర్టు డైరెక్షన్ ఇచ్చినప్పటికి కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతుందన్నారు. జనగణను వెంటనే కేంద్ర ప్రభుత్వం మొదలు పెట్టాలి. దానికి అనుగుణంగా నిర్ణయాలు జరగాలి. తెలంగాణ ప్రభుత్వం వెంటనే బీసీలకు సబ్ ప్లాన్ చట్టం తీసుకురావాలి. రూ. 2.90 లక్షల కోట్ల బడ్జెట్లో బీసీలకు ఐదు శాతం నిధులు కేటా యించి న్యాయం చేస్తున్నామని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే పోడెం వీరయ్య, టిపిసిసి ఉపాధ్యక్షులు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి బి. శోభారాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే వేం.నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, పిసిసి సభ్యులు ఈవి.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

వార్త


ప్రతి వ్యక్తి కన్నీటిని తుడవటమే ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం.

-వివేకానంద

# మాటలు కాదు.. చేతలు కావాలి!

'ఇందుగలడందులేడని సందేహం వలదు చక్రి... సర్వోపగతుండెందెందు వెతికి చూసినా అందెందే గలడు'..అన్నట్టు సర్వాంతరయామి ఉన్నాడో లేడో కానీ అవినీతి మాత్రం సర్వత్రా వ్యాపించింది, వ్యాపిస్తున్నది. దేశ వ్యాప్తంగా తెలుగురాష్ట్రాలతోసహా అనేకరాష్ట్రాలు పోటీపడి అభివృద్ధి కార్యక్రమాలవైపు నడుస్తూ లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ అభివృద్ధివైపు ముందుకు అడుగులు వేస్తున్న తరుణంలో అవినీతి కూడా అంతకు రెట్టింపుస్థాయిలో పెరుగుతున్నదేమోననే అనుమానం కలుగుతున్నది. దేశవ్యాప్తంగా పురోగాభివృద్ధికి పేద, బలహీనవర్గాల అభ్యున్నతికి ఇప్పటివరకు ప్రభుత్వాలు వెచ్చించిన లక్షలాది కోట్ల రూపాయల్లో దళారులు, అవినీతిపరులైన కొందరు అధికారులు, మరికొందరు రాజకీయనేతల ఖాతాల్లోకి చేరుకున్నాయో తెలియందికాదు. అవినీతి భరతం పడతాం, ఉక్కుపాదంతో అణచివేస్తాం, కూకటివేళ్లతో పెకిలివేస్తామని పాలకులు ఎంతఅరుస్తున్నా మాటలు తప్ప చేతలు లేవని, చేతకానితనాన్ని చాటి చెబుతూ అవినీతి ప్రబలిపోతున్నది. అప్పు తెచ్చుకుంటున్న లక్షలాది కోట్ల రూపాయలతోపాటు ప్రజల నుండి పన్నుల రూపేణ వసూలు చేస్తున్న ధనరాశులు సైతం ఏమేరకు ప్రజలకు ఉపయోగపడుతున్నాయోనన్నది భేతాళప్రశ్నగా మిగిలిపోతున్నది. అవినీతి విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని నాయకులు పదేపదే హెచ్చరిస్తూనే ఉంటారు. మాటలైతే కోటలు దాటుతున్నాయి. పరిస్థితుల్లో అంతగా మార్పులు కన్పించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో అయితే అవినీతి ఊహించని స్థాయిలో పెరిగిపోతున్నది. అసలు కష్టపడకుండా వీలైనంత త్వరగా లక్షీపతులు కావాలనే దురాశ ఇటీవల విపరీతంగా పెరిగిపోవడం కూడా ఇందుకు కారణమవుతున్నది. ముఖ్యంగా కొందరు రాజకీయ నాయకుల్లోనూ, మరికొందరు అధికారుల్లోనూ ఇది మితిమీరడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగి కీలక పదవుల్లో ఉన్న కొందరు అధికారులు, మరికొందరు రాజకీయ నాయకులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవ మర్యాదల గూర్చి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. రాబోయే ఎన్నికల కోసం రాజకీయ నాయకులు తపన పడుతుంటే వచ్చే ఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వస్తారో, తమకు అనుకూలమైన లాభదాయకంగా ఉండే పోస్టింగులు వస్తాయోలేదోననే ఆలోచనలో కొందరు అధికారులు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సిద్ధాంతంతో రెండు చేతుల ఆర్జనకు ఎగబడుతున్నారు. ఇలాంటి ఆలోచనలే వారికి అడ్డమైన గడ్డి తినేందుకు ప్రోత్సహిస్తున్నాయి. దిగజారుతున్న మానవతా విలువలు, పరిస్థితుల పట్ల నిజాయితీపరులైన అధికారుల ఆవేదన మౌనరోదనగా మిగిలిపోతున్నది. నిఘా విభాగాలతోపాటు అవినీతిని నిరోధించేందుకు ఎన్ని శాఖలను ఏర్పాటు చేసినా అక్కడ కూడా నిజాయితీ, సమర్థత, అంకిత భావంతో పనిచేయగలిగిన అధికారులు కరవైపోతున్నారే మోననిపిస్తున్నది. అధికార పార్టీ నేతల పెదవుల కదలికలను బట్టే వారు పనిచేస్తున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. కీలకపదవుల్లో ఉన్న కొందరు అధికారుల అక్రమార్జనపై ప్రాథమిక దర్యాప్తు జరిపి ఆధారాలు లభించినా మరింత ముందుకు వెళ్లేందుకు అనుమతులు అంత సులభంగా రావడం లేదు. ఇలాంటి ప్రభుత్వ చర్యలు అవినీతిపరుల మనోధైర్యాన్ని మరింతగా పెంచుతున్నాయి. ఇందుకు రాజకీయాలు కూడా కొంత కారణం కావొచ్చు. తమ ఉనికిని కాపాడుకునేందుకు రాబోయే ఎన్నికల్లో అవసరమైన ఖర్చుల కోసం అవినీతిపరులైన కొందరు అధికారులను కొందరు రాజకీయ నాయకులు లాభసాటిగా ఉండే పదవుల్లో నియమించుకొని కాపాడు కుంటున్నారు. ఇటీవల రాజకీయ నాయకుల మధ్య కూడా అవినీతి ఆరోపణలు పరాకాష్ఠకు చేరుకున్నాయని చెప్పొచ్చు. అయినా రాజకీయ నాయకుల అండచూసుకొని ఈ అవినీతి అధికారులు బరితెగించిపోతున్నారు. రాజకీయ నాయకులపై ఆరోపణలు వస్తే రుజువు చేయండి, ఉన్న పదవులకు రాజీనామా చేస్తాం, రాజకీయ సన్యాసం చేస్తామంటున్నారు. కానీ అవినీతి రకరకాలుగా ఉంది. అందులో ఒక రకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఈ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత,ప్రస్తుత స్థితిగతులను బట్టి వనరుల తాహతులను బట్టి ఎవరికి వారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకానీ ఫొటోలతోనో, సాక్ష్యాలతోనో రుజువు చేయడం సాధ్యమయ్యే పనికాదు. ముడుపులు ఇచ్చిన వారు తాము ఇచ్చినట్లు, తీసు కున్నవారు తాము తీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి అధికారులు కొంత కష్టపడాల్సివస్తుంది. కానీ మరొక రకం అవినీతి ప్రజలందరి ముందు వికృత రూపం ధరించి నాట్యం చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఏదిఏమైనా అప్పులతోపాటు అవినీతి కూడా పెరిగిపోతున్నది. ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి అప్పులు తెచ్చుకుంటున్న లక్షలాది కోట్ల రూపాయలు వడ్డీతోసహా ప్రతిపైసా ప్రజలే చెల్లించాల్సి ఉంటుంది. అప్పులు తెచ్చుకుంటున్న ఈ నిధులు, ప్రజల ముక్కుపిండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న డబ్బు దుర్వినియోగం అయితే భావితరాలు క్షమించరనే విషయం గుర్తుంచుకోవాలి.

చారిత్రాత్మక, విప్లవాత్మక సంఘటనలు ఏవీ రాతవల్ల సంభవించలేదు. నోటి మాట ద్వారానే అవి సాధ్యం.




హిట్లర్

ఎల్లప్పుడూ ప్రశాంతత లభించాలంటే అన్నివేళలా మనస్సును అదుపులో పెట్టుకో.



బార్టడోస్ అడ్వకేట్

## ప్రజావాక్కు



### పార్కులు ఏర్పాటు చేయాలి

గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడానికి నలుమూలల పచ్చదనం నింపుతూ ఎన్నో పార్కులు నిర్మించడం శుభపరిణామం. మరోవైపు హరితహారం ద్వారా కాలనీలు, బస్తీలలో పార్కులు అభివృద్ధి చేస్తున్నారు. పిల్లలకు కాలక్షేపానికైనా, ఉపశమానికైనా పార్కులే శరణ్యం. పిల్లలతో కలిసి పార్కులకు వెళ్లడం పెద్దలకు సరదానే. వృద్ధులు సేద తీరడానికి, ప్రశాంతమైన వాతావరణంలో గడపడానికి వీలవుతుంది. హైదరాబాద్ మహానగరంలో పార్కులను వివిధ పేర్లతో ఏర్పాటు చేసి, అన్నిరకాల సౌకర్యాలు, వసతులు కల్పించినట్లే మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీలోని అన్నరాయిని చెరువు గట్టును ఆధునీకరించి, చుట్టూ పచ్చదనం నింపితే నాగారం ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించినట్లు అవుతుంది. ఈ దిశగా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

-కాయల నాగేంద్ర, నాగారం

### ప్రజాధనం దుర్వినియోగం

అధికారంలోకి వచ్చిన నాటినుంచి రాష్ట్ర ప్రభుత్వం లెక్కలేనంతమంది సలహాదారులను నియమించి వారికి కేబినెట్ హోదా, భారీ పారితోషికాలు చెల్లించడం జరుగుతున్నది. ఈ నియామకాలను న్యాయస్థానం తప్పుపట్టినా, ఇంకా నియమిస్తూనేఉన్నారు. అసలు ఎంతమంది సలహాదారులను నియమించారో వారి విధులేమిటో పాలకులకే తెలియని పరిస్థితి! వారు సలహాలు ఇచ్చింది లేదు. పాలకులు పాటించింది లేదు. ఈ విధంగా ప్రజాధనం దుర్వినియోగం చేయడం పాలకులకు తగదు. కొంతమంది సలహాదారులు రాజ్యాంగేతర శక్తులుగా ప్రతి విషయంలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటున్నారు. ఇది చాలా ప్రమాదకర. రాష్ట్ర గవర్నర్ ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించడం వారి రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ఉల్లంఘనగానే భావించాలి. ఇప్పటికైనా ఆర్థిక భారం దృష్ట్యా ఈ సలహాదారులందరినీ తక్షణం తొలగించాలి.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పోంజీలపై ఉక్కు పాదం

ఎంతో మంది మదుపర్ల సొమ్మును దోచుకున్న పోంజీ యాప్‌లపై రిజర్వుబ్యాంకు, ఆర్థిక శాఖలతో కలిసి ఉక్కుపాదం మోపనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించడం హర్షణీయం. మదుపుదారులు తమ సొమ్మును పెట్టుబడి పెట్టేముందు అధిక రాబడులు ఇస్తామంటూ చేసే ప్రకటనలకు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

-డిజె మోహన్ రావు, శ్రీకాకుళం జిల్లా

### పరిహారం ఏది?

రాష్ట్రంలో పిడుగుపాట్లకు అనేకమంది గ్రామీణ పేదలు ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో ముందస్తు హెచ్చరికలు ఉండేవి. ప్రతి ఒక్కరికి ఏయే ప్రాంతాల్లో పిడుగులు పడవచ్చో ముందుగానే సంక్షిప్త సందేశాల ద్వారా తెలియపరిచేవారు. ప్రస్తుతం అటువంటి హెచ్చరికలు జారీ చేయకపోవడంతో అమాయకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. జీవాలు కూడా మృత్యువాత పడుతున్న వార్తలువస్తున్నాయి. ప్రాణాలు పోగొట్టుకున్న, నష్టపోయిన వారి కుటుంబాలకు కనీసం ఆర్థిక సాయం కూడా అందించకపోవడం శోచనీయం. పాలకుల్లో మానవతా కోణం లేకపోవడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెన్షన్ కోత సరికాదు

సామాజికపెన్షన్లలో పెద్దఎత్తున కోతపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోందన్న వార్తలు పింఛనుదారుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తున్నాయి. ప్రస్తుతం రెవెన్యూ అధికారుల నుండి అనర్హతా నోటీసులు అందుకున్నవారిలో అత్యధికులు పోషణ కోసం ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడినవారే. ప్రభుత్వం ప్రతి నెలాఇస్తున్న కొద్దిపాటి మొత్తంతోవారి జీవనమంతా సాగిపోదు. కానీ వేన్నీళ్లకు చన్నీళ్లలా కొంత మేర ఊరట కలిగిస్తుంది. అయితే ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దానికి అనుగుణంగా లేవు. అనర్హతా నోటీసులు అందుకుంటున్నవారిలో అత్యధికులు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, వృద్ధకళాకారులు. తప్పుల తడికలుగా చేసిన అనేక సర్వేలే తాజాఅనర్హుల జాబితాకు ఆధారమని పలు ఆరోపణలు వినవస్తున్నాయి. అదేనిజమైతే సామాజిక పెన్షన్లు ఇవ్వడంలోని అసలు లక్ష్యమే దెబ్బతింటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం జిల్లా

### దరఖాస్తుల నిర్లక్ష్యం

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వకార్యాలయాలలో అధికారులు ప్రజలనుండి తీసుకున్న దరఖాస్తులను పరిష్కరించకుండా నెలల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నారు. దరఖాస్తులోని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్నారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. ప్రతిదరఖాస్తుకు రసీదులుఇవ్వాలి. ఫిర్యాదులను రిజిస్టర్‌లో నమోదుచేయాలి. పరిష్కరించాలి. పేదల మహిళలకు, వికలాంగులకు తగిన న్యాయం చేయాలి. మహిళ, వికలాంగుల చట్టాలను అమలుచేయాలి. వీరిపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అమెరికా, చైనా మధ్య నలిగిపోతున్న పేద దేశాలు!

**నూతన సాంకేతికతను అందుకోలేని దేశాలు వెనుకబడి పేదరికంలో మగ్గుతున్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా వాటిని ఆదుకోవాలి. చైనా క్రోని కేపిటలిస్టు పెట్టుబడులతో విస్తరణ విధానాన్ని అవలబించుతూ పేద దేశాలను దోచుకుంటుంది. చైనాపై నియంత్రణ లేకుండాపోయింది. రష్యా యుద్ధానికి దిగడంవల్ల ఎగుమతులు ఆగిపోయి పేదలు మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇందుకు పరిష్కారం తృతీయ ప్రపంచ దేశాలు పర్యావరణ సమతౌల్యతను చాటుకొంటూ ఉత్పత్తులను పెంచుకొని కొరతలను తీర్చుకోవలసిన అవశ్యకత ఉంది. జి-20, జి-5 దేశాలు కూడా ఆహారోత్పత్తులను పేద దేశాలకు ఎగుమతిచేసి ఆదుకోవాలి. డ్రగ్ మాఫియా, ఆయుధ మాఫియాలను అంతర్జాతీయంగా కంట్రోల్‌చేసి పేద దేశాలను ఆదుకోవాలి. అందుకు ఐక్యరాజ్యసమితిని అమెరికా ప్రోత్సహించవలసిన అవసరం ఉంది.**

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

ప్రపంచ దేశాలు బహుళత్వం పరిధిలో నడుస్తున్నాయి. ఒకవైపు ఏకైక అగ్రరాజ్యం, మరోపక్క ఐక్యరాజ్య సమితి, ఇంకొకపక్క రష్యా,చైనాలు, తృతీయ పేద దేశాలు బహుళత్వం పరిధిలో నడుస్తున్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా ప్రపంచ దేశాలను అదుపు చేయలేకపోతుంది. దానితో ప్రపంచ దేశాలను ముఖ్యంగా పేద దేశాలను ఆదుకొనే వారులేకుండా పోయారు. దీంతో కొన్ని దేశాలు తమ ఆర్థిక సామర్థ్యాన్ని బట్టి ఆర్థిక, ప్రాజెక్టుల రూపంలో సహాయాన్ని అందించేందుకు ముందుకొస్తున్నాయి. అదే సమయంలో మొత్తం ప్రపంచ దేశాలను కొవిడ్-19 ఆవహించడంతో కోట్లాది మంది జనం 2020 నుంచి2022 వరకు ప్రాణాలుకోల్పోయారు. అనంతరం ఆయా దేశాలు పలు కొరతలతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో చైనా దాదాపు 15 ఆఫ్రికా,ఆసియా దేశాలకు ఆర్థిక సహాయం అందించింది. ప్రస్తుతం కూడా అందిస్తున్నది.ఐదు సంవత్సరాల తర్వాత చైనా తన అప్పులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తుంది. పేద దేశాలు తీసుకొన్న అప్పులు చెల్లించలేని నిస్సహాయక స్థితిలో ఉన్న దేశంలో భూమిని, ఆయా ప్రాంతాలను చైనా సహాయానికి బదులుగా ఆక్రమించుకొంటుంది. అలాంటి దేశాలలో ఆఫ్రికాలో కెన్యా, రువాండ, ఇతియోపియా లాంటి దేశాలు, ఆసియాలో శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, బర్మా లాంటి దేశాలలో చైనా తిష్టవేసి తమ యుద్ధ స్థావరాలను ఏర్పచటం, శిక్షణ పేరుతో చైనా శిబిరాలను నెలకొల్పడం చేస్తూ పేద దేశాలను పట్టిపీడిస్తుంది. గతంలో వలసవాదం, ప్రచ్ఛన్న యుద్ధాలు, ఆర్థికదోపిడీకి పాల్పడిన దేశాలు ఇప్పుడు చైనా క్రోనికేపిటలిజం విస్తరణ వాదానికి బలవుతున్నాయి. అమెరికా కూడా తన ఆధీనంలో ఉన్న దేశాలను పెంచి పోషించవలసింది పోయి ఆయా దేశాలను మధ్యలో వదిలేసి తనపని తాను చేసుకొంటూపోతున్నది. ఏకైక అగ్రరాజ్యం తృతీయ ప్రపంచ దేశాలను పోషించే స్థితిలో లేదు. అందుకే అఫ్ఘనిస్థాన్ నుండి అమెరికా వైదొలగింది. హాంకాంగ్ నుండి మధ్య ఆఫ్రికా దేశాల నుండి వైదొలగి ఆదేశాలను కష్టాలకడలిలో వదలి వేసింది. దానితో నియో-రిచ్ దేశాలు చేసే ఉగ్రవాదాన్ని, స్మగ్లింగ్‌ను, ఆయుధాల అమ్మకాలను ఆపలేకపోతూ వాటి మానాన వాటిని వదలివేయడంతో ఉగ్రవాద సంస్థల పరిపాలనలోకి అఫ్ఘనిస్థాన్ జారుకుంది. పాకిస్థాన్ దేశం డెన్ ఆఫ్ టెర్రరిజమ్‌గా మారి అన్నీ ఉగ్రవాద సంస్థలకుకేంద్రంగా మారింది. ఆఫ్రికా దేశాలలో ఉగ్రవాద వ్యవస్థలు ఐఎస్ఐఎస్‌లు రాజ్యమేలుతూ పీడించి వేస్తున్నాయి. మయన్మార్ వంటి దేశంలో చైనా మిలటరీ నియంత పాలన సాగిస్తూ సూకీని ప్రజాస్వామ్యయుత ప్రభుత్వాన్ని స్థాపించకుండా గత దశాబ్దకాలం పాటు నిరోధిస్తుంది. మారిషస్ లాంటి బలహీన దేశాలలోను, వియత్నాం లాంటి అమెరికా దెబ్బతిన్న దేశాలలో చైనా పెట్టుబడులు పెట్టి ప్రాబల్యాన్ని పెంచుకొంటుంది. చివరకు చైనా, రష్యాలు సౌదీ అరేబియా, ఇరాన్ లాంటి దేశాలకు ఆర్థిక, ఆయుధాల తయారీకి పెట్టుబడులు పెట్టి అదుపు చేస్తున్నాయి. అదే రీతిలో రష్యా తన ఆయుధ ఆధిక్య ప్రాబల్యంతో ఆయిల్ ఉత్పత్తిచేసే రష్యా ఫెడరేషన్ దేశాలను అదుపు చేయడానికి యుద్ధాలు చేసింది, చేస్తుంది. మరోవైపు అమెరికా బహుళత్వం పేరుతో ఉత్తర అట్లాంటిక్ దేశాలను కూడగట్టి తన ఆధిక్యతను చూపిస్తుంది. మరోవైపు ఇజ్రాయిలు అమెరికా మద్దతుతో సిరియా, లెబనాన్, ఈజిప్టుల మీద దాడులు చేస్తూ ఇజ్రాయిల్ తన సాంకేతికను చాటుకొంటూ ఇజ్రాయిల్ క్రైస్తవ, ఇస్లాంమత కేంద్రంగా నున్న జెరూసలేమ్ ఆధిపత్యం కొరకు ప్రయత్నిస్తుంది.



ఈ నేపథ్యంలో అమెరికా ఏకైక రాజ్యాంగా కొనసాగుతున్న మరో దేశాన్ని రెండో అగ్రరాజ్యంగా ఎదగనీయడం లేదు. అమెరికా ఆధిపత్యాన్ని చైనా అదుపు చేస్తూ రెండో అగ్రరాజ్యంగా ఎదిగేందుకు ప్రయత్నం చేస్తున్నది. ప్రపంచ దేశాల మధ్యశక్తి సమతౌల్యం ఏ ఒకవర్గ దేశాల చేతుల్లో లేకుండా బహుళత్వంతో నడుస్తుంది. ఈస్థితి వలన పేద తృతీయ ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందులు, ఇరుకులను ఎదుర్కొంటున్నాయి. వాటిలో అధిక ధరలు, ద్రవ్యోల్బణం, ఆయిల్ సరఫరా కొరత, ఆహారపదార్థాల కొరత, నిరుద్యోగిత, తలసరి ఆదాయం తరుగుదల, క్రోనికేపిటలిస్టు టెండెన్సీ, ఆయుధ పరికరాలు, స్మగ్లింగ్, సాంకేతికతలోపాలను ఎదుర్కొంటున్నాయి. ఇవి అన్నీ కూడా రష్యా, ఉక్రెయిన్‌పై గత సంవత్సర కాల యుద్ధం సాగించుట, అమెరికా, రష్యాపై ఆర్థిక ఆంక్షలు విధించి అష్ట దిగ్బంధనం చేయడంతో తృతీయ ప్రపంచ దేశాలు కష్టాలను ఎదుర్కొంటున్నాయి. అమెరికా, రష్యాతో ఉక్రెయిన్ పేరుతో యుద్ధం చేయడం వలన ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం రాకుండా ఆపగలిగింది. ఎప్పుడైతే ఐక్యరాజ్యసమితి అమెరికా ఆధీనం నుండి సడలిపోయిందో 31 దేశాల కూటమిని బలపరిచి అమెరికా తనకు రక్షణకవచంగా చేసుకొంటుంది. రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధం వలన ఆయుధపరంగా న్యూక్లియర్ ఆయుధాలు వాడుతానని పుతిన్ బెదిరిస్తున్నాడు. రష్యా చివరకు చైనాపై ఆయుధ దిగుమతుల కోసం ఆధారపడవలసి వచ్చింది. మరోవైపు ఉత్తర కొరియా న్యూక్లియర్ బాంబును ఉపయోగిస్తానని బెదిరిస్తుంది. తైవాన్ అమెరికా రక్షణలో కొనసాగుతుంటే తైవాన్‌ను ఆక్రమించుకోవాలని సైనిక విన్యాసాలు చేస్తుంది చైనా. తృతీయ ప్రపంచ దేశాలలో నిరుద్యోగం రోజురోజుకు అధికమవుతుంది. మైగ్రేషన్‌లు జోరుగా సాగుతున్నాయి. అదే విధంగా ఆహార కొరతతో అధిక జనాభా ఆకలి చావులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆఫ్రికా దేశాలలో ఆకలి చావులు అధికంగా ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు తృతీయ ప్రపంచ దేశాలలోని వనరులను కొల్లగొట్టి వాటిని వదిలివేయడంతో ఆదేశాలను ఆదుకొనేవారు కరవైనారు. దానితో తృతీయ ప్రపంచ దేశాలలో ప్రజలు పాలకులపై తిరుగుబాటు చేస్తూ తమ కడుపు మంటను చల్లార్చుకుంటున్నారు. అగ్రరాజ్యమైన అమెరికా పేద దేశాల నుండి వనరులు వాడుకొని సహాయం అందించేది కానీ అధ్యక్షుడు ట్రంప్ కాలంలో చాలా దేశాల నుండి తన సైన్యాన్ని ఉపసంహరించుకోవడంతో అక్కడ పాలనాపరమైన సమస్యలు తీర్చేవారు లేరు. రష్యా అగ్రరాజ్యహోదా కోల్పోయిన అనంతరం ఇతర తృతీయ ప్రపంచదేశాలకు సహాయాన్ని అందించడం లేదు. దానితో పేద దేశాలు ఆయిల్ కొరతను ఎదుర్కొంటూ దిగుమతులకు తగిన విదేశీ మారకద్రవ్యం లేక ఎన్నో విధాలుగా ఇబ్బందులు పడుతున్నాయి. అగ్రరాజ్య సేనలను భరించలేక వాటిని ఆశ్రయించడం వదలుకున్నాయి. ఇలాంటి గడ్డు స్థితి డబ్ల్యూహెచ్ఓ, ఎఫ్ఎఒలు సహాయానికి ముందుకు వచ్చినా వాటికి నిధులు కొరత ఏర్పడడంతో ఏమీ చేయలేకపోతున్నాయి. నేడు పెద్ద రాజ్యాల మధ్య పోటీతత్వం కొరవడి ఆ దేశాలు పేద దేశాలకు సహాయాన్ని అందించడానికి వెనుకాడుతున్నాయి. ఇలాంటి బహుళత్వం గల ప్రపంచంలో తృతీయ ప్రపంచదేశాల స్థితి అగమ్యగోచరంగాఉంది. నూతన సాంకేతికతను అందుకోలేని దేశాలు వెనుకబడి పేదరికంలో మగ్గుతున్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా వాటిని ఆదుకోవాలి. చైనా క్రోనికేపిటలిస్టు పెట్టుబడులతో విస్తరణ విధానాన్ని అవలబించుతూ పేద దేశాలను దోచుకుంటుంది. చైనాపై నియంత్రణ లేకుండాపోయింది. రష్యా యుద్ధానికి దిగడం వల్ల ఎగుమతులు ఆగిపోయి పేదలు మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇందుకు పరిష్కారం తృతీయ ప్రపంచ దేశాలు పర్యావరణ సమతౌల్యతను చాటుకొంటూ ఉత్పత్తులను పెంచుకొని కొరతలను తీర్చుకోవలసిన అవశ్యకత ఉంది. జి-20, జి-5 దేశాలు కూడా ఆహారోత్పత్తులను పేద దేశాలకు ఎగుమతి చేసి ఆదుకోవాలి. డ్రగ్ మాఫియా, ఆయుధ మాఫియాలను అంతర్జాతీయంగా కంట్రోల్ చేసి పేద దేశాలను ఆదుకోవాలి. అందుకు ఐక్యరాజ్యసమితిని అమెరికా ప్రోత్సహించవలసిన అవసరంఉంది. ఏదిఏమైనా తృతీయ పేదల దేశాలను సంక్షోభం నుండి బయటపడవేయాలి. ●

# జనావాసాల్లో సెల్‌టవర్లు అత్యంత ప్రమాదకరమా?

బి. మధుసూదన్‌రెడ్డి

శాస్త్ర సాంకేతిక ప్రగతి రథయాత్రలో నవ్య మానవుడు డిజిటల్ వలలో చిక్కి ఆధునిక జీవనశైలిలో మునిగి తేలుగుతున్నాడు. చరవాణి శరీరంలో మరో భాగమైంది. మొబైల్ లేకుండా క్షణమైనా గడవని దుస్థితికి చేరుకున్నాడు ఆధునిక నరుడు. సెల్‌ఫోన్ల వాడకం గ్రామీణ భారతావనికి కూడా పాకడంతో జనావాసాల నడుమ సెల్ టవర్లు వెలవడం సర్వ సాధారణమైంది. ఇండియాలో వాడబడే 1.2 బిలియన్ మొబైల్ వాడే వారు (ప్రపంచవ్యాప్తంగా 7.26 బిలియన్) 7.73 లక్షల మొబైల్ టవర్స్, 23.7 లక్షల బేస్ స్టేషన్లు ఉన్నట్లు అంచనా వేశారు. మొబైల్ వాడకం విపరీతంగా పెరగడంతో మరో లక్ష టవర్లు రాబోయే రోజుల్లో రానున్నాయని తేల్చారు. రేడియేషన్‌లలో ఎక్స్-రే లాంటి అయనైజింగ్ వికిరణాలే కాకుండా సెల్‌టవర్స్ విడుదల చేసే రేడియో తరంగాలు లాంటి నాన్-అయొనైజింగ్ వికిరణాలు కూడా ఉంటాయి. సమీపాల్లో నివసించే ప్రజలకు సెల్ టవర్లు ప్రమాదకరంగా మారుతున్నాయని హెచ్చరిస్తున్నారు. పిల్లలు, పెద్దల శరీరాలకు సెల్‌టవర్ వికిరణాలు ప్రమాదమని, కణజాలంపై దుష్ప్రభావ కారణం అవుతున్నాయని తేలింది. సెల్‌టవర్ విడుదల చేసే రేడియేషన్ అధికంగా సోకిన ప్రజలకు పలు అనారోగ్యాలతోపాటు గ్లియోమా (నాళపు జీవకణాల కంతి) వ్యాధితో మెదడు కేన్సర్ కూడా వచ్చే అవకాశం అధికమని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్యసంస్థ పరిశోధనా విభాగం నిర్ధారించింది. టవర్‌కు 50 మీటర్లలోపు ఆవాసాలు కలిగిన వారి ఆరోగ్యం అతి ప్రమాదంలో పడుతున్నదని అంటున్నారు. సెల్ టవర్‌కు 50 మీటర్ల దూరంలో నివసించే ప్రజలు మైక్రోవేవ్ ఓవెన్‌లో 24 గంటలు ఉన్న దానితో సమానంగా రేడియేషన్ దుష్ప్రభావానికి లోనవుతారని నిర్ధారించారు. సెల్‌టవర్ల స్థాపనకు సంబంధించిన విషయాల్లో అభివృద్ధి



చెందిన దేశాలు పలు జాగ్రత్తలు తీసుకుంటూ జనావాసాలకు దూరంగా నెలకొల్పుటకు అనుమతులు ఇస్తున్నారు. సెల్‌టవర్లు విడుదల చేసే రేడియో తరంగాల తీవ్రతతో సమీప ప్రజల మెదడుతోపాటు ఇతర సున్నిత కణజాలం దెబ్బతింటుందని వివరించారు. మెదడు, కేన్సర్‌తోపాటుగా నిద్రలేమి, ఏకాగ్రత లోపం, చికాకు, చెవుల్లో శబ్దాలు, మతిమరుపు, తలనొప్పి, అజీర్ణం, తీవ్రమైన దురద, వేగంగా గుండె కొట్టుకోవడం, మైకం కమ్మడం, అలసట, తలపై జలదరింపు, శరీర ప్రతిచర్య మందగించడం, శారీరక బలహీనత, స్పెర్మ్‌కౌంట్, చలనశీలతలు పడిపోవడం లాంటి దుష్ప్రభావాలు కలుగుతాయని పరిశోధనా ఫలితాలు తెలుపుతున్నాయి. సెల్‌ఫోన్ వాడకం పెరిగినా మెదడువాపు, తలనొప్పి, వినికిడి సమస్య అనవసర ఆందోళన రుగ్మతలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు. బాలల్లో చిన్న సైజులో పుర్రె(స్కల్), మృదుకణజాలం ఉండడంతో రేడియేషన్ దుష్ప్రభావం అధికమని తెలుపుతున్నారు. టవర్ల రేడియేషన్ల కారణంగా చర్మ సమస్యలు కూడా వస్తాయి. విద్యాలయాలు, ఆస్పత్రులు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలు, క్రీడా మైదానాలకు అతి సమీపంగా సెల్‌టవర్లు ఉండడం శాశ్వతంగా అనారోగ్యకరం, అతిప్రమాదకరం, అతి ప్రమాదకర రసాయనాలైన సీసం, డిడిటీ, క్లోరోఫామ్, పెట్రోల్ వాయువాసనలతో కలిగి అనారోగ్యాలకు సమానంగా సెల్‌టవర్ రేడియేషన్ హానిని కలిగిస్తుందన్న విషయాలు భయాన్ని కలిగిస్తున్నాయి. సెల్‌టవర్లను జనావాసాలకు దూరంగా నెలకొల్పడం, సెల్‌ఫోన్ మాట్లాడే సమయంలో బ్లూటూత్ లేదా ఇయర్‌ఫోన్లు వాడాలని సూచిస్తున్నారు. నిద్రించే సమయంలో సెల్‌ఫోన్లను దూరంగా ఉంచడం సదా ఆరోగ్యదాయకం. సెల్‌ఫోన్‌ను మాట్లాడడం కంటే కూడా ఎక్కువగా ఛానళ్లలో వచ్చే కార్యక్రమాలను చూడడానికి వినియోగిస్తున్నారు. మాట్లాడడం తక్కువ, చూడడం ఎక్కువైపోయింది. మన జీవనశైలి సరళతకు దోహదపడుతున్న చరవాణి వినియోగాన్ని తగ్గించుకోవాలి. జనావాసాల మధ్య టవర్ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వకూడదు. ఆవాసాలు దూరంగా టవర్లను ఏర్పర్చుకోవడం కనీస అవసరం అవుతున్నదని గుర్తుంచుకుందాం. ●

# వారసత్వ కట్టడాల పరిరక్షణపై శ్రద్ధ ఏదీ?

డాక్టర్ గోవిందు సురేంద్ర

భారతదేశంలో వారసత్వ చారిత్రక కట్టడాలకు, ప్రాముఖ్యమైన స్థలాలకు కొదవలేదు. ప్రాచీన కాలంలోని చైనా, బౌద్ధ, హిందూ మతాలకు చెందిన వారసత్వ కట్టడాలు మధ్యయుగంలోని హిందూ ముస్లిం క్రైస్తవ మత కట్టాలను వైజ్ఞానిక, సాంస్కృతిక కోణంలో వారసత్వ సంపదగా గుర్తిస్తూ విశ్వ మానవీయతను చాటిన ఈ ప్రదేశాలను, వీటిలోని చారిత్రక విలువలను భావితరాలకు అందేలా చూడాలి. ప్రాచీన కాలానికి చెందిన ఎన్నో జైన, బౌద్ధ నిర్మాణాలు తమ ఉనికి కోల్పోయి అస్తవ్యస్తమైన చారిత్రక ఆనవాళ్లుగా ఇతర మతాలకు చెందిన నిర్మాణాలుగా గుర్తింపు పొందిన విధానం చరిత్ర సంస్కృతి పట్ల అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. ఎన్నో చారిత్రక నిర్మాణాలు వివిధ కారణాలతో వివిధ రూపాలలో నేలమట్టం అయ్యాయని చరిత్ర ద్వారా తెలుస్తుంది. ప్రాచీన చరిత్ర పట్ల అవగాహన లేక ఎంతో ప్రాధాన్యం పొందిన కట్టడాలు, కళాఖండాలు కూడా కాల గర్భంలో కలిసిపోయాయి. విదేశీ దాడులలోని కొన్ని అన్యమతస్తుల పైశాచిక ఆనందంతో కొన్ని,వలస పాలనలో మన సంస్కృతి పట్ల గల నిర్లక్ష్యం వలన అనేక చారిత్రక కళాఖండాల రూపురేఖలు అస్తవ్యస్తమైనాయి. లార్డ్‌కర్జన్, విలియం బెంటింక్, చార్లెస్ విల్కిన్స్, విలియం జోన్స్, జేమ్స్ ప్రిన్సెప్, సి.పి.బ్రౌన్ మొదలగు ఐరోపా వారు కొంతవరకు భారత చారిత్రక సంపదను కాపాడుటకు కృషి చేశారు. అయితే మధ్యయుగంలో భారతదేశంలో ఇస్లాం మతం ప్రవేశించి వ్యాప్తి చెందిన ఫలితంగా ముస్లిం చక్రవర్తులు, అధికారులు నిర్మించిన అనేక కట్టడాలు నేడు మనకు కనబడుతున్నాయి. అయితే ఈ నిర్మాణాల్లో కొంత హైందవ సాంప్రదాయం ప్రభావం కూడా కనిపిస్తున్నది. అందుకే ఈ శైలిని ఇండో-ఇస్లామిక్ వాస్తుకళ అని పేర్కొన్నారు. ఈ నిర్మాణాలను మతపరమైన కట్టడాలుగానే కాకుండా మౌలిక నిర్మాణాల దృష్టితో కూడా చూడాలి. మధ్యయుగ భారతదేశంలో వాస్తుశిల్ప కళలు ప్రాచీన భారతదేశ వాస్తుశిల్ప కళలను అనుసరించి నిర్మించినవి. అయితే 12వ శతాబ్దంలో మనదేశంలోకి వచ్చిన టర్కీలు నూతన పంథాలో నిర్మాణాలను మొదలు పెట్టారు. వీరు పర్షియా, అరేబియా, మధ్య ఆసియా శైలులను అనుకరించాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వీరి ముఖ్య నిర్మాణాలైన భవనాలలో, మసీదులలో, సమాధులలో డోమ్‌లు, కమానులు, మీనార్‌లను ఒక ప్రత్యేకతతో నిర్మించారు. ఈ నిర్మాణాలకు భారతీయత కూడా తోడుఅవడంతో నిర్మాణరంగ నిపుణులు, శిల్పుల, లేఖకుల మధ్య సాంస్కృతిక మార్పిడి జరిగి గొప్ప నిర్మాణాలకు అంకురార్పణ జరిగింది. ఢిల్లీ పాలకులు ఇక్కడ లభించే భారతీయ కళాకారులను, కూలీలను కట్టడాలకు విరివిగా ఉపయోగించుకొని ముస్లిం నిర్మాణాలలో వారి



సొంత శైలిని ప్రతిబింబింప చేశారు. ప్రాచీన భారతీయ జైన, బౌద్ధ, హిందూ కట్టడాల శిథిలాలను కూడా ఈ నిర్మాణాల కొరకు వాడుకొని ఉండవచ్చు. వీరితొలి నిర్మాణాల్లో ఢిల్లీలోని కువ్వత్, ఉల్ ఇస్లాం, కుతుబ్‌మీనార్ ముఖ్యమైనవి. అలాగే అజ్మీర్‌లోని అర్హై -దిన్-కా-జోన్ ప్రా మసీదు ముఖ్యమైనది. కుతుబ్‌మీనార్ సుమారు 72.5 మీటర్ల పొడవుతో ప్రారంభంలో 14 మీటర్ల వెడల్పుతో ఐదు అంతస్తుల ఎత్తైన భారీ నిర్మాణం. కుతుబ్ మీనార్ నిర్మాణానికి కుతుబుద్దీన్ 1200 సంవత్సరంలో ప్రారంభించి మొదటి అంతస్తును మాత్రం పూర్తి చేశాడు. ఈనిర్మాణాన్ని ఇల్ టుట్‌మిష్ 1230లో పూర్తి చేశాడు. ప్రపంచ వారసత్వ కట్టడాలలో చోటు సంపాదించుకొని భారతీయ కీర్తిని ప్రపంచం నలు దిశలా చాటుతున్న మన వారసత్వ సంపదను కాపాడుకోవడం మన ముందున్న పెద్ద సవాలు. భారతీయ వాస్తుకళా రంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని వారసత్వసంపద పరిరక్షకులు, చరిత్రకారులు, సాంప్రదాయ నిర్మాణరంగ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఎంతో చారిత్రక ప్రసిద్ధి, విశిష్టత కలిగిన మనదేశ నిర్మాణాలు యునెస్కోద్వారా ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు కొరకు, గుర్తింపు కొరకు కృషి చేయడం ప్రభుత్వాల నైతిక విధి. వారసత్వ చారిత్రక కట్టడాలను కూడా వివాదాస్పదం చేయడం దేశ సమగ్రతకు ఐక్యతకు చాలా ప్రమాదకరం. పాఠశాల, కళాశాల స్థాయిల నుంచే భారతదేశం వారసత్వం దాని విశిష్టత గురించి, ప్రాచీన కట్టడాల పరిరక్షణ కొరకు ఏర్పడిన సంస్థల గురించి, వాటి చట్టాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం ప్రభుత్వాల నైతిక బాధ్యతను విస్మరించకూడదు. విశ్వవిద్యాలయాల స్థాయిలో పరిశోధనలకు నిధులు మంజూరు చేసి సామాజిక శాస్త్రాల అధ్యయన ప్రాధాన్యతను గుర్తించి, కళాశాల స్థాయిలో వివిధ చారిత్రక కట్టడాలను, స్థలాలను సందర్శించే విధంగా సిలబస్ కరిక్యులంలో పొందుపర్చి అమలు చేయగలిగితే నేటి విద్యార్థులకు మన వారసత్వం మీద అవగాహనను కలిగించి వారిలో మానసిక వైజ్ఞానిక ఆలోచనలను పెంపొందించగలం. చరిత్రను ఊహాజనితమైన శాస్త్రంగా భావించి ఖచ్చితమైన సమగ్రమైన భారత దేశచరిత్రను అభ్యసించకపోవడం వలన మన మూలాలను మనం మరచి మత మౌఢ్యం తలకెక్కించుకొని దేశ సమగ్రతకు ఆటంకం కలిగించడానికి అవకాశం ఏర్పడుతుంది. ఎంతో ప్రకృతి సహజ వైవిధ్యభరితమైన మనదేశ వారసత్వ స్థలాలను, పార్కులను, జంతుసంరక్షణ ప్రదేశాలను, పర్వతశ్రేణులను సంరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలి. దేశంలోని కొన్ని వారసత్వ నగరాలు, కాలుష్య కోరలలో చిక్కుకొని జనజీవనం ఆరోగ్యంపై దుష్ప్రభావం కలిగి ఆరోగ్యకరమైన జాతి నశించిపోయే ప్రమాదం ఉన్నది. భారతదేశంలోని చారిత్రక కట్టడాలు, సందర్శన స్థలాలను, వాటి ప్రాముఖ్యతను వివిధ రూపాలలో ప్రజలకు చేరువేసే స్వచ్ఛంద సంస్థలకు, చరిత్ర సాంస్కృతిక ప్రేమికులకు వారసత్వ కళాకారులకు మరింత ప్రోత్సాహం కలిగించేలా ప్రభుత్వాలు నిధులు మంజూరుచేయాలి. అలాగే వారికి వివిధ మార్గాల ద్వారా ఉపాధి మార్గాలను కల్పించాలి. మన పూర్వీకులు మనకు ఎంతో ఘనమైన చారిత్రక, సహజ వారసత్వ సంపదను మనకు అందించారు. మనం కూడా మన భావితరాలకు వాటిని అందించాల్సిన అవసరం ఉన్నది. ●

# గుజరాత్ ఏటిఎస్ అదుపులో గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్

**అహ్మదాబాద్, ఏప్రిల్ 25:** గుజరాత్ యాంటీ టెర్రర్ స్క్వాడ్ జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయిని అదుపులోనికి తీసుకుంది. అంతర్జాతీయ సరిహద్దులమీదుగా డ్రగ్స్ రవాణా కొనసాగిస్తున్నట్లు ఆధారాలు లభించడంతో బిష్ణోయ్‌ను విచారించేందుకు ఏటిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుజరాత్ కోస్తా తీరంలోని అరేబియా సముద్రంలో పాకిస్తానీ మత్స్యకారుల పడవనుంచి 20 కిలోల హెరాయిన్‌ను స్వాధీనంచేసుకున్న సంఘటనకు సంబంధించి బిష్ణోయ్‌ను విచారించనున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 200 కోట్లుగా ఉంటుందని అప్పట్లో అధికారులు ప్రకటించారు. కచ్‌జిల్లాలోని కోర్టులో హాజరుపరుస్తామని సీనియర్ ఏటిఎస్ అధికారి ఒకరు తెలిపారు. గత ఏడాది



సెప్టెంబరు 14వ తేదీ గుజరాత్ ఏటిఎస్ జాయింట్ ఆపరేషన్‌లో అరేబియా సముద్రతీరంలో నిలిచి ఉన్న పాకిస్తానీ చేపలపట్టే పడవనుంచి సముద్రమధ్యలో జఖావు హార్బర్‌కు సమీపంలో 40 కిలోల హెరాయిన్‌ను స్వాధీనంచేసుకున్నారు. ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలకు వీటిని రోడ్డుమార్గంలో తరలించేందుకు ఈ గంజాయిని రప్పించారని చెపుతున్నారు. ఢిల్లీ నివాసితులు సర్తాజ్ మాలిక్, జగ్గీసింగ్ అలియాస్ వీరప్రాపింగ్‌లు ఈ రవాణాకు సహరించినట్లు అభియోగాలు నమోదుచేసారు. ఒకనైజీరియా దేశస్తుడి సాయంతో ఈడ్రగ్స్ రవాణా అవుతున్నాయని, ప్రస్తుతం ఆతడిని పంజాబ్‌జైలులో ఉంచినట్లు తెలిపారు. ఈకేసులో ఎనిమిది మంది స్మగ్లర్ల మీరజ్ రెహమాని, అనిబీష్ ఒబిన్నా అలియాస్ బీష్ ల రాకెట్‌నిర్వహిస్తున్నారని, జైలునుంచే కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రెహమానిని కపర్తులా జైలులోను, ఒబిన్నాను అమృత్‌సర్‌జైలులోను ఉంచారు. వీరిద్దరు కూడా బిష్ణోయ్ ఆదేశాలమేరకు పనిచేస్తున్నట్లు తెలిపారు. వాట్సాప్; వాయిస్ ఓవర్ ఇంటర్నెట్‌ప్రోటోకాల్ వివోఐపి వ్యవస్థలతో వీరు రాకెట్‌ను నిర్వహిస్తున్నట్లు తేలింది. 2021లో మోర్బిలో భారీ ఎత్తున మాదకద్రవ్యాలను స్వాధీనంచేసుకున్నారు. గుజరాత్ పోలీసులు భారత్‌భూషణ్ అలియాస్ భోళా షూటర్ పాత్ర ఉన్నట్లు గుర్తించారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌లో భోళా షూటర్ సభ్యుడు. పంజాబ్‌జైలునుంచే నేరుగా కార్యకలాపాలు కొనసాగించాడు. అయితే భూషణ్ జైలులోనే ఇటీవల మృతిచెందినట్లు అధికారులుగుర్తించారు.

# తిరువనంతపురం నుంచి మరో 'వందేభారత్'

## జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ



**తిరు వనంత పురం, ఏప్రిల్ 24:** దేశ వ్యా ప్తంగా వివిధ రాష్ట్రాలు, నగ రాల మధ్య రాక పోకలు సాగి స్తోన్న అత్యా ధునిక వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య ఇక మరింత పెరగనుంది. ప్రయాణికుల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోన్న నేపథ్యంలో ఆ సర్వీసులను ప్రయాణికులకు మరింత చేరువ చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఏపి-తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో రాకపోకలు సాగిస్తోన్న ఈ రైళ్లకు రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది. ఇప్పటి వరకు 15 రైళ్ల పట్టాలెక్కాయి. తాజాగా మరో వందేభారత్‌ను మంగళవారం పట్టాలెక్కించారు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ. కేరళలో మొట్టమొదటి సారిగా ఈ రైలు పరుగులు పెడుతోంది. తిరువనంతపురం నుంచి కాసర్‌గోడ్ మధ్య రాకపోకలు మొదలుపెట్టింది. మొత్తం 11 జిల్లాలు- తిరువనంతపురం, కొల్లం, కొట్టాయం, ఎర్నాకులం, త్రిశూర్, పథనంథిట్ట, మళప్పురం, కోజికోడ్, కన్నూర్, కాసర్‌గోడ్ జిల్లాల ప్రజలకు ఈ రైలు ఎంతో ఉపయోగపడుతుంది. తిరువనంతపురం నుంచి బయలుదేరే ఈ రైలుకు కొల్లం, కొట్టాయం, ఎర్నాకులం టౌన్, త్రిశూర్, షోరనూర్ జంక్షన్, కోజికోడ్, కన్నూర్‌ల్లో హాల్ట్ సౌకర్యం కల్పించారు. దీని కోసం తిరువనంతపురం సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, తిరువనంతపురం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పాల్గొన్నారు. రైలులో కొందరు విద్యార్థినులతో ప్రధాని ముచ్చటించారు. స్వచ్ఛభారత్‌పై ఓ విద్యార్థిని తాను రాసిన కవితను ప్రధానికి చదివి వినిపించారు. ఆ విద్యార్థినిని మోడీ ప్రశంసించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. రైల్వేలు దేశాభివృద్ధికి ప్రధాన సూచికలుగా పనిచేస్తాయని గుర్తు చేశారు. రవాణారంగంలో స్వయం సమృద్ధిని సాధించామని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన వందే భారత్ రైలే దీనికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. వందే భారత్ రైలు కేరళ పర్యాటకానికి మరింత ఊపు ఇస్తుందని పేర్కొన్నారు. అలాగే డిజిటల్ సైన్స్ పార్క్‌కు కూడా శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కోచిలో వాటర్ మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభాల్లో భాగంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. 'ఈ రోజు కేరళకు మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వచ్చింది. అలాగే కోచిలో వాటర్ మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేరళ విద్యావంతుల రాష్ట్రం. ఇక్కడి ప్రజల కృషి, వినయం వారి గుర్తింపులో భాగం. దేశ రైల్వే నెట్‌వర్క్ వేగంగా మార్పు చెందుతోంది. అధిక వేగం కలిగిన రైళ్ల రాకపోకలకు సిద్ధం అవుతోంది. రాష్ట్రాల అభివృద్ధే దేశ ప్రగతికి మూలమని మా ప్రభుత్వం నమ్ముతోంది' అని ప్రధాని తెలిపారు. దేశంలో దక్షిణాసియాలోనే తొలి వాటర్ మెట్రో ఇదేనని, కేరళ రాష్ట్రం కల ప్రాజెక్ట్ అని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అభివర్ణించారు. కోచి మెట్రో రైల్ లిమిటెడ్ దీని నిర్వహణ బాధ్యతలను చూసుకుంటుంది. కోచి వాటర్ మెట్రో సర్వీస్‌లో బ్యాటరీ సాయంతో నడిచే 78 ఎలక్ట్రిక్ హైబ్రిడ్ బోట్లు ఉంటాయి. వీటి కోసం 38 టెర్మినల్స్ నిర్మించారు. కోచి చుట్టుపక్కల ఉండే 10 ద్వీపాలను కలుపుతూ ఈ వాటర్ మెట్రో రాకపోకలు సాగిస్తుంది. వాటర్ మెట్రో ప్రాజెక్టును రూ.1136.83 కోట్ల వ్యయంతో నిర్మించారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం, జర్మనీకి చెందిన ఫండింగ్ సంస్థ కెఎఫ్‌డబ్ల్యు కలిసి సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. ఇది పూర్తిగా విద్యుత్ సాయంతో పనిచేస్తుండటంతో పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. అలాగే దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వాటర్ మెట్రో సర్వీస్ కోచి పరిసర ప్రాంతాల్లో పర్యాటక రంగానికి మరింత ఊతం లభిస్తుందని కేరళ ప్రభుత్వం భావిస్తోంది. దశల వారీగా ఈ సర్వీసుల సంఖ్య పెంచనున్నట్లు సీఎం విజయన్ తెలిపారు. ప్రస్తుతం రోజుకు 12 గంటల పాటు ఈ మెట్రో సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఇందులో ఏసీ, వైఫై సౌకర్యం అందిస్తున్నారు. ఒక్కో బోటులో 50 నుంచి 100 మంది ప్రయాణించవచ్చు. ఇవి కనిష్టంగా గంటకు 15 కిలోమీటర్ల వేగంతో, గరిష్టంగా 22 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. అత్యాధునిక భద్రత, సమాచార వ్యవస్థ వీటిలో ఉన్నాయి. కోచి వాటర్ మెట్రో సర్వీస్‌లో టిక్కెట్ ప్రారంభ ధర రూ.20 కాగా, గరిష్ట టిక్కెట్ ఖరీదు రూ.40. టిక్కెట్లతో పాటు పాస్‌ల సౌకర్యాన్ని కూడా కేరళ ప్రభుత్వం తీసుకొచ్చింది.

# యూపి సిఎంకు బెదిరింపులు!

**లక్నో, ఏప్రిల్ 25:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ప్రాణహాని చేస్తామంటూ బెదిరింపులు రావడం రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. దీంతో ఆ రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ బెదిరింపులు '112' నంబరుకు వచ్చాయని పోలీసులు తెలిపారు. ఈ నంబరును ఆ రాష్ట్ర పోలీసు విభాగం అత్యవసర సర్వీసులకు వినియోగిస్తోంది. దుండగుడు ఈ నంబరుకు కాల్ చేసి



త్వరలో సిఎంని హత్య చేస్తానని బెదిరించాడు. ఈ బెదిరింపుతో 112 ఆపరేషన్ కమాండర్ సుశాంత్ గోల్ఫ్ సిటీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. రిహాన్ అనే వ్యక్తి ఫోన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. రాష్ట్రంలో యోగీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాఫియా, గ్యాంగ్‌స్టర్‌పై ఉక్కుపాదం మోపారు. 2017 నుంచి ఇప్పటి వరకు 178 మంది క్రిమినల్స్‌ను యుపి పోలీసులు ఎన్‌కౌంటర్‌లో చంపేశారు. గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ కుమారుడు అసద్‌ను ఇటీవల ఝాన్సీ వద్ద ఎన్‌కౌంటర్ చేసిన విషయం విదితమే. ఈ ఘటన జరిగిన 48 గంటల్లోపే దాదాపు 100కిపైగా కేసుల్లో నిందితులైన అతీక్, అతడి సోదరుడు అష్రాఫ్ హత్యకు గురయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో సిఎంకు హత్యాయత్నం బెదిరింపులు రావడం విశేషం. ఇదిలా ఉండగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేరళ పర్యటన సమయంలో ఆత్మాహుతి దాడులు జరుపు తామంటూ ఓ బెదిరింపు లేఖ రావడంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. కేరళవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించారు. జేవియర్ అనే వ్యక్తిని నింది తుడిగా గుర్తించి అరెస్టు చేసిన విషయం విదితమే.

## ఉత్తరాఖండ్ సరిహద్దులోని మొదటి గ్రామం 'మన'




**డెహ్రాడూన్, ఏప్రిల్ 25:** ఉత్తరాఖండ్‌లోని సరిహద్దు గ్రామం మానా గ్రామానికి భారత్ మొట్టమొదటి గ్రామంగా బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ పేరుపెట్టి బోర్డులు కూడా వేలాడదీసింది. ఇపుడు మనా గ్రామం మన దేశంలోకి వచ్చే మొట్టమొదటి గ్రామంగా పేర్కొనబడుతుందని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి వెల్లడించారు. గత ఏడాది అక్టోబరులో ఛమోలి గ్రామాన్ని సందర్శించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ సరిహద్దుగ్రామాలే మొట్టమొదటి గ్రామాలని, చివరి గ్రామాలుగా వాటిని పేర్కొనవద్దని సూచించారు. సరిహద్దుప్రాంతాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడిపనిచేస్తుందని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ఈసందర్భంగా వెల్లడించారు. మనా గ్రామం బద్రీనాథ్ సమీపంలో ఉంటుంది. హిమాలయ పర్వతశ్రేణుల్లో ఉన్న ఈ ఆధ్యాత్మిక కేంద్రానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. వారంతా ఈ గ్రామాన్ని కూడా మొట్టమొదటిగ్రామంగా సందర్శించేందుకు ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. దీనితో బోర్డర్‌రోడ్స్ సంస్థ ఈగ్రామానికి మొట్టమొదటి గ్రామంగా పేరుపెట్టి బోర్డులు వేలాడదీసింది.

# రాయిగంజ్ పోలీస్‌స్టేషన్ దగ్ధం
## దళిత మైనర్ హత్యకేసులో హింసాకాండ



**కోల్‌కత్తా, ఏప్రిల్ 25:** రాష్ట్రంలోని కాలిగంజ్ ప్రాంతంలో దళిత బాలికపై హత్యాచారంకేసులో ఎలాంటిచర్యలు చేపట్టకపోవడంపై ఆప్రాంత వాసులు ఆగ్రహావేసాలతో చెలరేగిపోయారు. సంబంధిత పోలీస్ స్టేషన్‌ను దగ్ధంచేసారు. ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని కాలియాగంజ్‌ప్రాంతంలో మైనర్ బాలికను అత్యాచారంచేసి, హత్యచేసిన సంఘటనపై స్థానికులు కోపోద్రిక్తులైన సంగతి తెలిసిందే. కాలియాగంజ్‌కు 25 కిలోమీటర్ల దూరంలోని రాయ్‌గంజ్‌ప్రాంతంలో ఈ ఉద్రిక్తతలు చెలరేగాయి. బిజెపి ఎస్‌పి ఆఫీస్‌వద్దఘెరావ్ నిర్వహిస్తుండటంపై టిఎంసి కార్యకర్తలు ప్రతిగా నిరసనకు దిగారు. ఆందోళన కారులను చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయుగోళాలను విసిరారు. లాఠీఛార్జి నిర్వహించి పరిస్థితిని అదుపులోకితెచ్చారు. టిఎంసిఈ సంఘటనపై స్పందిస్తూ బిజెపి ఈప్రాంతంలో హింసను రెచ్చగొడుతున్నదని ఆరోపించారు. రాష్ట్రపోలీసులు, పోస్టు మార్టం నివేదికలో విషపూరిత ద్రవాలు సేవించినట్లు ధృవీకరించినా బిజెపి కావాలనే హింసను రెచ్చగొడుతున్నదని పేర్కొన్నారు. పదోతరగతి చదువుతున్న ఒక బాలికను అత్యాచారంచేసి హత్యచేసిన సంఘటన మరోటి నమోదయింది. రాజ్‌భోంగ్షి కులానికి చెందిన ఇదే ప్రాంతానికి చెందిన బాలికపై సామూహిక అత్యాచారంచేసి హత్యచేసినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈకేసుకు సంబంధించి నలుగురు ఎఎస్‌ఐలను సస్పెండ్‌చేసామని ఎస్‌పి తెలిపారు. ఎస్‌ఎస్‌పి ఎండి సనా అక్తర్ మాట్లాడుతూ పోస్టుమార్టం నివేదికను రప్పించామని, కేసుప్రాధాన్యత దృష్ట్యా దర్యాప్తుకు ముగ్గురుసభ్యుల కమిటీని నియమించినట్లు తెలిపారు. సీనియర్ వైద్యులతోకూడిన ముగ్గురిన మెడికల్‌బోర్డులోనియమించినట్లు తెలిపారు. మొత్తంప్రక్రియను వీడియోగ్రఫీ చేసామన్నారు. ప్రాథమిక పోస్టుమార్టం నివేదికప్రకారంచూస్తే విషపూరిత లేపనాలను సేవించడంవల్లనే మృతిచెందినట్లు తేలిందని తెలిపారు. ఎలాంటి బోగస్ వార్తలను ప్రచారంచేయవద్దని, నిష్పాక్షిక విచారణ జరుగుతోందని ఎస్‌పి ప్రకటించారు. రాయ్‌గంజ్ పోలీస్ స్టేషన్‌పరిధిలోని దళిత బాలిక మరణంపై ఎలాంటి లైంగిక దాడి జరగలేదని పోస్టుమార్టం నివేదికలో తేలిందన్నారు.

# మళ్లీ బరిలోకి జో బైడెన్, కమలాహారిస్

**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** అమెరికా అధ్యక్ష ఉపాధ్యక్షులు జోబైడెన్, కమలా హ్యారిస్‌లు 2024 ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. తన ప్రచారానికి సంబంధించిన మొదటి విడియో విడుదలచేసారు. సోషల్‌మీడియా ఖాతాల్లో వైరల్ అయిన వీడియోలో బైడెన్ మాట్లాడుతూ తాను అమెరికా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు మరోసారి సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. 80 ఏళ్ల అధ్యక్షుడు జోబైడెన్ తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని, ప్రజాస్వామ్యవ్యవస్థలో తన బాధ్యతలను సంపూర్ణంగాపనిచేసేందుకు అవకాశం



ఇవ్వాలన్నారు. వయసుమీరుతున్నా తన పాలనా సామర్థ్యంలో ఎంతమాత్రం శక్తితగ్గలేదని అన్నారు. జోబైడెన్ వచ్చే ఏడాది పోటీచేసే అభ్యర్థిగా ముందుకువచ్చారు. రిపబ్లికన్ల ఉగ్రవాదంపై పోరాడేందుకు బైడెన్ సరైన వ్యక్తి అని ఆయన అనుయాయులు పేర్కొంటున్నారు. నాలుగేళ్లక్రితం అధ్యక్ష రేసుకువెళ్లిన తాను అమెరికా స్వీయసమర్థతకు పరీక్ష వంటిదని అన్నారు. 2019లో శ్వేతసౌధానికి వచ్చిన సందర్భంగా బైడెన్ మాట్లాడుతూ అమెరికాను డొనాల్డ్‌ట్రంప్ కాలం నాటి సమస్యలనుంచి గట్టెక్కిస్తామని ప్రకటించారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ కూడా ఇదే నిర్ణయాన్ని ప్రకటించారు. అమెరికన్ల పరంగా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు ప్రాధాన్యతనిస్తామని, మన ప్రజాస్వామ్యం మన స్వేచ్ఛ, సమానత్వ పరిరక్షణకు మళ్లీ పోటీచేస్తున్నట్లు కమలా హ్యారిస్‌ప్రకటించారు. రెండో సారి ఎన్నికయి పదవీకాలం పూర్తయితే జోబైడెన్‌కు 86ఏళ్ల వయసుకు చేరతారు. మొదటిసారి ఎన్నికైన పాలన కాలంలో ఆయన సాధించిన విజయాలు ఈసందర్భంగా బైడెన్ తన విడియోలో వివరించారు. రెండోసారి అధ్యక్షపదవికి ఎన్నిక కావడానికి జోబైడెన్‌కు డెమొక్రాట్లనుంచి ఎలాంటిపోటీలేదు. సులువుగానే ఆయన నామినేషన్‌కు ఆమోదం లభిస్తుందని డెమొక్రాట్ పాలకవర్గాలు చెపుతున్నాయి.



# మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి విరుద్ధం

## బాగల్‌కోట్‌లో కేంద్ర మంత్రి అమిత్‌షా

**బాగల్‌కోట్, ఏప్రిల్ 25:** కర్ణాటకలో వచ్చేనెల 10వ తేదీ జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అధికార బిజెపి ప్రచార హోరు ను పెంచింది. మతపరమైన రిజర్వేషన్లను బిజెపి ఎప్పటికీ ప్రోత్సహించదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడించారు. కర్ణాటకలో నాలుగుశాతం ముస్లిం రిజర్వేషన్ కోటానురద్దుచేసే నిర్ణయంపై కేంద్ర మంత్రి స్పందించారు. అయితే ఎన్నికలయ్యేంత వరకూ ఈ రద్దునిర్ణయం అమలు కాదని అటు కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నాలుగుశాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని ప్రకటించడంపై అమిత్‌షాస్పందిస్తూ ఇదంతా ఓటుబ్యాంకు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దిగజారుడు వైఖరిని అవలంభిస్తోందన్నారు. ఓటుబ్యాంకు రాజకీయాలకు విరుద్ధంగానే బిజెపి ప్రభుత్వం సర్వమత సమానత్వం కోరుతోందని, అందుకే కేవలం మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని వాటిని రద్దుచేసినట్లు షా వెల్లడించారు. బిజెపని ప్రభుత్వం ఎస్‌సి, ఎస్టీ, వొక్కలిగాలు, లింగాయత్‌లకు రిజర్వేషన్లను పెంచిన అంశాన్ని గుర్తుచేసారు. బసవరాజ్ బొమ్మై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ ఎస్‌సి రిజర్వేషన్‌ను 15నుంచి 17శాతంకు పెంచడంపై అంతర్గతంగా రిజర్వేషన్లు వివిధ ఎస్‌సికులాలకు ఆరుశాతం, ఎస్‌సి ఇతర వర్గాలకు 5.5శాతం, ఇతర ఎస్‌సిలకు 5.5శాతంగా ఉంటాయని అన్నారు. కర్ణాటక పిసిసి చీఫ్ ముస్లిం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామన్న వ్యాఖ్యలపై స్పందిస్తూ ఎవరి రిజర్వేషన్లలో కోత విధిస్తారో కూడా చెప్పాలని పట్టుబట్టారు. కర్ణాటకలో వొక్కలిగాలు, లింగాయత్‌లే రాజకీయంగా అత్యంత ప్రభావితం అయ్యే కులాలుగా చెపుతున్న సంగతి తెలిసిందే. ముస్లింరిజర్వేషన్లను రద్దుచేస్తామన్న బొమ్మై ప్రభుత్వ నిర్ణయంపై సుప్రీం కోర్టు తాజాగా ఈనెల 9వ తేదీ వరకూ రద్దునిర్ణయం అమలుచేయకూడదని ఆదేశాలు జారీచేయడంతో ఎన్నికలయ్యేంత వరకూ ఇపుడు రిజర్వేషన్ల అమలు కొనసాగుతుందని అమిత్‌షా చెప్పారు.



# రెజ్లర్ల పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం
## ఢిల్లీ ప్రభుత్వం, పోలీసులకు నోటీసులు జారీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** భారత రెజ్లింగ్ సమాఖ్య ఛీఫ్ బ్రిజ్‌భూషణ్‌పై కేసునమోదుచేయాలని, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు వచ్చిన అభియోగాలపై దాఖలయిన పిటిషన్‌ను సుప్రీం విచారణకు స్వీకరించింది. అంతేకాకుండా ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఏడుగురు మహిళా రెజ్లర్లు దాఖలు చేసిననిటిషన్‌ను విచారించిన సుప్రీం బెంచ్ చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై ఎందుకు కేసులునమోదు చేయాలేదని ప్రశ్నిస్తూ నోటీసులు జారీచేసింది. పిటిషనర్లు తమ అభ్యర్థనలో తీవ్రస్థాయి



ఆరోపణలుచేసారని, చీఫ్‌ఝస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతోకూడిన బెంచ్ ఆగ్రహం వ్యక్తంచేసింది. అంతేకాకుండా పిటిషనర్ల గుర్తింపును కూడా గోప్యంగా ఉంచాలని ఆదేశించింది. సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ పిటిషనర్ల తరపున వాదించారు. సింగ్ వారిపై కొనసాగిస్తున్న లైంగిక వేధింపులను అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఇప్పటివరకూ ఎఫ్‌ఐఆర్‌నమోదుచేయాలేదన్నారు. పోలీస్ అధికారులను కూడా ఈ కేసుకు సంబంధించి కేసులు ఎందుకు నమోదుచేయలేదో ప్రాసిక్యూట్‌చేయాలని సూచించారు. లైంగిక హింస వంటి ఆరోపణలపై ఇప్పటివరకూ ఎలాంటి ఎఫ్‌ఐఆర్‌లు దాఖలుచేయాలేదని సిబాల్ పేర్కొన్నారు. భారత్‌లోని ప్రముఖ రెజ్లర్లు వినేష్ ఫొగట్, బజ్రంగ్‌పూనియా, సాక్షి మాలిక్‌లు తమపై రెజ్లింగ్ సమాఖ్య చీఫ్, కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, తమపైనే కాకుండా ఇతర మహిళా ట్రైనీ అథ్లెట్లపైనా ఈ వేధింపులు కొనసాగిస్తున్నారని, లేనిపక్షంలో వారిని పోటీలకు అనర్హులుగాప్రకటిస్తున్నట్లు వారు ఆరోపణలుచేస్తున్నారు. దేశంలోని అత్యున్నతస్థాయిలో ఉన్న ఏడుగురు రెజ్లర్లు ఒలింపిక్ పతక విజేతలు మరిన్నిసార్లు ఛాంపియన్‌షిప్ సాధించినవారు, పతక విజేతలు వీరిలో ఉన్నారు. వారిలో ఒక మైనర్‌కూడా ఉన్నట్లు రెజ్లర్లు వెల్లడించారు.

# ప్రపంచదేశాల్లో 68.65కోట్లకు పెరిగిన కేసులు
## 68.60 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 25:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కరోనా ఉపవేరియంట్ ఒమిక్రాన్, బిఎక్స్ వేరియంట్లు ఇపుడు సర్వత్రా కలవరపెడుతున్నాయి. వీటికితోడు ఇన్‌ఫ్లుయేంజా కేసులుసైతం ఆందోళన కలిగిస్తున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచదేశాల్లో 68.65 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.60 లక్షలమందిచనిపోయారు. మరో 39,418 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.86 కోట్లమందికి వైరస్‌సోకి 20.49 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 24.44 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.906 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కరోనా సోకి వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6580 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా 26.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.63 కోట్లకపైగా నమోదుకాగా మరో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,629 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.03 కోట్లకుపైగా నమోదుకాగామరో 1.44 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,155 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,15,649 మందిపరిస్థితి మరింత కలవరం కలిగిస్తోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కేసులు నమోదుకాగా వారిలో 2,58,705 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,392 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.41 కోట్లకుపైగా కేసులునమోదుకాగా మరో 27,119 మందిచనిపోయారు.

# సూడాన్ భారతీయులతో జెడ్డాకు బయలుదేరిన ఐఎన్ఎస్ సుమేధ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** సూడాన్ అంతర్గతపోరులో నలిగిపోతున్న భారతీయులను స్వదేశానికి తరలించే ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఆపరేషన్ కావేరి పేరిట చేపట్టిన ఈ తరలింపులో మొట్టమొదటి నౌక భారత్‌కు బయలుదేరింది. ఐఎన్ఎస్ సుమేధ ఆపరేషన్ కావేరిలో భారతీయులను తరలించేందుకు ఏర్పాటుచేసారు. విదేశాంగ ప్రతినిధి అరిందమ్ బాగ్చి మాట్లాడుతూ 278 మందిని పోర్ట్‌సూడాన్‌నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డా నగరానికి తరలిస్తున్నట్లు వెల్లడించారు. మొదటి బ్యాచ్ భారతీయులను ఐఎన్ఎస్ సుమిధలో జెడ్డాకు చేర్చి అక్కడినుంచి భారత్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. రెండు రవాణా విమానాలను కూడా జెడ్డాలో సిద్ధంచేసింది. నావికాదళానికి చెందిన ఐఎన్ఎస్ సుమేధను పోర్ట్ సూడాన్‌వద్దకు తెచ్చి అక్కడినుంచి తక్షణ కార్యాచరణను అమలుచేస్తోంది. సూడాన్‌లో ఉన్న మూడువేల మంది భారతీయ పౌరులందరినీ భారత్‌కు సురక్షితంగా తీసుకువచ్చే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. సూడాన్ ఆర్మీ, పారామిలిటరీగ్రూప్‌లమధ్య ఆధిపత్య పోరు గడచిన 12 రోజులుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో 400 మందివరకూ చనిపోగా మూడు వేలకుపైగా తీవ్రగాయాలపాలయ్యారని ప్రభుత్వం ప్రకటించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 6,925, మృతులు 15
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,05,827

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6925 కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,05,827కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,11,078మంది కోలుకోగా 63,380మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,369 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో మరణాలరేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో పాజిటీవ్ 81,62,120గా ఉంది.



# తండ్రి కోరిక మేరకే వస్తున్నా: ప్రిన్స్ హ్యారీ!

**లండన్, ఏప్రిల్ 25:** రాజకుటుంబం గురించి ఇటీవల ప్రిన్స్ హ్యారీ వెల్లడించిన విషయాలు సంచలనాన్ని కలిగించాయి. అప్పటి నుంచి తన కుటుంబంతో సంబంధాలు బెడిసికొట్టాయి. ఈ క్రమంలో బ్రిటన్ రాజుగా చార్లెస్-3కి వచ్చే నెల 6న పట్టాభిషేకం జరగనుంది. దీనికి ఆయన చిన్నకుమారుడు హ్యారీ హాజరవుతున్నారు. రాచరిక విధులను వదులుకొని అమెరికాలో స్థిరపడిన ఆయనకు ఈ వేడుకలో తగిన ప్రాధాన్యం దక్కకపోవచ్చని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఆయన రాజకుటుంబానికి 10 వరుసల ఆవల కూర్చుంటారని తెలిసింది. తాజాగా యుకే ట్రిప్‌లో హ్యారీ తన కుటుంబంతో రాజీపడే అవకాశాలు ఉండకపోవచ్చని రాజకుటుంబ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. వారి మధ్య రాజీకి అవకాశాలు కనిపించదు.

# 4 రాష్ట్రాల్లోని 16 కేంద్రాల్లో ఎన్ఐఎ సోదాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:**దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాల్లో నిషేధిత విప్లవ సంస్థ పిఎఫ్ఐకు సంబంధించి ఎన్ఐఎ సోదాలు దాడులునిర్వహించింది. మొత్తం బీహార్‌లో 12 చోట్ల, యుపిలో రెండు, పంజాబ్‌లోని లూథియానా, గోవాల్లో చెరొక ప్రాంతంలో ఈ సోదాలు దాడులునిర్వహించింది. పాపులర్‌ఫ్రంట్ ఆఫ్ ఇండియా వివాదాస్పద కార్యాచరణపైనే ఇపుడు ఈసోదాలునిర్వహించింది. బీహార్‌లోని దర్భంగా ఉర్దూ మార్కెట్‌లో విస్తృత సోదాలునిర్వహించింది. మొత్తం 16 కేంద్రాలను ఎంపికచేసి ఆకస్మిక దాడులునిర్వహించినట్లు తేలింది. ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్, గోవాల్లో లభించిన కీలక ఆధారాలమేరకు ఈ సోదాలునిర్వహించినట్లుప్రకటించింది. ఎన్ఐఎకు చెందిన వివిధ రాష్ట్రాల బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి. హోంశాఖ ఇటీవలే పిఎఫ్ఐ సంస్థతోపాటు ఆసంస్థ ఉన్నతస్థాయి నాయకులను కూడా నిషేధించి వారిని జైలుకు పంపించినేపథ్యంలో ఉగ్రవాద మూలాలున్నఈ సంస్థ దేశంలో తన మూలాలను విస్తరిస్తున్నదన్న ఆరోపణలు, అభియోగాలపై ఎన్ఐఎకు కీలక సమాచారం అందడంతో విస్తృత స్థాయి సోదాలునిర్వహించింది. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున 2022 సెప్టెంబరులోనే పిఎఫ్ఐను కేంద్రం నిషేదించింది. మహారాష్ట్రలోని పూణెలో రెండంతస్తుల భవనాన్ని జప్తుచేసిన తర్వాత ఈ సోదాలు మరింతపెరిగాయి. ఎన్ఐఎ బ్లూబెల్స్ స్కూలుభవనంలోని నాలుగు, ఐదు అంతస్తులను జప్తుచేసింది. పిఎఫ్ఐ ఈ భవనంలో ఉగ్రవాద కార్యకలాపాలకు కార్యాచరణను సిద్ధంచేస్తున్నట్లు గుర్తించింది. అంతేకాకుండా పిఎఫ్ఐ అమాయక ముస్లిం యువకులను నియమించుకుని వారికి శిక్షణ ఇచ్చి ఉగ్రవాదంవైపు మళ్లిస్తోందన్న ఆరోపణలున్నాయి. సాయుధ, నారాయుధ శిక్షణ కార్యక్రమాల్లో వారికి తర్ఫీదునిస్తోంది. ఎవరైతే ఇస్లామిక్ పాలనను వ్యతిరేకిస్తారో వారందరినీ నిర్మూలించాలని, దాడులు చేయాలని,




దేశంలో 2047 నాటికి ఇస్లామిక్‌పాలనను తీసుకువచ్చే లక్ష్యంతో పనిచేస్తుందని ఎన్ఐఎ అభియోగాలున్నాయి. భారత్‌లో తాము యుద్ధంచేయడంద్వారా ఇస్లామిక్‌పాలనను ఏర్పాటుచేసేందుకు కుట్రలుచేస్తున్నారన్న అభియోగాలు ఎన్ఐఎ నమోదుచేసింది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కాదని ఇస్లామిక్ వ్యవస్థలతో దేశంలో పాలన తీసుకురావాలని పిఎఫ్ఐ లక్ష్యంగాపనిచేస్తున్నట్లు తేలింది.

# పాక్‌లో భారీ పేలుళ్లు, 17మంది మృతి

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 25:** వాయువ్య పాకిస్థాన్‌లోని స్వాత్ లోయలో ఉగ్రవాద నిరోధక దళ కార్యాలయంలో రెండు భారీ పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 17మంది చనిపోగా, దాదాపు 50మంది గాయపడ్డారు. మృతుల్లో 9మంది పోలీసులు, ఐదుగురు ఖైదీలు, ముగ్గురు పౌరులని అధికారులు తెలిపారు. పేలుడు ధాటికి భవనం మొత్తం కుప్పకూలిపోయింది. అయితే, ఈ ఘటనలో ఉగ్రవాదుల ప్రమేయం లేదని అధికారులు తెలిపారు.



తాము దాచిపెట్టిన పేలుడు పదార్థాలు విద్యుత్‌ఘాతానికి గురై ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. పేలుళ్లు జరిగిన భవనం అఫ్ఘాన్ సరిహద్దున ఉంది. అక్కడ పాకిస్థాన్‌కు చెందిన తాలిబన్ల కార్యకలాపాలు చురుగ్గా ఉంటాయి. తాలిబన్లు పలుమార్లు పోలీస్ అధికారులపై బాంబు దాడులు జరిపారు. పేలుళ్లను మొదట ఉగ్రదాడిగా భావించారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా తొలుత ఈ పేలుళ్లను ఆత్మాహుతి దాడిగా ప్రకటించారు. ఆ తర్వాత తప్పును సరిదిద్దుకొని మరో ట్వీట్ చేశారు.

# చరిత్ర సృష్టించడం కెసిఆర్‌కు కొత్తేమీ కాదు

**● అదానీ ఆదాయాన్ని మోడీ పెంచుతుంటే సిఎం రైతుల ఆదాయాన్ని పెంచుతున్నారు**
**● ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు**



ప్లీనరి, ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి/చిన్నకోడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** అసాధ్యాన్ని.. సుసాధ్యం చేసినప్పుడే చరిత్ర అంటారని.. సిఎం కెసిఆర్ ఎన్నో చరిత్రలు సృష్టించారని.. అయనకు చరిత్రలు సృష్టించడం కొత్తేమి కాదని, బిఆర్ఎస్ ఏర్పాటు చేసి మరో చరిత్ర సృష్టించ బోతున్నారని అర్థిక, అరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధిలోని పెద్దకోడూరు శివారులో రంగానాయకసాగర్ సమీపంలో మెట్టుబండల వద్ద మంళవారం ఏర్పాటు చేసిన సిద్దిపేట నియోజకవర్గ ప్లీనరీ, చిన్నకోడూరు మండల బిఅర్ఎస్ అత్మీయ సమ్మేళనంలో అయన పాల్గొని మాట్లాడారు. సిఎం కెసిఅర్ రైతు నాగలితో అకు పచ్చని చరిత్ర రాసిండని.. అదే కాళేశ్వరం ప్రాజెక్టుతోనే సాధ్యమైందన్నారు. సిఎం కెసిఅర్ 14 యేండ్లు కష్టపడి ఢిల్లీని కదిలించి తెలంగాణ సాధించారని అయన కృషితో నేడు తెలంగాణలో పచ్చని పొలాలు కనబడుతున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి ఎన్ని కుట్రలు చేసిన బిఅర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయ మన్నారు. సిఎం కెసిఅర్ రానే రాదన్న తెలంగాణ తెచ్చారు..కానే కాదన్న కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి చూపించారని పేర్కొన్నారు. సిఎం కెసిఅర్ చలువతో నాడు ఉద్యమంలో నేడు అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామన్నారు. ఒక నాడు మనుషులకే కాదు మూగ జీవాలకు సైతం గ్రాసం లేని పరిస్థితి అని..నేడు మన రాష్ట్రానికే కాదు దేశంలోని 10 రాష్ట్రాలకు అన్నం పెట్టే ధాన్యగారంగా మారిందన్నారు. తెలంగాణ అభివృద్ధి దేశానికే దిక్సూచిల మారిందన్నారు. బిజెపి నాయకులు ఢిల్లీలో అవార్డులు ఇస్తారు తెలంగాణ పథకాలను నకలు కొడుతారు గల్లీలో మాత్రం తిడుతారని మండిపడ్డారు. ప్రధాని మోడీ మన్ కీ బాత్‌లో తియ్యటి మాటలు చెబుతారు కానీ అందులో ఏమి ఉండదని..మన్ కీ బాత్ కాదు కిసాన్ బాత్ కావాలన్నారు. రైతుల కోసం ఏదైనా మంచి పని చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అదానీ ఆదాయాన్ని పెంచుతుంటే సిఎం కెసిఅర్ రైతుల ఆదాయాన్ని పెంచుతున్నారని తెలిపారు. అదానీ ఆదాయాన్ని పెంచే బిజెపి కావాలా..రైతుల ఆదాయాన్ని పెంచే బిఅర్ఎస్ కావాలో చర్చ పెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. కెసిఅర్ ఎవరికి అదరుడు.. బెదరడని, తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు పట్టుబట్టే నాయకుడన్నారు. నిజాలను ఎప్పుడు నిజంగానే ప్రచారం చేయాలని లేదంటే అబద్ధాలు రాజ్యం ఎలుతాయని దీంతో తీరని నష్టం జరుగుతుందని అంబేద్కర్ చెప్పారని గుర్తు చేశారు. తెలంగాణపై కెసిఅర్ ప్రేమ ఉంటుంది తప్ప మోడీ, రాహుల్‌కు ఉందన్నారు. రాష్ట్రంలో కెసిఅర్ అమలు చేసే పథకం అందని ఇళ్లు లేదన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, బిఅర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ తదితరులు మాట్లాడారు. కార్య క్రమంలో సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, చిన్న, సాయిరాం, ఉమేష్‌చంద్ర, మోహన్‌లాల్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీదేవి, దేవిప్రసాద్, కళా విఎస్.జనార్ధనమూర్తి తదితరులు

## భారతీయ జగద్గురువు ఆదిశంకరాచార్య

### అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి

**హైదరాబాద్(చిక్కడపల్లి), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** భారతీయ సనాతన ధర్మసారధి ఆది శంకరాచార్య అని, ఆయన వేద భాష్యాలు పరమ ప్రామాణీకమని అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి అన్నారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో శతాబ్ధి పూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా తత్వవేత్త జగద్గురువు ఆది శంకరాచార్య జయంతి కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శ్రీదేవి మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాలినడక పర్యటించి శంకరాష్టకం, కనకధారస్తోత్రం వంటి పలు దేవతల ప్రార్ధనా శ్లోకాలను తన 12 యేళ్ల వయస్సులోనే అందించిన ఆది గురువు అని ఆమె వివరించారు. తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ గుండవరపు దేవీప్రసాద్ మాట్లాడుతూ సర్వజీవులలోనూ ఆత్మ ఒక్కటే అని భేదాలు లేవన్న ఆదిశంకరుని మార్గం అనుసరణీయమని అన్నారు. కళా విఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ ఆదిశంకరాచార్య దేశంలో నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలు సనాతన ధర్మపరిరక్షణకు స్థాపించారని, ఆ పిఠంలో ఒక్కటైన శృంగేరి పీఠాధిపతి నియంత్రణలో ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయానికి తాను ధర్మాధి కారిగా కావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ మెజీషియన్ చొక్కాపు వెంకటరమణ, కుప్ప శర్మ తదితరులు పాల్గొన్నారు.





మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

## ఉద్యోగ హక్కు చట్టంచేసి రాజ్యాంగ బద్ధం చేయాలి: ప్రొ. హరగోపాల్

**హైదరాబాద్(చిక్కడపల్లి), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న తరుణంలో ఉద్యోగ హక్కు చట్టం చేసి దాన్ని రాజ్యాంగ బద్ధం చేయాలని పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశం స్థాయికి భారతదేశం అందుకోబోతున్నది ఎంత నిజమో ప్రపంచంలో అత్యధిక నిరుద్యోగులున్న దేశం అనేది కూడా అంతే నిజమని అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఉద్యోగ హక్కు చట్టం చేసి రాజ్యాంగ బద్ధం చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం వేదిక ఉమ్మడి రాష్ట్రాల జిల్లా కన్వీనర్ రాఘవాచారి అధ్యక్షతన జరిగింది.

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యల నివారణకు ప్రభుత్వాలు, విధానకర్తలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత యుపిఏ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను గాలికి వదిలేసిందని, అయితే మేము అధికారంలోకి వస్తే దేశంలో సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలిస్తామని ప్రకటించిన ఎన్‌డిఏ పాలకులు పట్టించుకోవడం మానివేశారని విమర్శించారు. తనకు తాను ఉద్యమ పార్టీకిగా ప్రకటించుకున్న బిఆర్ఎస్ పార్టీ కూడా ఇంటికో ఉద్యోగం అని ప్రకటించి యువతరానికి ఎన్నో ఆశలు కల్పించిందని,అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచిందని అన్నారు. దేశంలో ప్రస్తుతం అమలవుతునన విధానాలు ఉద్యోగ కల్పనకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా సరళీకరణ ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల వల్ల కార్పొరేట్ శక్తులకు బలవుతున్నారనే విషయాన్ని ఆలోచించడం లేదన్నారు. తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ సహజ హక్కును, రాజ్యాంగ గ్యారెంటీ చేసిన హక్కులను సైతం దెబ్బతీస్తు మనుషులకు కేవలం బాధ్యతలే ఉంటాయనే విధంగా పాలకపక్షాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.

యువత అంఏ పనిగంటలు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటివి ఆలోచించకుండా ప్రైవేట్ రంగానికి రెక్కలు ముక్కలు చేసుకునే దృష్టికి వచ్చారని అన్నారు. ప్రైవేట్ రంగంవైపు మొగ్గుచూపుతున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌విధానాలనుముందుకు తీసుకువచ్చారని విమర్శించారు. కార్యక్రమంలో మానవహక్కులవేదిక కోఆర్డినేటర్ ఎస్.జీవన్‌కుమార్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నేత శ్రీనివాస్, ప్రొఫెసర్ పద్మజాషా, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, కేఎంపిఎస్ రాష్ట్ర నేత బండారి లక్ష్మయ్య, ప్రొఫెసర్ డి.నర్సింహారెడ్డి, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి, ఐఎఫ్‌టియు నేత ఎస్ఎల్.పద్మ, కెఎస్.ప్రదీప్, వేదిక నేతలు టిబి.స్వామి, తిమ్మప్ప, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిమలు, తాయెత్తులను నమ్ముకున్న హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావును బాధ్యతల నుండి తప్పించాలి

### చీఫ్ సెక్రటరీకి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టే వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై నమ్మకం లేక, తాయెత్తులు, మహిమలను నమ్ముకునే గడాల శ్రీనివాసరావు హెల్త్ డైరక్టర్ పదవికి అనర్హుడని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అభ్యంతరం వ్యక్తం చేసింది. డైరక్టర్ పదవి నుండి శ్రీనివాసరావును తప్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మంగళవారం ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి లేఖ రాశారు. శ్రీనివాసరావు పదే పదే తప్పుడు ప్రకటనలతో డైరక్టర్ హోదాను దిగజారుస్తున్నారన్నారు. గత కొన్ని నెలలుగా హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు విచిత్రమైన ప్రకటనలు, వేషధారణలతో తన పదవిని, అలాగే ప్రభుత్వ కార్యక్రమాలను కించపరిచేలా ప్రకనటలు చేసి రాష్ట్ర సర్కార్‌కు చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. క్రిస్టమస్ రోజున ప్రభుత్వం ఇచ్చే టీకాల వల్ల కాకుండా ప్రభువు దయతో కరోనా తగ్గిందని వ్యాఖ్యానించారని చెప్పారు. ప్రభుత్వాలు పెద్ద ఎత్తున చేపట్టిన టీకా కార్యక్రమంపై ప్రజల్లో చులకన భావం కలిగేటట్లు మాట్లాడారన్నారు. అలాగే ఫిబ్రవరి 12న చిన్నప్పటి నుండి తాన పెరుగుదల అంతా నక్సల్స్ అడుగు జాడల్లో జరిగిందని, తుపాకీ పట్టుకునే వాడినని, దారి తప్పి స్టెతస్కోపు పట్టుకున్నానని చెప్పడం విచిత్రంగా ఉందని తెలిపారు. ఈ నెల 17వ ఇఫ్తార్ విందులో మాట్లాడుతూ తాయెత్తు కట్టించుకోవడం వల్ల తనకు తగిలిన గాయాలు తగ్గాయని, దాని మహిమతోనే ఈ రోజు ఈ డైరెక్టర్ స్థాయిలో ఉన్నానని చెప్పడం విడ్డూరంగా ఉందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలపై నమ్మకంలేని, తాయెత్తులను నమ్ముకున్న శ్రీనివాసరావు డైరెక్టర్‌ను పదవి నుండి తొలగించి ఆరోగ్య కార్యక్రమాలపై నమ్మకం ఉన్న వ్యక్తిని నియమించాలని ఆ లేఖలో సీఎస్‌ను కోరారు.

## సంక్షేమ పథకాలతో ప్రజల నమ్మకాన్ని చూరగొన్న సర్కారు

### కుల, మతాలను విడగొట్టడమే బిజెపి పని : మంత్రి తలసాని





బిఆర్ఎస్ ఆవిర్భావ సమేళ్ళనంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్ (గోషామహల్), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిషోర్‌వ్యాస్ బిలాల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆవిర్భావ, సమ్మేళనం ఎగ్జిబిషన్ మైదానంలో అంగరంగ వైభవంగా కొనసాగింది. ముందుగా పార్టీ జెండాను సభా ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగసభను ఉద్దేశించి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గులాబి పార్టీ ప్రజలకు నమ్మకాన్ని కలిగించింది. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. గోషామహల్‌లో బిజెపి గెలిచిన తరువాత ఎమ్మెల్యే రాజాసింగ్ మాత్రం గోషామహల్‌ను గాలికి వదిలారన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికి వచ్చిన గెలిపించాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు.అమిత్‌షాకు కులాలను, మతాలను విడగొట్టడం వారి ఎజెండా అని అన్నారు. గోషామహల్‌లో కాంగ్రెస్ పార్టీ చచ్చిపోయిందన్నారు. గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిషోర్‌వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో బేగంబజార్‌లో ఎంతోమంది సంతోషంగా వ్యాపారాలు చేసుకుంటున్నట్లు తెలిపారు. పోలీసు వ్యవస్థ ప్రతిష్టంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.ఉత్తరభారతీయులు బిఆర్ఎస్‌కు అండగా ఉంటారన్నారు. మాజీ ఇన్‌చార్జి ప్రేమ్‌సింగ్ రాథోడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధిష్టానం మేరకు అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఉద్యమ నేత, ఆర్వీమహేందర్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జెండాను గోషామహల్ ఎగురవేయాల్సిన అసన్నమైందన్నారు.ప్రజలకు అనేక సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల వద్దకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గడ్డం శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూమతం పేరిట వచ్చే పార్టీలకు ప్రజలు తగ్గిన రీతిలో గుణపాఠం చెప్పాలన్నారు.ఈసమావేశంలోమాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్త,బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్,పూజావ్యాస్,ముత్యాల గోవింద్‌రాజ్, జి.యాదగిరి, క్రాంతి, ఎస్.ధన్‌రాజ్ మాదిగ, జి.నంద్‌కుమార్,కె.శ్రీనివాస్‌గౌడ్, మనోహర్‌గైక్వాడ్, పప్పు, ప్రదీప్, శంకర్, ఎ.ఆర్.వినోద్,శీలంసర వ్రసతి వందలాదిమంది బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై బండరాళ్లతో కొట్టి యువకుడి దారుణహత్య

### యువతికి అసభ్యకర మెసేజ్‌లు చేశాడని కుటుంబసభ్యుల ఆగ్రహం



ముష్క మహేష్ (ఫైల్)

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో దారుణం చోటు చేసు కుంది. ప్రేమ పేరుతో వేధిస్తున్నా డంటూ యువతి కుటుంబ సభ్యులు నడిరోడ్డుపై ముష్క మహేష్(25) అనే యువకుడిని బండరాళ్లతో మోది హతమార్చారు. అందరూ చూస్తుండగానే చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇందారం గ్రామానికి చెందిన ముష్క మహేష్ అదే గ్రామానికి చెందిన మహిళ ఇద్దరూ ప్రేమించుకున్నారు. వీరి ప్రేమ ఇంట్లో అంగీకరించక యువతికి గత సంవత్సరం వేరే వ్యక్తితో వివాహం జరిపించారు. ఐతే యువతిని మరిచిపోలేని మహేష్ యువతితో ప్రేమలో ఉన్న సమయంలో తీసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వేశాడు. యువతి భర్తకు సైతం పంపాడు. ఈ చర్యపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మహేష్ జైలుకు సైతం వెళ్లివచ్చాడు. ఇదిలా ఉండగా యువతిని పెళ్లి చేసుకున్న వ్యక్తి అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో యువతి కుటుంబ సభ్యులు మహేష్‌పై కక్ష పెంచుకున్నారు. తమ కూతురు జీవితం బుగ్గిపాలు చేశాడని రగిలిపోతున్న యువతి కుటుంబ సభ్యులు మహేష్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మంగళవారం ఉదయం బైక్‌పై వెళ్తున్న మహేష్‌ను అడ్డుకున్నారు. అదుపుతప్పి కిందపడిపోగానే కాళ్లు చేతులు కట్టేసి అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై బండరాయితో కొట్టి చంపేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో జైపూర్ ఏసిపి నరేందర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ త్వరలో ఈ సంఘటన వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఎంతటి వారైన కఠినంగా శిక్షిస్తామని ఆయన పేర్కొన్నారు.



కాంట్రాక్ట్ లెక్చరర్ల నేతలు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## అతిథి అధ్యాపకుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి అతిథి అధ్యాపకుల వినతి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆరు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని,ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి,వేతనాలు చెల్లించేలా కృషి చేయాలని జిల్లా ప్రభుత్వ కళాశాలల అతిథి అధ్యాపకుల పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కోరారు.ఈ మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని అతిథి అధ్యాపకులు కలిసి వినతిపత్రం సమర్పించగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.అతిథి అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి,సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కళాశాల విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్‌తో జీవన్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. వేతన బకాయిలు చెల్లింపు జాప్యంతో అతిథి అధ్యాపకులు పడుతున్న కష్టాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా విద్యార్థులకు బోధన సేవలు అందిస్తున్నా, వేతనాల చెల్లింపులో నిర్లక్ష్యం తగదన్నారు. ఆరునెలల వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో అతిథి అధ్యాపకులు దుర్భర జీవితం గడుపుతున్నా రన్నారు.బోధన వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న అతిథి అధ్యాపకులకు నెలల తరబడి వేతనాలు విడుదల చేయకపోతే బతికేదెలా అని ప్రశ్నించారు.అతిథి అధ్యాపకులకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.వినతిపత్రం సమర్పించిన వారిలో జగిత్యాల జిల్లా అతిథిఅధ్యాపకుల సంఘం నాయకులు ఇ.రమేష్, ఎం.ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## గుర్తింపు లేకున్నా అడ్మిషన్లు తీసుకొని పరీక్షలను నిర్వహిస్తున్న గురునానక్ యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి**

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రైవేటు యూనివర్సిటీ గుర్తింపు రాకున్నప్పటికీ అడ్మిషన్లు తీసుకొని పరీక్షలను నిర్వహిస్తున్న గురునానక్ ప్రైవేటు యూని వర్సిటీపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. ప్రైవేటు యూనివరిసటీ అనుమతులు ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాకుండా ప్రైవే టు వర్సిటీల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ.. అడ్మిషన్లు చేస్తున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు విమర్శించారు. ప్రైవేటు యూనివర్సిటీల బిల్లు ఆమోదం కాకుండా శ్రీనిధి, గురునానక్ ప్రైవేటు యూనివర్సిటీలు పరీక్షల షెడ్యూల్‌ను ఇచ్చాయన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా అందమైన బ్రోచర్లు వేస్తూ ముందస్తుగానే అడ్మిషన్లు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అనుమతి లేకున్నా అడ్మిషన్లు తీసుకుని లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న శ్రీనిధి, గురునానక్ యూనివర్సిటీలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆయా యూనివర్సిటీలపై చర్యలు తీసుకోకపోతే.. తమ సంఘం అధ్వర్యంలో భారీ ఆందోళనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

**నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్**

ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మోడల్ ఎంసెట్ పరీక్షను నేడు(బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూర్తి, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు తెలిపారు. విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య పర్యవేక్షణలో తాము మోడల్ ఎంసెట్‌ను గత 18 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బుధవారం నిర్వహించే మోడల్ ఎంసెట్ పరీక్షకు సంబంధించిన పేపర్ ఇనాగరేషన్‌ను మధ్యాహ్నం 2.30 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి చేస్తారని తెలిపారు.

## అకాల వర్షాలతో 6.25 లక్షల ఎకరాలకు నష్టం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** అకాల వర్షాలు, వడగండ్ల వానలు కారణంగా తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ 6.25 లక్షల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లినట్లు అంచనా. ఈ సీజనులో మూడు పర్యాయాలు ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు కురవడంతో దెబ్బమీద దెబ్బ తగిలి అన్నదాతల పరిస్థితి దయనీయంగా తయరైంది. గత నెల 18, 19 తేదీల్లోను, తదుపరి 16 రోజుల వ్యవధిలో మరోసారి, తాజాగా మూడు రోజులుగా అకాల వర్షాలు, వడగండ్ల వానలు పడ్డాయి. దీంతో నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, మెదక్ తదితర జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. ప్రధానంగా వరి చేలు నేలవాలగా, నూర్చిన ధాన్యం, కల్లాల్లో నీటి పాయింది. అలాగే మిర్చి, మొక్కజొన్న, మామిడి, కూరగాయలు, పత్తి, మినుము పంటలు దెబ్బతిన్నాయి. పంటలు దెబ్బతినడంతో కౌలు రైతుల పరిస్థితి మరింత దిగజారింది.

## పాలీసెట్ దరఖాస్తుకు గడువు పెంపు

### అపరాధ రుసుంతో మే 14 వరకు అవకాశం

### మే 17న పరీక్ష : సాంకేతిక విద్యామండలి కార్యదర్శి

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే పాలీసెట్-2023కి దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచారు. అయితే ఈ గడువు అపరాధ రుసుంతో పెంచారు. గతంలో ఈ నెల 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిన సాంకేతిక విద్యా మండలి.. ఇప్పుడు అపరాధ రుసుంతో మే 14 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 100 అపరాధ రుసుంతో మంగళవారం గడువు ముగిసిందని తెలిపారు. అయితే విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు అపరాధ రుసుం రూ. 200తో మే 14 వరకు అవకాశం కల్పించినట్టు ఆయన తెలిపారు. 10వ తరగతి పరీక్షలు రాసిన వారు, ఇప్పటికే ఎస్ఎస్‌సీ పాసైన వారు కూడా అర్హులని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1,06,561 మంది రిజిస్టర్ చేసుకోగా.. వారిలో 98,831 మంది ఫీజు చెల్లించి దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు శ్రీనాథ్ తెలిపారు. మే 17న పాలీసెట్-2023 పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్ష అనంతరం 10 రోజుల్లో ఫలితాలను వెల్లడించనున్నారు.

## కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజనీర్, జూనియర్ లైన్‌మెన్ పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించాలి

### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 30న ఒకేరోజు 4 పరీక్షలను నిర్వహించడం సరైంది కాదని.. పరీక్షల తేదిలను మార్చాలని అఃఖల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ నెల 30న ఒకే రోజు సివిల్ కానిస్టేబుల్, కమ్యూనికేషన్ కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజనీరింగ్(ఏఈ) జూనియర్ లైన్‌మెన్(జేఎల్ఎం) పరీక్షలను ఒకేసారి నిర్వహించడం సరైంది కాదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విమర్శించారు. నిరుద్యోగులుగా ఉన్న వారు 4 పరీక్షలు రాయడానికి అర్హత ఉన్న వారు ఒకేరోజు నిర్వహిం చడం వల్ల కేవలం ఒక్క పరీక్షకు మాత్రమే హాజరు కాగలుగుతాడని.. కాబట్టి 4 పరీక్షల తేదిలను మార్చి.. వేర్వేరు తేదిల్లో పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీ కోసం పరీక్షలను నిర్వహించే వివిధ బోర్డులు సమన్వయం లేకుండా అధికా రులు తమ ఇష్టానుసారం వ్యవహారిస్తూ పరీక్షలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. వివిధ బోర్డులు సమన్వయ లోపంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని.. వారికి అర్హత ఉండి కూడా ఒకే రోజు మూడు, నాలుగు పరీక్షలు ఉండటంతో ఒక పరీక్షకు హాజరై.. మిగిలిన వాటిని నష్టపోవల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి నిరుద్యోగులకు ఇబ్బంది లేకుండా .. అన్ని పరీక్షలకు నిరుద్యోగులు హాజరయ్యే అవకాశం కల్పిస్తూ పరీక్షల తేదిలను మార్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మే 31 నుంచి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ పరీక్షలు

### 2016 ముందు బ్యాచ్‌లకు అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ పరీక్షలను మే 31 నుంచి నిర్వహించనున్నారు. 2016.. అంతకంటే ముందు బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులకు డిగ్రీ పరీక్షలను నిర్వహించనున్నట్టు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి(సీవోఈ) డాక్టర్ పి వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి మూడో సంవత్సరం పరీక్షలను మే 31 నుంచి జూన్ 5వరకు.. ద్వితీయ సంవత్సరం పరీక్షలను జూన్ 7 నుంచి 14 వరకు.. మొదటి సంవత్సరం పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. పరీక్షలను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్షలకు హాజరు కావాలనకునే విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఫీజులను మే 10లోపు చెల్లించాలని ప్రకటనలో పేర్కొన్నారు. యూనివర్సిటీ పోర్టల్‌లో వర్సిటీ అధికారి వెబ్‌సైట్లఓ నమోదు చేసుకోవాలన్నారు. ఫీజును టీఎస్, ఏపీ లైన్‌లైన్ సెంటర్ల ద్వారా లేదా డెబిట్, క్రెడిట్ కార్డులతో మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని సూచించారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు వారి సంబంధిత అధ్యయన కేంద్రాల్లో లేదా విశ్వవిద్యాలయ కాల్ సెంటర్ నంబర్ 18005990101 లేదా హెల్ప్ డెస్క్ నంబర్ 7382929570 నంబర్లలో సంప్రదించాలని సీవోఈ వెంకటరమణ ప్రకటనలో స్పష్టం చేశారు.



# సొంత గ్రౌండ్‌లో మళ్లీ ఓటమి తప్పని 'సన్‌రైజర్స్'

## ఏడు పరుగుల తేడాతో గెలిచిన ఢిల్లీ కేపిటల్స్

**హైదరాబాద్, ఏప్రిల్ 24 :** ఐపిఎల్ 2023 సీజన్‌లో 34 వమ్యాచ్‌లో సన్‌రైజర్స్‌తో తలపడిన ఢిల్లీకేపిటల్స్ ఏడు పరుగుల తేడాతో విజయం సాధించింది. చివరివరకూ ఉత్కంఠగా సాగిన ఈమ్యాచ్‌లో సన్‌రైజర్స్ చివరివరకూ పోరాడి ఓడిందనే చెప్పాలి. తొలుత టాస్ గెలిచిన ఢిల్లీ కేపిటల్స్ మొదట బ్యాటింగ్‌చేసి తొమ్మిది వికెట్ల నష్టానికి 144 పరుగులుచేసింది. డేవిడ్ వార్నర్ 20 బంతుల్లో రెండుఫోర్లు ఒక సిక్స్ ఆసయంతో 21 పరుగులుచేసాడు. భువనేశ్వర్‌కుమార్ నాలుగు ఓవర్లువేసి కేవలం 11 పరుగులిచ్చాడు. అలాగే రెండు వికెట్లుకూడా భువనేశ్వర్‌కుమార్ పడగొట్టాడు. అలాగే సన్‌రైజర్స్ టీమ్‌లో వాషింగ్టన్‌సుందర్ సూపర్‌బౌలింగ్‌తోమెరిసాడు. గత ఆరుమ్యాచ్‌ల్లో ఒక్క వికెట్‌కూడా తీయలేని సుందర్ ఒకే ఓవర్‌లో మూడు వికెట్లుతీసి ఢిల్లీని తక్కువ స్కోరుకేపరిమితంచేయడంలో ముఖ్యపాత్రపోషించాడు. దాంతో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకేపిటల్స్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 144పరుగులుచేసింది. సన్‌రైజర్స్ బౌలింగ్‌లో వాషింగ్టన్‌సుందర్ 28 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసాడు. భువనేశ్వర్ రెండు వికెట్లుసాధించాడు. ఢిల్లీ టీమ్‌లో మనీశ్‌పాండే 27 బంతుల్లో 34పరుగులుచేసాడు. అక్షర్‌పటేల్ 34 బంతుల్లో 34పరుగులుచేసారు. ఇతరులెవ్వరూ కూడా రాణించలేకపోయారు. తొలి ఓవర్‌లో భువనేశ్వర్‌కుమార్ మూడో బంతికే ఫిల్‌సాల్ట్‌ను ఔట్‌చేసాడు. వన్‌డౌన్‌లో వచ్చిన మిచెల్‌మార్ష్, మార్కోజాన్సెన్ ఓవర్‌లో నాలుగుఫోర్లు బాదాడు. దాంతో ఆ ఓవర్‌లో ఏకంగా 19 పరుగులువచ్చాయి. అయితే బౌలింగ్‌కువచ్చిన నటరాజన్ మార్ష్‌ను ఔట్‌చేసి సన్‌రైజర్స్‌కుబ్రేక్ ఇచ్చాడు. మరో ఎండ్‌లో ఉన్న వార్నర్ మాత్రం వికెట్లు పడకుండా జాగ్రత్తపడ్డాడు. తొలి ఓవర్‌లో 13 పరుగులు ఇచ్చిన వాషింగ్టన్‌సుందర్ తన రెండో ఓవర్‌లో వార్నర్‌తోపాటు సర్ఫరాజ్‌ఖాన్, అమన్‌లను ఔట్‌చేసి టీమ్‌కు బ్రేక్ ఇచ్చాడు. ఈ దశలో 100 పరుగులు చేస్తుందా అనిపించింది. ఈదశలో అక్షర్‌పటేల్ మనీశ్‌పాండేలు ఆదుకున్నారు. ఇద్దరూ ఆరవ వికెట్‌కు 69 పరుగులు జోడించారు. బౌలింగ్‌కు వచ్చిన భువనేశ్వర్‌కుమార్ అక్షర్‌పటేల్‌ను ఔట్‌చేసాడు. కాసేపటికి సూపర్‌త్రోతో మనీశ్‌పాండేను రనౌట్‌చేసాడు. వాషింగ్టన్‌సుందర్ చివరిలో భారీ షాట్లు ఆడటంతో విఫలం అయిన ఢిల్లీకేపిటల్స్ ఐ 180 చేయాల్సిన పిచ్‌పై 144పరుగులకేపరిమితం అయింది.

# అకాల వర్షాలతో నష్టపోయిన పంట వివరాలను అందించాలి

## జిల్లా కలెక్టర్‌లతో సిఎస్ శాంతికుమారి విడియో కాన్ఫరెన్సు



**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో వివిధ జిల్లాల్లో జరిగిన పంట నష్టం వివరాలను మే 1వ తేదిలోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్‌లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్‌లతో విడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, విపత్తు నిర్వహణశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ హనుమంతరావుల ఈ కాన్ఫరెన్సులో పాల్గొన్నారు.

ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి జరిగిన పంట నష్టం వివరాలను సమర్పించాలన్నారు. గతంలో జరిగిన పంట నష్టానికి సంబంధించి పరిహారాన్ని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం నుంచి పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో మరికొన్ని రోజులు ఉరుములతో కూడిన వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున ధాన్యం సేకరణ కేంద్రాలలో ఉన్న వరి ధాన్యం తడవకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఎస్టీ ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలను

# చూస్తుంటే గర్వంగా ఉంది

## ● సిఎంఎస్‌టిఇఐ యూనిట్లు అందజేసిన మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** ఎస్టీ ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలను చూస్తుంటే గర్వంగా ఉందని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. వారి ఆత్మవిశ్వాసం,ధైర్యం చూస్తే అబ్బురమనిపిస్తున్న దని చెప్పారు. ఆర్థికంగా నిలదొక్కుకోవాలనుకునే గిరిజన ఉన్నత విద్యావంతులకు ముఖ్యమంత్రి గిరిజన ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్(సిఎంఎస్‌టీఈఐ) ఎంతగానో సహాయపడుతుందన్నారు. ఈ పథకంలో భాగంగా బంజరా భవన్‌లో సోమవారం 24 మంది ఔత్సాహితక పారిశ్రామిక వేత్తలకు మంత్రులు సత్యవతి రాథోడ్, మహమూద్ అలీతో కలిసి మంత్రి కెటిఆర్ సిఎంఎస్‌టీఈఐ యూనిట్లను పంపిణీ చేశారు.భారత దేశం నుంచి కూడా పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు,వ్యవస్థాపకులు రావాలని ఆకాక్షించారు. భారతదేశాన్ని మనమే ముక్కలుగా విభజించుకున్నామని.. కానీ కోవిడ్ సమయంలో యావత్ ప్రపంచం ఒక్కటైందని కెటిఆర్ గుర్తు చేశారు. సమాజాన్ని ఎన్ని ముక్కలుగా విభజించినా అందరం ఒక్కటే అనే మాట అప్పుడే అర్థమైందని చెప్పారు. కులం,మతం కేవలం మనం తయారు చేసుకున్నవే సిఎంఎస్‌టీఈఐపై ఉన్న పన్నును కూడా తొలగిస్తాం. కులమతాల భేదాన్ని వదిలేయాలి. చిత్తశుద్ధి ఉంటే ఎవరైనా ఏదైనా సాధించగలుగుతారు. ఇన్నోవేషనన, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంక్లూజీవ్ గ్రోత్(ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు,సమ్మిళిత వృద్ధి) ఈ మూడు భారత దేశాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అందించే అన్ని సదుపాయాలను వినియోగించుకోండి. ఎదురుదెబ్బ తగిలినా విడిచిపెట్టొద్దు, ధైర్యంగా పనిని కొనసాగిస్తూ ముందుకు సాగండి' అని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కెటిఆర్ పిలుపునిచ్చారు.

### కెసిఆర్ పాలన స్వర్ణ యుగం: సత్యవతి రాథోడ్

సిఎంఎస్‌టీఈఐ పథకం ద్వారా ఇప్పటి వరకు 50లక్షల మందికి పైగా గిరిజన ప్రజలకు ఆర్థిక సాయం అందించినట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన తెలంగాణ ప్రజలకు స్వర్ణయుగమని అన్నారు. గిరిజన ప్రజల కోసం కొన్ని హక్కులు ఉన్నాయని గుర్తు చేసిందే కెసిఆర్ అని ఆమె తెలిపారు. గిరిజనులకు పరిపాలన భవనాలు కూడా ఏర్పాట్లు చేసినట్లు గుర్తు చేశారు.

# టిఎస్‌పిఎస్సీ పరీక్షల రద్దు సబబే: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** టిఎస్‌పీఎస్సీ పరీక్షలు రద్దు,వాయిదా సబబేనని తెలంగాణ హైకోర్టు వ్యాఖ్యానించింది. ప్రశ్నపత్రాల లీకేజీ కేసు వ్యవహారంలో కాంగ్రెస్ నేత బల్మూరి వెంకట్ దాఖలు చేసిన పిటీషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. సిట్ దర్యాప్తు సరిగా జరగడం లేదని పిటీషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. 'సిట్ దర్యాప్తుపై రాజకీయ ఒత్తిడి, మంత్రి కెటిఆర్ జోక్యం ఉంది. మంత్రి చెప్పినట్లే సిట్ దర్యాప్తు చేస్తోంది. లీకేజీలో ఇద్దరికే ప్రమేయం ఉందని కెటిఆర్ ముందే చెప్పారు. ఐటీ అంశాలపై దర్యాప్తునకు సిట్‌లో సాంకేతిక నిపుణులు లేరు' అని కోర్టుకు తెలిపారు. విచారణలో భాగంగా ఇప్పటి వరకు సిట్ 40 మంది సాక్షులను ప్రశ్నించిందని ప్రభుత్వం తరఫున హైకోర్టుకు ఏజీ తెలిపారు. 12 కంప్యూటర్లను సిట్ సీజ్ చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ధర్మాసనం స్పందిస్తూ సిట్‌లో ఐటీ నిపుణులు ఉన్నారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఐటీ అంశాల దర్యాప్తునకు మళ్లీ ఔట్ సోర్సింగ్‌కు వెళ్తారా? అని వ్యాఖ్యానించింది.

# ఘట్కేసర్‌లో గ్రా. 950 గంజాయి స్వాధీనం

## గ్రామస్తుల అప్పగింత.. నిందితుడు రిమాండ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** గుట్టుచప్పుడు కాకుండా గుట్టగోడ పక్కన గంజాయి నిల్వ ఉంచి విక్రయాలు జరుపుతున్న ఒనిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు ఘట్‌కేసర్ సీఐ వి.అశోక్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ కేపీఆర్‌ఐటీ కళాశాల ఎదురుగా ఒగదిలో అద్దెకు ఉంటున్న పెయింటర్ చంగం చంద్రశేఖర్‌రెడ్డి (28) సమీపంలోని కళాశాల పక్కన ఉన్న మైసమ్మ, ఎల్లమ్మ దేవాలయాల పక్కన మైసమ్మగుట్ట, వెంచర్ గోడ లోపల గంజాయిని నిల్వ ఉంచి కావాల్సిన వారికి సరఫరా చేస్తున్నాడు. ఆదివారం ఉదయం అమ్మవారి దేవాలయానికి వచ్చిన గ్రామస్తులకు చంద్రశేఖర్ గుట్ట గోడ లోపలికి తరచుగా వచ్చి చూస్తుండటం పోన్‌లో ఇతరులతో మాట్లాడుతుండటంతో అనుమానం వచ్చింది. దీంతో గ్రామస్తులు ఘట్‌కేసర్ ఎస్ఐ శివకృష్ణకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ సిబ్బందితో చేరుకొని గోడ లోపల ఉన్న గంజాయి కవర్‌ను స్వాధీనం చేసుకొని వెళ్లాడు. గంజాయి నిల్వఉంచిన వ్యక్తులు రాగానే ఎస్ఐ సూచన మేరకు ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు శంకర్‌గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాజుగౌడ్‌లు చంద్రశేఖర్‌రెడ్డితో పాటు మరొక వ్యక్తిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. నిందితుడు చంద్రశేఖర్‌రెడ్డిని అరెస్ట్‌చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

# 29 నుంచి మే 20 వరకు 17 చోట్ల టిడిపి సభలు

## షెడ్యూల్ ఖరారు చేసిన టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా... పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా టిడిపి ప్రత్యేక సభలు నిర్వహించేందుకు తెలంగాణ టిడిపి పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సోమవారం సాయంత్రం షెడ్యూల్ ఖరారు చేశారు. ఈనెల 29 నుంచి మే 20 వరకు తెలంగాణలో 17 పార్లమెంట్ నియోజకవర్గాల చోట్ల నిర్వహించనున్నారు. సాధారణంగా మే మాసంలో మినీ మహానాడు సభలను అసెంబ్లీ,జిల్లాల వారీగా టిడిపి శ్రేణులు నిర్వహించుకోవడం ఆనవాయితీగా జరుగుతోంది. అయితే ఈసారి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక సభలను నిర్వహించి ఆయన ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలుగుదేశం అధినాయకత్వం నిర్ణయించింది. ఈ మేరకు జాతీయ నాయకత్వం నుంచి అందిన మార్గదర్శకాల మేరకు సభా నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యనేతలు,ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల నేతలతో కాసాని పలుమార్లు చర్చించారు.

# మహారాష్ట్రలో పిడుగుపాటుకు ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతి

**గడ్చిరోలి, ఏప్రిల్ 24:** మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో సోమవారం సాయంత్రం విషాద సంఘటన జరిగింది. తమ బంధువుల ఇంట్లో ఓ ఫంక్షన్‌కు వెళ్లి వస్తున్న దంపతులు తమ ఇద్దరు కుమార్తెలతోసహా పిడుగుపాటుకు గురై చనిపోయారు. సర్వాడీ అనే గ్రామంలో జరిగిన ఫంక్షన్‌కు హాజరై మోటార్‌బైక్‌పై వస్తున్న దంపతులు తులసిఫాటలోని కుర్ఖేడా..దేశాయిగంజ్ రోడ్డు వద్దకు చేరుకునేసరికి ఉరుములతో కూడిన భారీ వర్షం ప్రారంభమైంది. దాంతో, బైక్‌ను పక్కన నిలిపేసి పిల్లలతోసహా ఓ చెట్టు కింద చేరారు. కొద్దిసేపటికే చెట్టుమీద పిడుగు పడటంతో ఇద్దరు చిన్నారులుసహా నలుగురూ చనిపోయారు.

# తెలంగాణ ప్రజలకు అమిత్‌షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** తెలంగాణ ప్రజలకు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. చేవెళ్ల సభ సాక్షిగా అమిత్ షా అసత్యాలు చెప్పారని విమర్శించారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో బిఆర్‌ఎస్ నేతలు రాజారాం యాదవ్, గొట్టి ముక్కుల వెంకటేశ్వర్‌రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సహా నేతలు కేంద్ర ప్రభుత్వానికి,కేంద్ర నాయకత్వానికి అందిస్తున్న సహకారంతోనే వారు తెలంగాణ ప్రజలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ పార్టీలు రాజకీయంగా ఇతర పార్టీలపై చేసిన విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, బాధ్యతగల హోదాలో ఉన్న నాయకుడు మాట్లాడే ముందు ఇతరులు రాసిచ్చిన ప్రసంగాన్ని చదివే క్రమంలో ఒకసారి అవి నిజమా? కదా? అని సరిపోల్చుకోవాలని హితవు పలికారు. కులాలు,మతాల మధ్య చిచ్చుపెటిన రాజకీయ పబ్బం గడపడమే బిజెపి సిద్దాంతామని ప్రపంచ మంతా తెలుసునన్నారు.

# జైలుకు షర్మిల

≫ వాదనలు వినిపిస్తూ..శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు 24 గంటలూ పనిచేస్తారని..అలాంటి వారిపై చేయి చేసుకోవడం వల్ల సమాజానికి తప్పుడు సందేశం వెళ్తుందని అన్నారు. షర్మిల తన కారు డ్రైవర్‌ను వేగంగా పోనివ్వాలని చెప్పారని, ఈ క్రమంలో ఓ పోలీసు కానిస్టేబుల్‌కు కాలికి గాయాలయ్యాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మరో మహిళా కానిస్టేబుల్‌తోపాటు ఎస్సైపైనా షర్మిల చేయి చేసుకున్నారని కోర్టుకు వివరించారు. షర్మిల తరపు న్యాయవాది కూడా వాదనలు వినిపించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా షర్మిలను అడ్డుకున్నారని అన్నారు. హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ షర్మిలను పోలీసులు బయటికి అనుమతించడంలేదని, పోలీసులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని కోర్టుకు తెలిపారు. ఓ ఎస్సై తనను చేతితో తాకే ప్రయత్నం చేశారని షర్మిల కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. చాలా మంది పోలీసులు తనను అడ్డుకొని చేయి విరిచే ప్రయత్నం చేశారు.నన్ను కొట్టారు. ఈ క్రమంలో నేను వాళ్లను తోసేశాను అని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం షర్మిలకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌ను విధించింది.

కాగా, సోమవారం సిట్ అధికారులకు మెమొరాండం ఇచ్చేందుకు లోటస్‌పాండ్‌లోని పార్టీ కార్యాలయం నుంచి షర్మిల బయలుదేరుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని చెప్పగా వారిని లెక్క చేయకుండా కారులో వెళ్లిపోతున్నారు.దీంతో పోలీసులు కారుకు అడ్డుగా నిలపడంతో షర్మిల కాలినడకన బయలుదేరగా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరుకు నిరసనగా షర్మిల రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తాను ఎలాంటి ధర్నాకు, నిరసనకు వెళ్లడం లేదని, మెమోరండం ఇచ్చి వస్తానని పోలీసులకు చెప్పినా వినిపించుకోలేదని మండిపడ్డారు. ఒకపార్టీ అధ్యక్షురాలి పట్ల పోలీసుల తీరు సరిగ్గా లేదని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను అడ్డుకునేందుకు పురుష కానిస్టేబుళ్లు ముందుకు రావడంతో మహిళా కానిస్టేబుళ్లు లేరా అంటూ అసహనం వ్యక్తం చేశారు. నడుచుకుంటూ వెళ్తున్న ఆమెను మహిళా పోలీసులు అడ్డుకోవడంతో వారిని తోసేసే ప్రయత్నం చేశారు. అంతేకాక కారులోకి ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా ఎస్ఐ రవీందర్‌తోపాటు అక్కడే ఉన్న కానిస్టేబుల్‌పై చేయి చేసుకున్నారు. ఆపై ఆమె అక్కడే నిరసనకు దిగింది. ఈ సందర్భంలోనే 'పోలీసులకు ఏం పనిలేదా..పని లేకపోతే వెళ్లి గాడిదలు కాసుకోండి'.. అని కౌంటర్ చేశారు. దీనికి బదులుగా పోలీసులు 'మేము అదే పనే చేస్తున్నాం'అని సమాధానం ఇచ్చారు. కాసేపటి తరువాత షర్మిలను పోలీసులు అరెస్టు చేశారు.విధి నిర్వాహణలో ఉన్న పోలీసులపై చేయిచేసుకున్నారనే ఆరోపణలపై అరెస్టు చేసి జూబ్లీహిల్స్ పోలీసులకు తరలించారు.దీంతో విషయం తెలిసిన వైఎస్ విజయమ్మ..కూతురు షర్మిలను పరామర్శించేందుకు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ వచ్చారు. విజయమ్మను పోలీసులు అడ్డుకోవడంతో విజయమ్మ అసహనం వ్యక్తం చేశారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఓ మహిళా కానిస్టేబుల్‌పై విజయమ్మ చేయి చేసుకున్నారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు విషయంలో పోలీసులు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. అరెస్టయిన షర్మిలను ఆమె భర్త బ్రదర్ అనీల్‌కుమార్ పోలీస్ స్టేషన్‌లో పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయమ్మను అనుమతించకుండా అడ్డుకున్న పోలీసులు బ్రదర్ అనీల్‌ను మాత్రం షర్మిలను కలిసేందుకు అనుమతించారు.



**నేను కొట్టలేదు: విజయమ్మ**

పోలీసులపై కోపం ..కొట్టాలనే ఉద్దేశం తమకు లేదని వైఎస్ విజయమ్మ స్పష్టం చేశారు."పోలీసులు మీద మీద పడుతుంటే ఆవేశం రాదా..నేను కొట్టాలనుకుంటే కొట్టగలను..నేను కొట్టలేదు" అని అన్నారు. నియంత, అసమర్థ పాలనను ప్రశ్నిస్తున్నారని..ప్రశ్నించే గొంతును నొక్కేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించినందుకు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీ తరపున ఏ కార్యక్రమం నిర్వహిస్తున్నా పోలీసులు షర్మిలను అడ్డుకుంటున్నారని ఇది పద్ధతికాదంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈరోజు కూడా ఆమెను అడ్డుకున్నందుకు షర్మిల ఆవేశంలో ఇలా చేసి ఉండవచ్చునని పేర్కొన్నారు. షర్మిలను కలుసుకునేందుకు పోలీసు స్టేషన్ వద్దకు వెళ్లిన తనపై కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఆమె ఆరోపించారు.

**సెల్ఫ్ డిఫెన్స్ నా బాధ్యత : షర్మిల**

సిట్ కార్యాలయానికి తాను ఒక్కదాన్నే వెళ్లాలని అనుకున్నానని వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల వెల్లడించారు. "టిఎస్‌పిఎస్‌సి దర్యాప్తు అధికారికి వినతిపత్రం ఇవ్వడం తన బాధ్యతగా భావించి సిట్ ఆఫీసుకు బయలు దేరాను. అందుకు ఎవరి అనుమతి అక్కర్లేదు. నేను ధర్నాకు పోలేదు ముట్టడికి పిలుపు ఇవ్వలేదు. నన్ను బయటి పోనివ్వకుండా పోలీసులు ఎందుకు అడ్డుకుంటారు ? నేను ఏమైనా నేరస్తురాలినా? హంతకురాలినా? నాకు వ్యక్తిగత స్వేచ్ఛలేదా? నా ఇంటి చుట్టూ వందలాది మంది పోలీసులతో పహారా ఎందుకు? పోలీసులు నాపై దురుసు ప్రవర్తనకి దిగారు. నా దారిన నేను వెళ్తుంటే అడ్డుపడ్డారు. నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. నా మీద పడితే నేను భరించాలా? నా రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవడం నా బాధ్యత..ఒక మహిళను పురుష పోలీసులు ఎలా అడ్డుకుంటారు?"'అని ప్రశ్నించారు.

**ముగ్గురిపై కేసు నమోదు ..**

షర్మిల వెళ్తుండగా ఎస్ఐతోపాటు పలువురు కానిస్టేబుళ్లు కారు ముందుకు నిల్చొని అడ్డుకున్నారు. ఈ సందర్భంలో కానిస్టేబుల్ కాలికి గాయమైంది. అలాగే పోలీసు అధికారిపై చేయిచేసుకోవడంతో పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఏ1గా వైఎస్ షర్మిల, ఏ2గా కారు డ్రైవర్ బాలు, ఏ3గా మరో డ్రైవర్ జాకబ్‌లపై కేసు నమోదు చేశారు. షర్మిల కారు డ్రైవర్ బాలును అరెస్ట్ చేయగా మరో డ్రైవర్ జాకబ్ పారారీలో ఉన్నట్లు తెలిపారు.

# పంజాగుట్ట, ఎస్ఆర్‌నగర్ దోపిడీలపై వీడిన మిస్టరీ

## ముగ్గురు పాత నేరగాళ్ల అరెస్టు.. రూ. కోటి ఐదు లక్షల విలువైన నగలు స్వాధీనం



పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్‌లలో దోపిడీలకు పాల్పడిన నేరగాళ్ల నుంచి జప్తు చేసిన నగలను మీడియాకు చూపుతున్న కొత్వాల్ ఆనంద్.

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** నగరంలోని పంజాగుట్ట, సంజీవరెడ్డి నగర్ పరిధుల్లో జరిగిన రెండు దోపిడీలపై మిస్టరీ వీడింది. ఈ నేరాలకు పాల్పడింది పాత నేరగాళ్లేనని తేలింది. ఇందులో పంజాగుట్ట ఘటనలో అనేక నేరాలకు పాల్పడిన నేరగాడు వుండగా సంజీవరెడ్డి నగర్ పరిధిలో ఇంట్లో ప నిమనిషిగా వున్న మహిళ తన సహచరిగా వున్న మరో నేరగత్తెతో కలిసి దోపిడి చేసినట్లు తేలింది. ఈ సందర్భంగా ముగ్గురు నేరగాళ్లు పట్టుబడగా కోటీ ఐదు లక్షల రూపాయల విలువచేసే మొత్తం చోరీ సొత్తును జప్తు చేశారు. ఈ నేరగాళ్ల పట్టివేతలో సిసి కెమెరాలు కీలక భూమిక వహించడం విశేషం. దీని కి సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ ఆనంద్ సోమవారం మీడియాకు వెల్లడించారు. మొదటి ఘటన ఈ నెల 17వ తేదీన పంజాగుట్టలోని శ్రీనగర్ కాలనీలో జరిగింది. సునీత పంపన అనే మహిళ తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లగా అదేరోజు రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళాలు పగులగొట్టి ఇంట్లోని విలువైన 45 లక్షల రూపాయల విలువైన బంగారు నగలను దోచుకున్నారు దీనిపై బాధితురాలు ఈ నెల 19వ తేదీన ఫిర్యాదు చే యగా దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి నేరం జరిగినట్లుగా నిర్ధారించారు. అనంతరం శ్రీనగర్ కాలనీ నుంచి చుట్టుప క్కన గల అన్నిచోట్ల గల వందకు పైగా సిసి కెమెరాలను గమనించగా కొంత సమాచారం లభించింది. దీని ఆధారంగా ఈ నేరం చేసింది మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు చెందిన మహమ్మద్ ఇబ్రహీం సిద్దిఖీ అలియాస్ సిద్దిఖీ అలియాస్ కమల్ తివారి (61)గా తేలింది. ఇతగాడు హైదరాబాద్ మహా నగరంలో అనేకచోట్ల 96 నేరాలకు పాల్పడి రెండుసార్లు పిడి అమలుకు గురై చర్లపల్లి జైల్లో నిర్బంధంలో వున్నాడు. గత ఏడాది అక్టోబర్ ఎనిమిదవ తేదీన ఇతను పిడి గడువు ముగియడంతో జైలు నుంచి బయటకు వచ్చాడు. అనంతరం తిరిగి నేరాలు చేయసాగాడు. గత ఫిబ్రవరి నెలలో ఎస్ఆర్ నగర్‌లో చోరీకి పా ల్పడి నగలను కాజేసి. వాటిని బీదర్‌లో అమ్మాడు. అనంతరం ఈ నెల 17వ తేదీన శ్రీనగర్ కాలనీలో సునీత ఇంట్లో భారీ చోరీకి పాల్పడ్డాడు. దీని తరు వాత చోరీ సొత్తులో కొంత భాగం విక్రయించగా మిగతా సొత్తును విక్రయించేందుకు అమీర్‌పేట్‌కు ఆదివారం రాత్రి రాగా దీనిపై పక్కా సమాచారం అం దుకున్న పంజాగుట్ట పోలీసులు నిందితుడిని పట్టుకుని మొత్తం చోరీ సొత్తును జప్తు చేశారు.

కాగా రెండవ ఘటన ఈ నెల నాలుగవ తేదీన ఎస్ఆర్ నగర్‌లో జరిగింది. స్థానిక శాంతినగర్‌లో నివసించే రాం నారాయణ్ అనే వ్యాపాఇర ఇంట్లో మహాదేవి రాజేష్ కలాల్ (36) అనే మహిళ పనిచేస్తోంది. అంతకు మూడు రోజుల ముందే ఈ మహిళ పనిమనిషిగా చేరింది. అయితే ఉదయం 11 గం టల సమయంలో రాం నారాయణ్ బయటకు వెళ్లగా ఇంట్లో ఒంటరిగా వున్న వృద్ధులైన తల్లిదండ్రుల కళ్లలో కారం చల్లిన కలాల్ వారు ఆందోళనలో వు ండగా ఇంట్లోని 120 తులాల బంగారు నగలను దోచుకుని నిమిషాల వ్యవధిలో పారిపోయింది. ఈ క్రమంలో కలాల్‌కు ఆమె సహచరి పూజా సురేష్ సాగత్ (30) అనే మరో మహిళ సహకరించింది. వీరిద్దరు ముంబాయికి చెందిన వారు. పాత నేరగాళ్లు కూడా. ఇళ్లలో పనిమనుషులుగా చేరి, అదనుచూ సి నేరాలకు పాల్పడుతూ అందినంత దోచుకోవడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. ఈ క్రమంలోనే వీరు ఎస్ఆర్ నగర్‌లో దోపిడికి పాల్పడ్డారు. వీరిపై ముం బాయి, బెంగళూరులోనూ కేసులున్నాయి. కాగా ఈ నేరానికి పాల్పడిన తరువాత ఇద్దరు నేరగాళ్లు సికింద్రాబాద్‌కు వెళ్లి అక్కడి నుంచి రైల్లో ముంబాయికి పారిపోయారు. అయితే వీరి గురించి సమాచారం సేకరించిన పోలీసులు ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోనే వీరిని పట్టుకుని మొత్తం 120 తులాల బం గారు నగలను జప్తు చేశారు. రెండు ఘటనల్లోనూ నేరగాళ్లను పట్టివేతలో సిసి కెమెరాలు కీలకంగా వ్యవహరించాయి. రెండు ఘటనల్లో స్వల్ప వ్యవధిలో నేరగాళ్లను పట్టుకున్న పశ్చిమ మండల పోలీసులను కమిషనర్ అభినందించారు. ఈ సమావేశంలో పశ్చిమ మండల డిసిపి జోయల్ డేవిస్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ మాటలన్నీ కోటలే

## వారంలో ఇస్తానన్న నష్టపరిహారం ఏది?

## సమగ్ర పంటల బీమా ఏమైంది?: కరీంనగర్ ఎంపి బండి సంజయ్



**చొప్పదండి ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి కె. చంద్రశేఖర్‌రావు మాటలన్నీ కోటలే అని ఏ ఒక్క రైతును ఆదుకున్న పాపన పోలేదని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలో కురిసిన వడగండ్లకు నష్టపోయిన రైతులను చాకుంట కొలిమికుంట గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో కలిసి రైతులతో మాట్లాడారు. ఏ రైతును కదిలించిన కన్నీళ్లే వస్తున్నాయని ఆవేదన చెందారు. ఎనిమిది సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. నిర్ణీత సమయాలలో కోనుగోలు కేంద్రాలను ప్రారంబిస్తే రైతులకు నష్టం జరిగేది కాదని అన్నారు. కేంద్రం విపత్తుల క్రింద తెలంగాణకు కేటాయించిన మూడు వేల కోట్ల రూపాయాలు ఏమైనాయని ప్రశ్నించారు. సమగ్ర పంటల బీమా విధానం ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. నీ కొడుకు, నీబిడ్డ సంపదనలో ఒక శాతం ఖర్చు పెట్టిన రైతులకుసహాయం అందేది కదా అన్నారు. పంజాబ్ రైతులకు ఇచ్చిన చెక్కులు చెల్లలేదని అన్నారు. తెలంగాణ రైతుల వద్ద కూడా అన్ని కోతలే కోస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తక్షణమే పంట నష్టపరిహారం క్రింద రైతులకు ఎకరానికి ఇరువై వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వడగండ్ల వానతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులను వెన్నుతట్టి మనోధైర్యాన్ని కల్పించారు. అప్పు చేసి ఎకరానికి మూప్పై వేలు పెట్టుబడి పెడితే తీరా పంట చేతికి వచ్చే సమయంలో దాన్యమంతా నేలపాలుఅయిందని అన్నారు. కెసిఆర్ ఎవరి మాట వినే పరిస్థితిలో లేడని ఎద్దు ఎడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డ దాఖలలు లేవని అన్నారు. ప్రకృతి వైపరిత్యాల కోసం కేంద్రం రాష్ట్రానికి మూడువేల కోట్ల రూపాయలు ఇచ్చిందని ఆడబ్బులు ఏమి చేసారో వివరాలు చెప్పే దమ్ము కెసిఆర్‌కు ఉందా అని అన్నారు. తక్షణమే నష్టపరిహారం అందించకుంటే బిజెపి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, పార్టీ జిల్లా అద్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్‌బోయినిపలి ప్రవీణ్ కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉ పాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, మండల శాఖ అద్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి, భైరగోని కిట్టు గౌడ్, పలువురు బిజేపి నాయకులు రైతులు పాల్గోన్నారు.

# ముంబైలో 'మ్యూజిక్ స్కూల్' ట్రైలర్

మ్యూజిక్ ఆఫ్ మ్యూజికల్ జర్నీగా ఫన్ డ్రామా, ఎంటర్‌టైన్‌మెంట్ అంశాలతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే చిత్రంగా మ్యూజిక్ స్కూల్ రూపొందుతోంది. ముంబైలో విజయ్ దేవరకొండ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు.. దర్శక,నిర్మాత పాపారావు బియ్యాల, శ్రియాశరణ్, శర్మన్ జోషి, గ్రేసీ స్వీమి, ఓజు బారువా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ట్రైలర్‌ను విజయ్ దేవరకొండ డిజిటల్‌గా ఆవిష్కరించారు. ట్రైలర్ చూసిన ప్రతి ఒక్కరూ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇళయరాజా సంగీతం అందించారు.. ఆసక్తికలిగించేడ్రామా, నవ్వించే సన్నివేశాలు,, వినోదాన్ని పంచే దృశ్యాలతో ట్రైలర్ ఆకట్టుకుంటోంది.. ఈచిత్రంలో శ్రియాశరణ్,శర్మోన్ జోషి,



సంగీత, నృత్య టీచర్లుగా నటించారు.. గ్రేసీ గోస్వామి ఓజు బారువాతో పాటు మరికొంతమందికి ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్ పూరుతో ఓ మ్యూజికల్ ప్లేని ఏర్పాటు చేస్తారు. సమాజం, టీచర్లు, తల్లిదండ్రులు పిల్లలపై పెంచుతున్న ఒత్తిడి నుంచి కాస్త రిలీఫ్ ఇవ్వటం కోసం మ్యూజిక్, డాన్స్ టీచర్లు చేసిన ప్రయత్నం మెప్పిస్తోంది.. శ్రియాశరణ్, ప్రకాష్‌రాజ్ కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రాన్ని యామిని ఫిల్మ్స్ నిర్మిస్తోంది.. హిందీ, తెలుగులో తెరకెక్కించారు. తమిళంలోకి అనువదించారు.. మే12న పివిఆర్ ద్వారా హిందీలో విడుదల చేస్తున్నారు. తెలుగులో దిల్‌రాజుఈచిత్రాన్ని విడుదలచేస్తున్నారు.


**అఖిల్ అక్కినేని, సురేందర్‌రెడ్డి కాంబినేషన్‌లో రాబోతున్నయాక్షన్ ఎంటర్‌టైనర్ ఏజెంట్.. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సురేందర్2 సినిమా పతాకాలపై సుంకర రామబ్రహ్మం నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన బాలీవుడ్ స్టార్ డినో మోరియా మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే..**

## ఏజెంట్ లార్జ్ యాక్షన్ మూవీ

ఇందులోనే నేను రా ఏజెంట్ పాత్ర పోషించాను.. అయితే వ్యవస్థలోతనకు జరిగిన ద్రోహం కారణంగా వ్యవస్థకు ఎదురుతిరిగి, వ్యవస్థపై పగ తీర్చుకునే పాత్ర ఇది.. తను ప్రత్యేక శిక్షణ తీసుకున్న పవర్ ఫుల్ ఏజెంట్.. కానీ తనకు జరిగిన ద్రోహం కారణగా ఈవిల్‌గా మారిపోతాడు.. తనలో చాలా మా ్యడ్‌నెస్ ఉంటుంది.. సురేందర్‌రెడ్డి గారు ఈ పాత్రను చాలా అద్భుతంగా డిజైన్ చేశారు. నా పాత్రలో చాలా ఎమోషన్ డ్రామా ఉంటుంది. ఈ కథ విన్నపుడే చాలా బాగా నచ్చింది.. తెలుగులోకి ఇదేబెస్ట్ స్క్రిప్టు అని నిర్ణయించుకున్నాను. కథ చాలా ఆసక్తికరంగా ఉంటుంది.ఇది ముగ్గురు ఏజెంట్స్ కథ. ఇందులో నేను విలన్‌గా మారటానికి కూడ ఒక కారణం ఉంది.. కథలో చాలా ప్రాధాన్యత ఉన్న పాత్ర.. మమ్ముట్టి గారితోపని చేయటం చాలా గొప్పగా అన్పించింది.. ఆయన్ని సెట్స్‌లో అలా చూస్తూ ఉంటాను. ఇందులో ఆయనకు ఎదురుతిరిగే పాత్ర చేశాను.. అది పెద్ద సవాల్‌గా అన్పించింది.. నా బెస్ట్ ఇవ్వటానికి



ప్రయత్నిం చాను..ఆయన అప్పటికీ ఇప్పటికీ ఏం మారలేదు.. ఆయన్ని మొదటి సారి బండాఫెస్ట్‌లో కలిసినపుడు దుల్కర్ కంటే యంగ్‌గా కన్పించారు.. ఇదే విషయం ఆయనకు చెబితే నవ్వేశారు. నా వరకూ ఆయన నా టీజర్ నేను.. ఆయన స్టూడెంట్‌ని. ఈచిత్రంలోగాడ్ పాత్ర కోసం కొన్ని మ్యాడ్ క్యారెక్టర్స్‌ను చూశాను.. హలీవుడ్ సినిమాలు చూశాను.. అలాగే విక్రమ్ లో రోలెక్స్ పాత్రను పరిశీలించాను..నా పాత్రలో కూడ మ్యాడ్‌నెస్ ఉంటుంది. నేను ఎంత హోమ్‌వర్క్‌చేసినా సురేందర్‌రెడ్డిగారు ఇంకాఎక్కువ కావాలి అని అడిగేవారు.. ఇందులో ప్రతిదీ లౌడ్ లార్జ్ ఎక్స యిటింగ్‌గా ఉంటుంది..అఖిల్ గురించి చెప్పాలంటే రామ్‌చరణ్ నా ఫ్రెండ్... ఆయన ద్వారా అఖిల్‌ను ఒకసారికలిశాను.. ఇప్పటికీ ఆయన చాలా లిటిల్ బాయ్‌గా కన్పించారు. కానీ ఏజెంట్ సెట్‌లోఅఖిల్‌ని చూసి ఆశ్చర్యపోయా... చాలా అద్భుతంగా కన్పించాడు..చాలా హార్డ్‌వర్క్‌చేశాడు.. తనలుక్ మొత్తం మార్చేశాడు. తన డెడికేషన్‌కి హ్యాటా ్సఫ్. కాగా ఈచిత్రం షూటింగ్‌లో ఉన్నపుడే నాకు బిగ్గెస్ట్ కాంప్లిమెంట్ మమ్ముట్టి గారి నుంచి వచ్చింది. డైరెక్టర్ కట్ చెప్పిన తర్వాత మమ్ముట్టి గారు నన్నుచూసి ఫెంటాస్టిక్ చాలా అదు ్భతంగా చేశావు. అన్నారు.. ఆ మాటలను ఎవరైనా రికార్డుచేసిఉంటే బావుండేదనిపించింది.. ఇదిలైఫ్‌టైమ్ మెమరీ.






**మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ భారీస్థాయిలోనిర్మిస్తునానరు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్ననేపథ్యంలోహీరోయిన్ డింపుల్ హయతితో ఇంటర్వ్యూ విశేషాలు.**

## అందరినీ అలరించే 'రామబాణం'



**రామబాణం.. ప్రాజెక్టులోకిఎలా వచ్చారు?**

కిలాడీ సినిమాచేస్తున్నపుడే ఈచిత్రానికి సైన్ చేశాను.. కిలాడీలోచాలా గ్లామరస్‌గా కన్పించాను. ఈసినిమా చూసిన తర్వాత దర్శకుడు శ్రీవాస్‌గారు ఎందుకో భైరవిలా అన్పించటం లేదనే సంకోచం వ్యక్తం చేశారు.. రెండుసార్లు స్క్రీన్ టెస్టు చేసినతర్వాత ఇందులో భైరవి పాత్రకు సరిపోతాననే నమ్మకం కుదిరిన తర్వాతే ఎంపిక చేశారు.

**మీ నిజ జీవితానికి, ఈ పాత్రకు డిఫరెన్స్ ఏంటి?**

ఇందులో అర్బన్ అమ్మాయిగా కన్పిస్తా.. నా పాత్ర పేరు భైరవి.. తను వ్లాగర్. నిజజీవితంలో అయితే నేను సోషల్‌మీడియాకి దూరంగా ఉంటాను.. కాబట్టి ఈ పాత్ర నాకు కొత్తగానే అన్పించింది.. రీల్స్, వ్లాగ్స్ చేయటంలో ఫన్ జనరేట్ అయ్యింది. ఇందులో చాలా మంది సీనియర్ ఆరిస్టులు ఉన్నారు. వారందరితో కలిసి వ్లాగ్ చేయాలి.. ఇది చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది.. రామబాణం అందరినీ అలరించే ఎంటర్‌టైనర్.

**గోపీచంద్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**

గోపీచందగారు చాలా తక్కువగా మాట్లాడతారు.. పొద్దున్న హాయ్ అంటే సాయంత్రం బాయ్..దట్సా ల్..నేనుకూడ తక్కువగానేమాట్లాడతాను.. ఆయన చాలా ఫోకస్డ్‌గా ఉంటారు. సీన్ సరిగ్గా రాకపోతే ఆయన కళ్లలోకే అర్థమైపోతుంది.. చాలా కంపోజ్డ్‌గా మాట్లాడతారు.. గోపీచంద్‌గారు జెంటిల్‌మెన్. చాలా సపోర్ట్‌చేశారు..ఆయనతో పనిచేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్.

**క్లాసికల్ డాన్స్ నేర్చుకున్నారా?**

ప్రత్యేకంగా అరంగేట్రం అంటూఏమీ చేయలేదు.. ఆడుతూ పాడుతూ నేర్చుకున్నాను.. గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడ ఫ్లోలోనే వచ్చింది. కూచిపూడిలోకొన్ని ప్రోగ్రామ్స్ చేసేవాళ్లం.. ఒకపుడు ప్రతి ఏడాది వేలాది మంది డ్యాన్స రలతో సిలికానాంధ్ర ప్రోగ్రాం నిర్వహించేది.. అందులో నాకు గిన్నిస్ వరల్డ్ రికార్డు వచ్చింది..

**అర్బన్ గర్ల్ పాత్ర చేస్తున్నారు కదా.. ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?**

ఒక నటిగా అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంటుంది.. నటిగా గద్దలకొండ గణేష్ సాంగ్, ఇందులో ఐఫోన్ సాంగ్ ఒకటే.. నటిగా సరిగ్గా చేశానోలేదో చూసుకుంటాను.. అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది.

**పరిశ్రమలో తెలుగు అమ్మాయిని ట్రీట్ చేసే విధానం ఎలా ఉంది?**

రెండో సినిమాగా రామబాణం చేస్తున్నాను.. పరిస్థితులు మారాయి.. సినిమా మారింది.. శ్రీలీల తెలుగు అమ్మాయి.. మరోనలుగురు తెలుగమ్మాయిలు హీరోయిన్లుగా వచ్చినపుడు సెలబ్రేట్ చేసుకోవచ్చు.. ఏదేమైనా ఇపుడు పరిస్థితిలో మార్పు వచ్చింది..

**కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టులు?**

తెలుగు, తమిళ్‌లో రెండు పెద్ద సినిమాలు చేస్తున్నాను. త్వరలోనే అనౌన్స్ చేస్తారు.

# 'మంగళవారం'లో పాయల్ రాజ్‌పుత్

అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న సినిమా మంగళవారం.. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో రూపొందుతున్న చిత్రమిది. ముద్ర మీడియా వర్క్స్ బ్యానర్‌పై స్వాతి గునుపాటి, సురేష్ వర్మ ఎం., ఎ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై అజయ్ భూపతి సంయుక్తంగా నిర్మిస్తునానరు.. పాయల్ రాజ్‌పుత్ ప్రధానపాత్రలో నటిస్తున్నట్టు మంగళవారం తెలిపారు. ఈ సినిమా లో ఆమెఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఆర్ఎక్స్ 100 మూవీతో అజయ్‌భూపతి దర్శకుడిగా పరిచయం అయ్యారు. నాయికగా తెలుగులో పాయల్ రాజ్‌పుత్ తొలి చిత్రమిది.. తెలుగు తెరకు ఆమెను కథానాయికగా పరిచయం చేశారు. ఈసినిమా తర్వాత అజయ్‌భూపతి, పాయల్ కలయికలో వస్తున్న చిత్రమిది.. మంగళవారం సినిమాలో శైలజ పాత్రలో పాయల్ కన్పించనున్నారు. ఈలుక్ చూస్తే పాయల్ కళ్లల్లో కన్నీటి పొర కనబడుతోంది.. ఆమె వేలిపై సీతాకోక చిలుక ఉంది.జడలో మల్లెపూలున్నాయి. అయితే ఒంటి మీద నూలుపోగు కూడ లేదు.. వెనుక నుంచి ఫొటోతీశారు.. ఇదొక ఎమోషనల్ అండ్ బోల్డ్ లుక్ అని చెప్పొచ్చు.. దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో 1990 దశకంలో సాగే కథతో తీస్తున్న చిత్రమన్నారు. మన నేటివిటీకి కూడిన డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ రా అండ్ రస్టిక్‌గా ఉంటుంది.. థియేటర్ల నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడ ప్రేక్షకులకు గుర్తుఉండేలా పాయల్ క్యారెక్టరైజేషన్ ఉం టుంది. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జాన్ సినిమా అన్నారు. సినిమాలో 30 పాత్రలు ఉంటాయని, ప్రతి పాత్రకు కథలో ప్రాముఖ్యంఉంటుందన్నారు.. నిర్మాతలు స్వాతి గునుపాటి, సురేష్ వర్మ.ఎం తదితరులు మాట్లాడారు. వచ్చేనెటలో ఆఖరి షెడ్యూల్ ప్లాన్‌చేస్తున్నామన్నారు.. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు.



# జిమ్‌లో స్టార్‌కపుల్ స్టెప్పులు

స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, ఆయన భార్య బాలీవుడ్ స్టార్ భామ అనుష్క శర్మ వీడియోలు, ఫొటోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవ్వటం తెలిసిందే.. తాజాగా ఐపిఎల్ మ్యాచ్ సందర్భంగా క్యాచ్ అందుకుని స్టాండ్స్‌లో ఉన్న భార్య అనుష్కకి ఫ్లయింగ్ కిస్ ఇచ్చిన సంగతి తెలిసిందే.. కాగా అనుష్క శర్మ మరో వీడియోను షేర్‌చేసి అందరి దృష్టిని ఆకర్షించారు.. జిమ్‌లో వర్కవుట్ చేస్తున్న సమయంలో ఒక పంజాబీ పాటను ఎంపికచేసుకున్న కోహ్లీ, అనుష్క శర్మ స్టెప్పులు వేశారు.. జిమ్‌లో వీరి డాన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.. అను ష్క ఈ వీడియోను షేర్‌చేసిందో లేదో కొన్ని గంటల్లోనే లక్షల్లో లైక్స్ , షేర్స్ దక్కాయి.. వీరిద్దరూ స్టైలిష్ అండ్ క్రేజీ కపుల్ అన్నట్టుగా కన్పించటంతో పాటు ఆకట్టుకునేలా డ్యాన్స్ చేశారు.

# 'రాణిగారి గదిలో దెయ్యం' ట్రైలర్

రోషన్, సాక్షి, స్రవంతి పూజా డే కీలకపాత్రధారులుగా రూపొందుతున్న రాణిగారి గదిలోదెయ్యం.. అబిద్ దర్శకత్వంలో మౌంట్ ఎవరెస్ట్ పిక్చర్స్ పతాకంపై పివి సత్యనారాయణ నిర్మించారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలోప్రేక్షకుల ముందుకు రానుంది.. ఇటీవల హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, ఆర్‌కెగౌడ్



ఈచిత్రం ట్రైలర్ విడుదల చేశారు.. సినిమా విజయవంతం కావాలని అభిలషించారు..ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, హారర్ కంటెంట్ చిత్రాలకు ఎపుడూ ఆదరణ ఉంటుందన్నారు. ఈచిత్రం సక్సెస్ కావాలని అన్నారు. నిర్మాత సత్యనారాయణ మాట్లాడుతూ, మా బ్యానర్‌లోవస్తున్న ఐదో సినిమా అన్నారు. హారర్‌కాన్సెప్ట్‌తో వినోదాత్మకంగా సాగే చిత్రమన్నారు. త్వరలో విడుదల చేస్తామన్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, నన్ను నమ్మి నిర్మాత అవకాశంఇచ్చారని, హారర్ కథతో చక్కని సినిమా తీశామన్నారు. షేర్ చక్కటి సంగీతం అందించారని అన్నారు.సిరాజ్ మాట్లాడుతూ, తెలుగు ఇండస్ట్రీలో దర్శకుడగా, సంగీత దర్శకుడిగా, డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్నానని, నా మొదటిసినిమా నుంచిప్రసన్నకుమార్ సపోర్ట్‌చేస్తున్నారనితెలిపారు.

**సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటించిన మిస్టికల్ థ్రిల్లర్ విరూపాక్ష...సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటించింది. కార్తీక్ దండు దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాణసంస్థ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పైబాపినీడు సమర్పణలో బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మించారు.. సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించారు. ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది.. ఈసందర్భంగా దర్శకుడు కార్తీక్ దండు మీడియాతో మాట్లాడారు..**



## చాలా పెద్ద సక్సెస్ వచ్చింది

**ఈ సినిమా థాట్ మైండ్‌లోకి ఎలా వచ్చింది?**

సినిమాలో దెయ్యం ఉండదు. అలా ఉన్నట్టు అన్పిస్తుంది.. నేను ఈ జోనర్‌కి చిన్నప్పటి నుంచి పెద్ద ఫ్యాన్.. ఈ జోనర్‌లోఈ మధ్య కాలంలో హారర్ కామెడీలు వస్తున్నాయే తప్ప, స్ట్రిక్ట్ హారర్ మూవీస్ రావటం లేదని అన్పించింది.. అందుకే తీద్దామనిపించి తీశా... 2016, 17లో ఓ పేపర్‌లో ఆర్టికల్ చదివా.. గుజరాత్‌లో ఓ మహిళ చేతబడి చేస్తుందన్న అనుమానంతో ఓ చెట్టుకు కట్టేసి రాళ్లతో కొట్టి చంపుతారు.. అపుడు నాకు అన్పించింది.. ఈ కథ రాద్దామని,, నిజంగా ఆమెకు చేతబడి వచ్చి ఉంటే వారందరూ చచ్చిపోయేవారేమో అన్పించింది.

**సుకుమార్ ఈసినిమా చూసి ఏమన్నారు?**

సుకుమార్‌గారు నిన్న నైట్ కాల్ చేశారు.. ఆయన చాలా హ్యాపీగా ఉన్నారు. చాలా ప్రౌడ్‌గా ఉన్నారు.

**సాయిధరమ్‌తేజ్‌ని ఎంపిక చేసుకోవటానికి కారణం?**

సుకుమార్‌గారి దగ్గరకు వెళ్లటానికి ముందు చాలా చిన్న స్పాన్‌లో అనుకున్నాను.. కానీ ఆయన కథ విన్న తర్వాత సాయితేజ్, ప్రసాద్‌గారిని ఆయన డిసైడ్ చేశారు. అక్కడి నుంచి అందరం కలెక్టివ్ డిసిషన్ తీసుకున్నాం.. నాడ్రాఫ్ట్ అయ్యాక సుకుమార్‌గారి దగ్గరకు వెళ్లా, 6,7 వెర్షన్లు స్క్రీన్‌ప్లేకి చేశాం. కథ మారలేదు.. కానీ ట్రీట్‌మెంట్ మారుతూ ఉండేది.. అన్ని వెర్షన్లు రాసి బెస్ట్ చూజ్ కోరుకున్నాం..

**నందిని కేరెక్టర్ సంయుక్తమీనన్‌ని సెలక్ట్ చేసిందెవరు?**

సంయుక్తని నేనే సెలక్ట్ చేశా.. తెలుగుకి ఒకట్రెండు సినిమాల అనుభవం ఉన్న అమ్మాయి అయితే బావుంటుందని అనుకున్నాం..సంయుక్త ఈ క్యారెక్టర్‌ను బాగా చేస్తారని అనుకున్నాం.. రవిని మా ఏడీ సజెస్ట్ చేశాడు.. ఆడిషన్‌లోరవి చాలా బాగా చేశాడు.. వెంటనే ఓకే చేశాం..

**మీ కథలో సుకుమార్ చేసిన చేంజెస్ ఏంటి?**

క్లైమాక్స్లఓ ఆడియెన్స్ థ్రిల్ అయిన విషయాలు సుకుమార్‌గారుచేసిన మారు ్పలే. హారర్ అంటే దెయ్యాలే కాదు మనకు వెన్నులో చలి పుట్టించేంది హారరే.. ఆడియెన్స్‌కి కొత్తగాచూపించాలనే ఉద్దేశ్యంతో ఈ సినిమాలో మర్డర్లు కొత్తగా డిజైన్ చేశాం.

**సాయి నుంచి యాక్టింగ్ రాబట్టుకోవటం ఎలా అన్పించింది?**

ముందు మూడు రోజులుషెడ్యూల్ వేసుకున్నాం.. అప్పుడు కాస్త వీక్‌గా ఉన్నారు. చాలా సన్నగా అయ్యారు. 3 రోజులు ఆయన చాలా ఇబ ్బంది పడ్డారు.. రషెస్ చూసుకున్నారు. సెకండ్ షెడ్యూల్‌కి ఇంకా 10 రోజులుంటుంది కదా.. అని స్పీచ్ థెరపీ, డ్యాన్స్ క్లాసులు అన్నీ చేసుకుని వచ్చారు. సెకండ్ షెడ్యూల్‌లోఅంటే. నాలుగోరోజు షూటింగ్‌కు చాలా నార్మల్‌గా వచ్చారు..

**ఇతర భాషల్లో ఏమైనా రిలీజ్ చేస్తున్నారా?**

కాంతార ఫార్మాట్‌ని ఫాలో అవుతాం.. ఇక్కడ మౌత్ టాక్‌స్ప్రెడ్ అయ్యాక,,, మిగిలిన భాషల్లో రిలీజ్ చేస్తాం.. రెండువారాల తర్వాత రిలీజ్ చేస్తే ఇంకా రీచ్ ఎక్కువగా ఉంటుంది.. తెలుగు వెర్షన్ షోస్ బెంగళూరులో ఇంకాపెరుగుతున్నాయి.

**నెక్ట్స్ సినిమా ఏంటి?**

నాకు 2,3 ఐడియాలున్నాయి. ఈ జర్నీలోనే సుకుమార్‌గారూ, నేనూ ఇంకో ఐడియా డిస్కస్ చేశాం.. ఆయనకు కూడ నచ్చింది.. నేను ఏ సినిమా చేసినా, నా స్ట్రెంగ్త్ హారర్, థ్రిల్లర్

**ఏ నిర్మాత అడ్వాన్సు ఇచ్చారు? ఎవరు కాల్ చేశారు?**

ఈసినిమాచూసి ఇండస్ట్రీలో దిల్‌రాజుగారి నుంచి చాలా మంది నిర్మాతలు చేశారు. నేనింకా ఎవరి దగ్గరా అడ్వాన్సులుతీసుకోలేదు.

# చర్మంపై ముడుతలకు కారణాలు ..



చిన్న వయసులో ఉన్నా కొంతమంది ముఖం ముడతలు పడి ఉంటుంది. దీనివల్ల వారు పెద్ద వయసువారిలా కనిపిస్తుంటారు. ముఖం పైన ముడతలు రావడానికి కలుష్యం ఒత్తిడి, పోషకాహార లోపం ఇలా ఏదైనా కారణం కావచ్చు. వీటికి తోడు దైనందిన జీవితంలో మనం చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లు కూడా ముడతలు రావడానికి కారణమవుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మనం చేసే ఆ చిన్న పొరపాట్లేమిటో, వాటిని అధికగమించాలో తెలుసుకుందాం..

**మోతాదుకు మించి వద్దు...**




చక్కెర ఎక్కువగా తీసుకోవడం కూడా చర్మం ముడతలు పడడానికి కారణ మవుతుంటుంది. రోజూ తగినంత మోతాదులో చక్కెరను ఆహారంలో భాగం చేసుకోవడం అవసరమే. అయితే మోతాదుకు మించి చక్కెరను తీసుకోవడం వల్ల శరీరంలో గ్లైకేషన్ అనే ప్రక్రియ మొదలవుతుంది. ఫలితంగా చర్మం మృదుత్వాన్ని కోల్పోయి ముడతలు పడడం ప్రారంభిస్తుంది.

**ఒక పక్కనే నిద్రపోతున్నారా ?** ఒక్కోసారి నిద్రపోయే విధానం కూడా చర్మం ముడతలు పడడానికి కారణం కావచ్చు. చాలామందికి ఒక పక్కకే తిరిగి నిద్రపోయే అలవాటు ఉంటుంది. ఇలా రోజూ ఒకే దిశలో నిద్రపోవడం వల్ల ఆ వైపు ఉన్న చర్మం మృదుత్వాన్ని కోల్పోతుంది. చాలా మంది చెంపలను దిండుకు ఆనించి నిప్రోతుంటారు. అలా కాకుండా తలను ఆన్చి నిద్రపోవాలి.



ఎందుకంటే తలగడ వల్ల ముఖ చర్మం ఒత్తిడికి గురై ముడతలు పడే అవకాశం ఉంటుంది.

**వాటిని పూర్తిగా దూరం పెట్టద్దు..** చర్మం అందంగా, మృదువుగా కనిపించడానికి తగు పరిమాణంలో కొవ్వులు కూడా అవసరమే. అయితే చాలామంది లావవుతామన్న భయంతో కొవ్వు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటారు. ఫలితంగా వీటి ద్వారా లభించే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అందవు. ఈ ఆమ్లాలు చర్మం యవ్వనంగా ఉండేందుకు దోహదపడతాయి. అంతేకాదు.. ఇవి మెదడు చురుగ్గా పని చేయడానికి కూడా తోడ్పడతాయి. అలాగే గుండెను కూడా పదిలంగా



కాపాడతాయి. అందుకే కొవ్వు పదార్థాలను కూడా అవసరమైన మేరకు ఆహారంలో చేర్చుకోవాలి.

**బ్రాండ్ ఒక్కటే సరిపోదు. ..**

చాలామంది సబ్బును బ్రాండ్‌ని బట్టి ఉపయోగిస్తుంటారు. అంతేతప్ప ఆ సబ్బు చర్మానికి సరిపడుతుందా లేదా అని ఆలోచించరు. ఇలా చేయడం వల్ల కూడా ఒక్కోసారి చర్మం ముడతలు పడే అవకాశం ఉంటుంది. కొన్ని రకాల సబ్బులను ఉపయోగించడం వల్ల చర్మం పొడిబారినట్లుగా తయారవుతుంది. అందుకే శరీరతత్వానికి సరిపోయే సబ్బును ఎంచుకోవాలి. ఈ విషయంలో అవసరమైతే సౌందర్య నిపుణులను సంప్రదించడం మంచిది. ❑

# సమాజానికి ఎదురు నిలిచి..



**మోసమంటే తెలియని అమాయకత్వం ఆమెను వేశ్యా గృహానికి విక్రయించేలా చేసింది. తప్పించుకొని ఇంటికి చేరుకుంటే ఊరంతా వెలేసింది. ఆ బాధ తనది మాత్రమే కాదు. మరెందరిదో అని అర్థమైన ఆమె అలాంటివారికి బాసటగా నిలవాలనుకుంది. సమాజానికి ఎదురు నిలిచి, అన్నీ కోల్పోయామని కుంగుబాటుకు గురవుతున్న వాళ్లకి భరోసా అవుతోన్న నసీమా బెయిన్ స్ఫూర్తి కథనమిది!**

నసీమాది పశ్చిమ్‌బంగలోని మస్లందపూర్ గ్రామం. పేద కుటుంబమైనా బాల్యమంతా సంతోషంగా గడిచింది. అప్పుడామెకు 13 ఏళ్లు. ఊరంతా పండగ సందట్లో అండగా.. అదే గ్రామానికి చెందిన వ్యక్తి నసీమాను కారులో తిరుగుదా మంటూ షికారుకు పిలిచాడు. సరదాపడి స్నేహితురాలతో బయలుచేరింది. మమ్మల్ని తీసుకెళ్లిన వ్యక్తి ఒకచోట కారు ఆపించి, ఇప్పుడే వస్తానని డ్రైవరుకు అప్పజెప్పి వెళ్లాడు. చీకటి పడినా రాలేదు. అమ్మానాన్న తిడతారనే భయంతో ఏడుస్తుంటే ఇంటికి వెళదామని డ్రైవరు కారెక్కించాడు. ఆ తర్వాత ఏం జరిగిందో తెలీదు. మెలకువ వచ్చేసరికి ఓ ఇంట్లో ఉన్నాం. వారి భాష అర్థంకాదు. బిహార్‌లో ఉన్నామని, ఆవ్యక్తి మా ఇద్దరినీ అమ్మేశాడని తెలిసి మెదడు మొద్దుబారింది. తేరుకున్నాక ఇంటికెళతామని వాళ్ల కాళ్లపై పడి ప్రాధేయపడినా, ఏడ్చినా కనికరించలేదు. బాగా కొట్టి గదిలో బంధించారు. వాల్లు చెప్పింది చేస్తామని ఒప్పుకొనేంతవరకు కనీసం నీళ్లు కూడా ఇవ్వలేదని చెబుతారు నసీమా.

**ఇంటికే....**

విటులెదుట డ్యాన్స్ చేయడం మా పని. నిత్యం మాపై నిఘా ఉండేది. దాంతో తప్పించుకుంటామనే ఆశ పోయింది. ఓసారి ప్రొఫెసర్ ఇంటికి పనికి పంపించారు. ఆయన్ని చూస్తే సాయం చేస్తాడనిపించింది. మా కష్టాన్ని చెప్పుకొన్నా. ఆయన మా వాళ్ల నెంబరు తీసుకొని సమాచారం అందించారు. ఇది తెలిసిన దుండగులు మమ్మల్ని మరోచోటకు తరలించారు. చీకటి గదిలో ఎన్ని వారాలు గడిచాయో తెలీదు. ఓ రోజు పోలీసులు మమ్మల్ని ట్రాక్ చేసి రక్షించారు. స్టేషన్‌లో తీవ్రంగా అవమానించి మరీ ఊరికి పంపించారు. ఇంటికెళ్తే అమ్మానాన్న దగ్గరకు తీసుకున్నా.. సమాజం మాత్రం వెలేసింది. అందరూ నన్ను నిదితురాలిగా చూసేవారు. తీవ్ర కుంగుబాటుతో 5 ఏళ్లు ఇంటికే పరిమితమయ్యా. నన్ను ఆ బాధ నుంచి బయటకు తీసుకురావడానికి




ఇంట్లో వాళ్లు ఓ ఎన్జీవోకు కౌన్సెలింగ్‌కుతీసుకెళ్లారంటారామె.

**సాయం....** ఆ ఎన్జీవోకు తనలాంటివారు ఎందరో రావడం నసీమా చూశారు. వారి కష్టాలన్నీ విన్నాక.. నెమ్మదిగా కుంఉబాటు నుంచి బయటపడ్డారీమె. వాళ్లకి సాయం చేయాలనుకొని 2016లో ఉత్థాన్ కలెక్టివ్ స్థాపించారు. ఎన్జీవో సాయంతో అక్కడికొచ్చే బాధితులంద రికీ తానే కౌన్సెలింగ్ ఇవ్వడం ప్రారంభించారు. 'బలవంతంగా వేశ్యా వృత్తిలోకి వెళ్లి, వేధింపులకు గురైన అబలలెందరో రక్షించిన తర్వాత కూడా ఇంటిని వీడి బయటకు రాలేకపోతున్నారు. చేయని తప్పుకి సమాజం విధిస్తున్న శిక్షకు గురవుతున్నారు. వారికి సాయమందించడానికి 2019లో 'ఇండియన్ లీడర్స్ ఫోరం అగైనెస్ట్ ట్రాఫికింగ్ (ఐఎల్‌ఎఫ్‌ఎటి' ప్రారంభించా. బాధితులు సభ్యులుగా చేరొచ్చు. కౌన్సెలింగ్ ఉంటుంది. వీరిలో కొందరిని కుటుంబం, మరికొందరిని సమాజం వెలేస్తున్నాయి. అటువంటివారికి నీడతోపాటు స్వయ ఉపాధి పొందేలా శిక్షణనిప్పిస్తున్నాం. చదువులో ప్రోత్సహిస్తున్నాం. ఆర్థిక స్వావలంబనతో వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. 9 రాష్ట్రాల నుంచి 4,500మంది ఇందులో సభ్యుల య్యారు. వీరికి ప్రభుత్వం నుంచి ఆర్థిక చేయూతనిచ్చే దిశగా కోర్టు ద్వారా కృషి చేస్తున్నా. పలు ఎన్జీవోలు మా విధానాలను అనుసరి స్తొంటే గర్వంగా ఉంది అంటారు నసీమా. ❑

# కొత్త టెక్నాలజీలను నేర్చుకోవాలి..

**ఈ తరం గ్రాడ్యుయేట్లకు కోర్సులో భాగంగా బలమైన ఐటీ నైపుణ్యాలు ఉండాలని సంస్థలు ఆశిస్తున్నాయి. అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిలు టెక్నాలజీ పరంగా తక్కువ శక్తి కనబరుస్తారని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. అది కెరియర్‌లో వెనకబడేలా చేయొచ్చు. కాబట్టి కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి.**



విద్యానేపథ్యం మేథ్స్, సైన్స్, ఆర్ట్స్.. ఎంచుకున్నదేదైనా, పనిచేయబోయే రంగంతో సంబంధం లేకుండా కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. కాబట్టి, అమ్మాయిలు గ్రాడ్యుయేషన్ దశలోనే వీటిపై దృష్టిపెట్టాలి. వాటిని చెప్పే విధానమూ ఇక్కడ ప్రధానమే. చాలా వరకూ రెజ్యూమెలో కంప్యూటర్ స్కిల్స్.. అని చెప్పి ప్రాథమిక నైపుణ్యాల జాబితాను రాసేస్తుంటారు. అలాకాకుండా ఉదాహరణలతో చెబితే ఎక్కువ ప్రభావవంతంగా ఉంటుంది. ఉదాహరణకు 'ఫలానా ప్రాజెక్టు చేస్తున్నప్పుడు సమస్య ఎదురైంది. దాన్ని పరిష్కరించడంలో భాగంగా సాఫ్ట్‌వేర్/ యాప్‌ను ఎలా ఉపయోగించాలో నేర్చుకున్నా'.. ఇలా రాసుకోవచ్చు. కంప్యూటర్, ఐటి నైపుణ్యాల్లో ఏ అంశాలైనా తెలియనపుడు నేర్చుకోవడానికి ఆసక్తి చూపడం మిమ్మల్ని ప్రత్యేకంగా నిలుపుతుంది. ఇది మీలోని కొత్తదనాన్ని స్వాగతించే తీరును బయట పెడుతుంది. సంస్థలు ఇలాంటివాళ్లకే ప్రాధాన్యమిస్తాయి కూడా.

**అలా కాకుండా..** 'స్నేహితులతో చాట్ చేయడానికీ లేదా నా స్నేహితులను చూసి నేను ప్రయత్నించా' వంటి సమాధానాలను చెప్పకూడదు. మీ కంప్యూటర్ ప్రాథమిక అవసం సోషల్ మీడియా కోసమే అన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చినవారవుతారు. అది మీపై ప్రతికూల అభిప్రాయాన్నీ ఏర్పరుస్తుంది. రెజ్యూమెలోనూ ఆసక్తుల్లో సోషలైజింగ్ వంటివి చేర్చొద్దు. వీటిని మెరుగుపరచుకోవడానికి బ్లాగును రూపొందించుకోవడం, వెబ్‌సైట్, ప్రోగ్రామ్ లాంగ్వేజీలకు సంబంధించిన ప్రాథమికాంశాలను నేర్చుకోవడం వంటివి చేయొచ్చు. వెబ్ లాగ్స్‌నూ ప్రయత్నించొచ్చు. మీరెంచు కున్న అంశాన్ని బట్టి వ్యాపార సంబంధ అవగాహనకూ ఇవి తోడ్పడతాయి. ❑

**చెలి చిట్కా**



కూరగాయలు ఉడికించాక రంగు కోల్పోకుండా ఉండాలంటే నీళ్లలో చిటికెడు పసుపు, చెంచా ఆలివ్ నూనె జోడిస్తే సరిపోతుంది.

# పిల్లలకు ఆరోగ్య శక్తినివ్వండి ..

**ఇరుగు పొరుగు పిల్లలంతా ఉత్సాహంగా కనిపిస్తుంటే తన పిల్లలు మాత్రం నిత్యం అనారోగ్యంగా ఉండటం కొంతమంది అమ్మలకు అర్థంకాదు. పోషకాహారాన్నిస్తున్నా ఎందుకిలా అవుతున్నారో తెలియడంలేదామెకు. తరచూ అనారోగ్యానికి పిల్లలు గురికావడానికి కారణాలెన్నో అంటున్నారు నిపుణులు.**



వాతావరణం మారినప్పుడల్లా రకరకాల ఇన్‌ఫెక్షన్లు సోకుతుంటాయి. వీటిని తట్టుకొనేలా పిల్లల్లో బాల్యం నుంచి పోషకాహారం అందించడం, పరిశుభ్రత అలవరచడంతో వ్యాధినిరోధక శక్తిని పెంచొచ్చు. జలుబు, దగ్గు, జ్వరం వంటివి పిల్లలకు తేలికగా ఇతరుల నుంచి వచ్చే అవకాశం ఉంటుంది. వీటిని కూడా చిన్నారుల దరిదాపులకు రాకుండా చేయాలంటే వారిలో వ్యాధితో పోరాడే శక్తిని నింపాలి. ఇందుకోసం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. లేందంటే తరచూ పిల్లలు అనారోగ్యాలకు గురవుతూనే ఉంటారు.

**పాటించాలి..** పిల్లల్లో ఈ అనారోగ్యాలకు జీవనశైలి ప్రధానకారణమంటున్నారు నిపుణులు. ఆహారపుటలవాట్లు, నిద్రావేళలు వంటివన్నీ వారి ఆరోగ్యానికి అనుసంధానమై ఉంటాయి. బయటి ఆహారంపై ఆసక్తి, ఎక్కువగా గ్యాడ్జెట్ల వినియోగం, టివి ముందు గంటలతరబడి సమయం వెచ్చించడం, క్రీడలకు ప్రాధాన్య తనివ్వక శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి వంటివన్నీ చిన్నారులను బలహీనులుగా మారుస్తాయి. ఇలాకాకుండా ఉండాలంటే ఆహారం, నిద్ర వేళల్లో సమయపాలన పాటించేలా చేయాలి. అప్పుడే వారిలో జీవక్రియలు సవ్యంగా సాగుతాయి. అవయవాలన్నీ ఆయా సమయానికి తగినట్లు పనితీరును మెరుగుపరుచు కుంటాయి. దీంతో వ్యాధినిరోధక శక్తి పెంపొంది, తరచూ అనారోగ్యాలు వారిపై దాడి చేయలేవు.

**అలవాటుగా...** తోటివారితో ఆడుకోవడానికి పిల్లలను ప్రోత్సహించాలి. దగ్గర్లోని ఈత కొలనులో శిక్షణ, లేదా బ్యాట్‌మెంటన్, క్రికెట్ క్లబ్స్‌లో చేర్చడం మంచిది. సైక్లింగ్ అలవాటుగా మార్చాలి. ఒకేచోట కూర్చొని ఉండటం అనారోగ్యమని చెప్పాలి. అప్పుడు కండరాల కదలికతో జీర్ణాశయం పనితీరు మెరుగుపడి, చిన్నారులకు ఆకలి వేస్తుంది. దీంతో ఆహారం తీసుకోవడంలో ఆసక్తి చూపిస్తారు. పోషకవిలువలున్న కూరగాయలపై అవగాహన పెంచడం, వాటినెలా తీసుకోవడంలో ఆసక్తి చూపిస్తారు. పోషకవిలువలున్న కూరగాయలపై అవగాహన పెంచడం, వాటినెలా వండుతారో దగ్గరుండి చూపించడం వంటివి చేస్తే వాటిని తీసుకోవా లనే ఆసక్తి పెరుగుతుంది. వ్యవసాయమెలా చేస్తారు. కూరగాయలు, ఆకుకూరల పెంపకాన్ని వీలున్నప్పుడు తీసుకెళ్లి చూపించ గలిగితే మరీ మంచిది. అలాగే కంటినిండా నిద్రపోవడాన్ని ప్రోత్సహిస్తూ, కథలు చెప్పడంతో పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. ❑

# తమలపాకు లడ్డూ



**కావలసినవి :**

తమలపాకులు-20 (శుభ్రంగా కడిగి, కాడలు తుంచి పెట్టుకోవాలి), శనగపిండి-250 గ్రాములు, బేకింగ్ సోడా-కొద్దిగా, జీడిపప్పు, కిస్మిస్-కొన్ని (నేతిలో వేయించుకోవాలి), పంచదార-400 గ్రాములు, నూనె-డీప్‌ఫ్రైకి సరిపడా, ఫుడ్ కలర్-కొద్దిగా (గ్రీన్).

**తయారీ :**

- ముందుగా తమల పాకుల్లో నీళ్లు పోసుకుని, మిక్సీ పట్టుకుని పలుచటి క్లాత్‌లో వేసుకుని రసం మాత్రమే ఒక బౌల్లోకి తీసుకోవాలి.
- అనంతరం శనగపిండిలో బేకింగ్ సోడా, తమలపాకు రసం వేసుకుని.. హ్యాండ్ బ్లండర్‌తో బాగా కలుపుకోవాలి.
- కొద్దిగా గ్రీన్ ఫుడ్ కలర్ వేసుకుని.. మరికాస్త నీళ్లు పోసుకుని పలుచగా చేసుకోవాలి.
- తర్వాత కళాయిలో నూనె వేడి చేసుకుని.. అందులో జల్లెడ సాయంతో తమలపాకు మిశ్రమాన్ని వేసుకుంటూ చిన్న బూందీలా వేయించుకోవాలి.
- ఆ తర్వాత పంచదార పాకం పెట్టుకుని అందులో కూడా కొద్దిగా ఫుడ్ కలర్ కలుపుకుని తీగపాకం మొదలయ్యే సమయంలో తమలపాకు బూందీని వేసుకుంటూ బాగా కలపాలి.
- జీడిపప్పు, కిస్మిస్‌లను అందులో వేసుకుని దగ్గర పడేదాకా చిన్న మంట మీద ఉడకనిచ్చి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. కాస్త చల్లారాక లడ్డూల్లా చేసుకోవాలి. ❑

# వ్యాయామం తర్వాత తాగేయండి ..



వ్యాయామంలో బోలెడు కెలోరీలు కరిగిపోతా యి. ఒళ్లంతా అలసి పోతుంది. అందుకే పూర్తయ్యాక కాస్త నీరసంగా అనిపిస్తుంది. ఒక్కోసారి వెంటనే మరో పని చేయాలనీ అనిపించదు. తక్షణ శక్తి కావాలా? వీటిని తాగేయండి.

**చాక్లెట్ మిల్క్...** చాలామంది అమ్మాయిలు చీట్ డేలో ఇది తప్పనిసరి. అలాంటిది కష్టపడి కెలోరీలు తగ్గించుకున్నాక దీన్ని తాగమటారేంటి అంటారా? వ్యాయామం తర్వాత దీన్ని తీసుకుంటే తక్షణ శక్తి ఖాయమంటోంది ఓ అధ్యయనం అదనంగా దీనిలోని కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్ ఎముకల ఆరోగ్యానికి సాయపడతాయి.

స్మూతీలు. పండ్లు, కూరగాయలతో చేసిన స్మూతీల్లో పోషకాలు పుష్కలం. శక్తి త్వరగా పుంజుకునేలా చేస్తాయివి. వాటికి కాస్త నట్ బటర్‌నీ జోడించు కుంటే ఎముకలకూ దృఢత్వం.

**గ్రీన్ టీ..** ఉదయం నిద్ర లేవగానే దీన్ని తీసుకునే వారు చాలామందే! కానీ వ్యాయామం తర్వాత తీసుకొని చూడండి. దీనిలో అధిక మోతాదులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఇన్‌ఫ్లమేషన్‌ని దరిచేరనీయవు. కొద్ది మొత్తంలో ఉండే కెఫిన్ సహజంగానే శక్తినిస్తుంది.

**కొబ్బరినీళ్లు..** వ్యాయాను సమయంలో చెమట రూపంలో నీరంతా బయటకు పోతుంది. డీహైడ్రేషన్‌ను తప్పించడంలో వీటిలోని ఎలక్ట్రోలైట్స్ సాయపడతాయి. కెలోరీలు తక్కువ. శరీరానికి తోడ్పడే పొటాషియం, మెగ్నీషియం వంటి మినరల్స్ ఎక్కువ. శక్తిని కూడగడుతూనే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలూ అందిస్తాయి. ❑

**ఆధ్యాత్మికం**

# స్వామి అయ్యప్ప



నిత్య పూజాక్రమంలో గాని, దేవాలయానికి వెళ్లిగాని అయ్యప్పను దర్శించుకోవడం ద్వారా గాని అయ్యప్పను పూజించడం సాధారణంగా ఇతర దేవుళ్ల పూజలాగానే ఉంటుంది. అయితే దీక్ష తీసుకొని అయ్యప్ప దర్శనం కోసం వెళ్ళడానికి కఠినమైన నియమాలను అనుసరిస్తూ ప్రతిదినమూ చేసే భజన పూజాది కార్యక్రమాలలో కొంత వైశిష్ట్యం కనిపిస్తుంది.

**దీక్ష, మాల, నియమాలు :** భక్తులు కార్తీకమాసం నుండి దాదాపు మార్గశిర పుష్య మాసాల వరకు దృఢమైన నియమాలను అచరిస్తూ ఉంటారు. ఐహికమైన సౌఖ్యాలను పరిత్యజించడం, మద్య, మాంస ధూపమసానాది వ్యవసనాలకు దూరంగా ఉండడం, స్వామి చింతనలో స్వామి భక్తులతో సమయం గడపడం, సాత్విక జీవనం అవలంభించడం ఈ దీక్షలో ముఖ్య లక్షణాలు. వీరి దినచర్య తెల్లవారు ఝామున లేచి చన్నీటి స్నానం చేయడంతో మొదలవుతుంది. నల్లని వస్త్రాలు, తులసిమాల, నుదుట విభూదిపై గంధం బొట్టు ధరిస్తారు. దినంలో అధికభాగం పూజ భజనాది కార్యక్రమాలలో గడుపుతారు. కటికలనేల మీద పడుకొంటారు. అందరినీ 'స్వామి' అని సంబోధిస్తారు. దుర్భాషణాలకు దూరంగా ఉంటారు. ఇలా ఒక మండలం (41 రోజులు) పాటు నియమాలతో గడుపుతారు. ఇలా అయ్యప్పస్వామి దీక్షకు ఒక స్పష్టమైన, కొంత క్లిష్టమైన విధానం రూపుదిద్దుకొంది. దీక్ష తీసుకోవాలనుకొనే భక్తుడు గురుస్వామి (ఆరుసార్లు మాల వేసిన సీనియర్ స్వామి) వద్ద నుండి ఉపదేశంతో మాలను ధరిస్తాడు. మాలాధారణ అనంతరం తన మనస్సునూ, శరీరాన్ని భగవంతునికి అంకితం చేయాలి. అందరినీ భగవంతుని రూపాలుగా భావించాలి. అయ్యప్ప శరణు ఘోషను విడువకూడదు, నిత్యం భజన కార్య క్రమంలో పాల్గొనాలి. ❑

# అపార్టుమెంట్ బాల్కనీ తోట..

**పూలమొక్కలు, క్రోటన్స్ తదితర ఇండోర్ మొక్కలే కాదు, తాజా ఆకుకూరలు, కూరగాయలనూ అపార్టుమెంట్ బాల్కనీలో పెంచొచ్చు అంటున్నారు వ్యవసాయ నిపుణులు. తోట పెంపకంపై ఆసక్తి ఉన్న వారు స్థలా భావంతో నిరాశ చెంద కుండా ప్రత్యేక పద్ధతులను అనుసరిస్తే చాలంటున్నారు.**

**ఎంపిక చేద్దామా..**

బాల్కనీ ఉన్నప్పుడు స్థలా భావం అనుకోవాల్సిన అవసరం లేదు. ప్రణాళికగా అన్ని రకాల మొక్కల పెంచుకోవచ్చు. ముందుగా మనసుకు నచ్చిన కూరగాయలు, పండ్ల మొక్కలేంటో నోట్ చేసుకోవాలి. తర్వాత ఎండ ఏ ప్రాంతంలో ఎక్కువ, లేదా తక్కువగా పడుతుందో గుర్తించాలి. అలాగే ఏ వేళలో ఎండవేడి ఎక్కడ ఎక్కడ ఉంటుందనేది కూడా గమనించాలి. దీనికి తగినట్లుగా ఆయా ప్రదేశాలకు తగిన మొక్కలను ఎంచుకోవచ్చు. ఎండ బాగా తగిలే చోట టొమాటో, వంకాయ పచ్చిమిర్చి వంటి వాటిని పెంచుకోవచ్చు. పుదీనా, కొత్తిమీర, మెంతి కూర వంటి ఆకుకూరల్ని పెంచేటప్పుడు రోజంతా కాకుండా ఒక పూట మాత్రమే ఎండపడే ప్రాంతాన్ని ఎంచుకోవాలి. నీటి సౌకర్యం నిత్యం అందేలా ఏర్పాటు చేసుకోవాలి. అలాగని మొక్కలన్నింటికీ ఒకేటా నీటిని అందించకూడదు. మొక్క, మట్టి, తొట్టె వాతావరణం వంటివాటికి ప్రాముఖ్యతనివ్వాలి. ప్రతి మొక్క తనకు తానుగా తేమను స్వీకరించే వాతావరణాన్ని కల్పించాలి. ఎక్కువైన నీళ్లు కుండీ నుంచి బయటకు పోయేలా చూడాలి. అలాగే మట్టి పూర్తిగా పొడిబారి పోకుండా జాగ్రత్తపడాలి. ఏయే మొక్కకు ఎప్పుడు ఎరువు, నీటిని అందించాలో ఒక క్యాలెండర్‌ను సిద్ధం చేసుకోవాలి. కొన్నింటికి రోజుకొకసారి, మరికొన్నింటికి వారానికి మూడుసార్లు అంటూ లెక్క ప్రకారం తడిని అందించడానికి ఇది ఉపయోగపడుతుంది.



**ఇలా ఏర్పాటు చేస్తే....**

బాల్కనీలో ఐరన్ స్టాండ్‌లను ఏర్పాటు చేసుకుని గ్రోబ్యాగ్స్‌లో కూరగాయలు పెంచుకోవచ్చు. అలానే తక్కువ స్థలంలో ఎక్కువ రకాల్ని పెంచాలనుకుంటే ట్రేల్లో ఆకుకూరలు నాటుకోవచ్చు. తీగజాతి కూరగాయ పాదులను గ్రిల్‌కి అల్లుకునేలా చేయొచ్చు. అయితే దీనికోసం కాస్త పెద్ద కుండీని ఎంచుకుంటే బలంగా ఎదుగుతాయి. వెర్టికల్ గార్డెనింగ్ పద్ధతిలో ఎత్తు తక్కువగా పెరిగే టొమాటో వంటి రకాల్ని ఎంచి పెంచితే స్థలం కలిసి వస్తుంది. ❑

## ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కు

# భారత్ జట్టు ఖరారు: బిసిసిఐ




**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కోసం రోహిత్ శర్మ కెప్టెన్సీలోని 15 మంది ఆటగాళ్లతోకూడిన భారత జట్టును బిసిసిఐ మంగళవారంప్రకటించింది. ఐపిఎల్‌లో అదరగొట్టే ప్రదర్శన చూపిస్తున్న అజింక్య రహానెకు బోర్డునుంచి పిలుపు వచ్చింది. రహానెకు 17 నెలల విరామం తర్వాత బిసిసిఐనుంచి పిలుపు అందడం విశేషం. వికెట్‌కీపర్‌గా ఆంధ్రాక్రికెటర్ కెఎస్ భరత్‌ను సెలక్టర్లుఎంపికచేసారు. శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లను డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం బిసిసిఐ ఎంపికచేసింది. ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా జూన్ ఏడు నుంచి 11తేదీలమధ్య డబ్ల్యుటిసి ఫైనల్ జరుగుతుంది. అంతకుముందు జరిగిన ఫైనల్‌కు కూడా అర్హత సాధించిన టీమిండియా ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతిలో ఓడిపోయింది. ఈ ఆసిర ఎలాగైనా సరే టైటిల్ గెలవాలనే కసితో రోహిత్‌సేన బరిలోకి దిగుతోంది. కొంతకాలంగా టెస్టుమ్యాచ్‌లు ఆడుతున్న వారినే డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికచేయడానికి బిసిసిఐప్రాధాన్యం ఇచ్చింది. ఒక్క రహానే మాత్రమే అందుకు మినహాయింపునిచ్చింది. విదేశాల్లో మంచి బ్యాటింగ్‌రికార్డు ఉండటం, ఐపిఎల్‌లో సత్తా చాటుతుండటం రహానెకు కలిసి వచ్చింది. రిషబ్‌పంత్ ఇంకా యాక్సిడెంట్‌నుంచి రికవరీ అవుతున్నాడు. ఆతడి స్థానంలో బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో వికెట్‌కీపర్‌గా ఉన్న కెఎస్‌భరత్‌ను బిసిసిఐ డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికచేసింది. కానీ బ్యాటింగ్ విభాగాన్ని బలంగా ఉంచాలనిభావిస్తేమాత్రం తుదిజట్టులో ఆతడికి చోటు దక్కకపోవచ్చు. కెఎల్‌రాహుల్‌కు వికెట్‌కీపింగ్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. విదేశాల్లో మంచి బ్యాటింగ్ రికార్డు ఉన్నప్పటికీ తెలుగు క్రికెటర్ హనుమ విహారికి నిరాశ తప్పలేదు. మొత్తం టీమ్‌లో రోహిత్‌శర్మ, కెఎస్ భరత్; రవిచంద్రన్ అశ్విన్, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్యా రహానె, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, అక్సర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు.

## ఐపిఎల్ ప్లే ఆఫ్స్

# రేసులో 7 జట్లు!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో ఇప్పటివరకూ సగం మ్యాచ్‌లు పూర్తయ్యాయి. బుధవారం నుంచి రెండోదశ ప్రారంభం కానున్నాయి. గత ఏడాది డిసెంబరు 31వ తేదీ అహ్మదాబాద్ వేదికగా ఘనంగా ప్రారంబం అయిన ఐపిఎల్ 2023 సీజన్ 16 కీలక దశకు చేరింది. ప్రతి జట్టు మిగిలిన జట్లతో రెండోసారి తలపడనున్నాయి. రివర్స్ ఫిక్సర్ కింద ఆర్సీబీ, కెకెఆర్ జట్లమధ్య జరిగే పోరుతో రెండోదశ మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి తొలివారం ఏకపక్షంగా సాగినపోటీలు ఆ తర్వాతనుంచి ఆసక్తికరంగా మారాయి. ప్రతి మ్యాచ్‌కూడా చివరి బంతివరకూ ఉత్కంఠగా కొనసాగింది. ఇక ఫేవరేట్ అనుకున్న జట్లు తడబడితే బలహీనం అనుకున్న జట్లు మాత్రం రెచ్చిపోయి ఆటను చూపించాయి. ప్రస్తుతం చెన్నై సూపర్‌కింగ్స్ ఐదు విజయాలతోగ్రూప్ టాపర్‌గా కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ వరుసగా రెండు,మూడు నాలుగుస్థానాల్లో నిలిచాయి. సగం మ్యాచ్‌లు పూర్తయ్యాక ప్లే ఆఫ్స్ రేసులో ఏడుజట్లు మాత్రమే ఉన్నట్లు కనిపిస్తోంది. తొలిసగంలో జట్లప్రదర్శనను పరిగణనలోనికి తీసుకుంటే కెకెఆర్ సన్‌రైజర్స్ హైదరాబాద్,ఢిల్లీకేపిటల్స్ జట్లు లీగ్ టేబుల్‌లో చివరిస్థానాలకోసం పోటీపడే ఛాన్స్‌లేకపోలేదు. చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌ఝెయింట్స్,మ ఉంబయి ఇండియన్స్, ఆర్సీబీ, పంజాబ్‌కింగ్స్ జట్లు ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నాయి. వీటిలో చెన్నై,రాజస్థాన్, గుజరాత్ జట్లు టాప్‌మూడులో నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక లీగ్ టేబుల్‌లో నాలుగోస్థానంకోసం ఆర్సీబీ, ముంబయి, లక్నో,పంజాబ్‌కింగ్స్ జట్లమధ్య తీవ్రపోటీ ఉండే అవకాశం ఉంది. ఆర్సీబీ ముంబయి, జట్లు బలంగా ఉన్నా వీరి బౌలింగ్ పేలవంగా ఉంది. లక్నో,పంజాబ్‌జట్లు ఎప్పుడు ఎలా ఆడతాయో చెప్పలేకుండా ఉంది. అలాగేసన్‌రైజర్స్, కెకెఆర్, ఢిల్లీ జట్లకు ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు పూర్తిగా మూసుకుపోలేదు. ఈమూడు జట్లు ఇకపై జరిగే ప్రతిమ్యాచ్‌లోనూ గెలవాల్సి ఉంది.మరో రెండు మ్యాచ్‌ల్లో ఓడితేమాత్రం అధికారికంగా ప్లే ఆఫ్స్‌నుంచి తప్పుకున్నట్లే అవుతుంది.



## అర్జున్ బౌలింగ్‌కు బ్రెట్‌లీ సపోర్ట్


**ముంబయి:** టీమిండియా లెజెండ్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఐపిఎల్‌లో అరంగేట్రంచేసిన సంగతి తెలిసిందే. పంజాబ్‌లో ఆడిన మ్యాచ్‌లో శామ్‌కరన్, హర్‌ప్రీత్‌సింగ్ ఇద్దరూ అర్జున్ బౌలింగ్‌లో చెలరేగారు. కేవలం ఒక్క ఓవర్‌లోనే 31పరుగులు రాబట్టారు. దీనితో అర్జున్‌పై నెట్టింట ట్రోలింగ్ జోరుగా సాగింది. అయితే లెజెండరీ పేసర్ బ్రెట్‌లీ మాత్రం అర్జున్‌కు మద్దతుగా నిలిచాడు. ట్రోల్‌చేస్తున్నవారందరూ కీబోర్డు వారియర్లని వారికి మరోపని ఉండదని ఎద్దేవాచేసాడు. అర్జున్ బౌలింగ్‌చూసి చాలా ఇంప్రెస్ అయ్యా. ముంబయి తరపున ఆతడు మంచి ఫామ్‌లోకూడా ఉన్నాడు. కొత్త బంతితో ఆతడు అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. ముంబయి టీమ్‌లో అందరికన్నా ఎక్కువగా బంతిని స్వింగ్ చేస్తున్నాడు. ప్రస్తుతం ఆతడిని మిడిల్ ఓవర్లలో వాడుకోవడం బెటర్. అనుభవం పెరిగితే డెత్‌ఓవర్లలోనూ రాణిస్తాడని బ్రెట్‌లీ చెప్పాడు. బౌలింగ్‌లో 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేయగలగడని, భారీక్రౌండ్‌ముందు ఆడేటపుడు ఆటోమేటిక్‌గా పేస్‌కూడాపెరుగుతుంది. తన బౌలింగ్‌పేస్‌లో నాకు ఏమీ సమస్యలు కనిపించడంలేదని ఎంతవేగంగా బౌలింగ్‌చేస్తాడో కూడా నాకు తెలుసునని అన్నాడు. ఎంతైనా ట్యాలెంట్ ఉన్న ప్లేయర్ అర్జున్ అని బ్రెట్‌లీ ప్రశంసించాడు.

## ఢిల్లీకెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు రూ.12 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ:** ఊపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఎట్టకేలకు పుంజుకోగలిగింది. సీజన్‌లో ఆడిన తొలి ఐదు మ్యాచ్‌ల్లో పేలవంగా ఓడిన ఢిల్లీటీమ్ తర్వాత వరుసగా 2 విజయాలతో గాడినపడింది. హైదరాబాద్‌లోని ఉప్పల్‌స్టేడియంలో జరిగిన సన్‌రైజర్స్‌తో మ్యాచ్ ఆడిన ఢిల్లీకేపిటల్స్ జట్టు తక్కువ స్కోరే చేసినామెరుగైన బౌలింగ్‌తో మ్యాచ్‌లో గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఢిల్లీకేపిటల్స్ తొమ్మిది వికెట్ల నష్టానికి 144 పరుగులుచేస్తే తడబడిన సన్‌రైజర్స్ ఆరువికెట్ల నష్టానికి 137 పరుగులకే పరిమితం అయింది. విజయానికి చివరి ఓవర్‌లో 13 పరుగులు అవసరం అయితే ఆల్‌రౌండర్ వాషింగ్టన్‌సుందర్‌క్రీజులో ఉండటంతో మ్యాచ్‌గెలిచేలా కనిపించింది. చివరిఓవం వేసిన ముకేష్‌కుమార్ యార్కర్లు విసిరి కేవలంఐదేఐదు పరుగులిచ్చాడు. అయితే మ్యాచ్‌లోకేటాయించిన టైమ్‌లోపు వేయాల్సిన ఓవర్లకంటే ఢిల్లీ కేపిటల్స్ ఒక ఓవర్‌ను తక్కువగా వేసింది. దాంతో స్లో ఓవర్ రేట్ తప్పిదం కింద ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కి రూ.12 లక్షల జరిమానా పడింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు ఇదే మొదటి జరిమానా. సీజన్‌లో రిపీట్‌చేస్తే జరిమానా రెట్టింపు అయి 24 లక్షలకు చేరుతుంది. మరోమ్యాచ్‌ను శనివారం హైదరాబాద్‌తోనే ఆడుతుంది. అరుణ్‌జైట్లీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది.

## సన్‌రైజర్స్ హ్యారీబ్రూక్ కొత్త అవతారం



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో సన్‌రైజర్స్ హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. సోమవారం ఢిల్లీ కేపిటల్స్ హోంగ్రౌండ్‌లోజరిగిన మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌హెచ్ 145పరుగుల లక్ష్యం ఛేదించలేక చతికిలపడింది. ఈ మ్యాచ్‌లో బ్యాటర్‌గా పూర్తిగా విఫలం అయిన హ్యారీబ్రూక్‌కెమేరామెన్‌పాత్రను పోషించాడు. కోట్లుపెట్టి కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్ ప్రదర్శన కేవలం ఒక్కమ్యాచ్‌కే పరిమితం అయింది.స్పిన్నర్ల బలహీనతను అధిగమించలేక బ్రూక్ వికెట్ పారేసుకున్నాడు. బ్రూక్ కెమేరామన్ పాత్రపై వ్యాఖ్యాత హర్షాభోగ్లే స్పందించాడు. ఓమ్యాన్ ఇవాళ బ్రూక్‌రూపంలో మనకు కొత్త కెమేరామన్ కనిపిస్తున్నాడు. టెలివిజన్‌ప్రొడక్షన్ చరిత్రలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న కెమేరామాన్‌గా బ్రూక్ చరిత్ర సృష్టించాడు అంటూ నవ్వుతూ వెల్లడించాడు. కాగాబ్రూక్‌ను వేలంలో ఆరెంజ్ ఆర్మీకోసం 13.25 కోట్లకు కొనుగోలుచేసిన సంగతి తెలిసిందే.

## సొంతగడ్డపై 'రాయల్స్' అమీతుమీకి రెఢీ

### నేడు బెంగళూరులో కెకెఆర్‌తో ఆర్సీబీ మ్యాచ్




**బెంగళూరు:** ఐపిఎల్ సీజన్‌లో 36వ మ్యాచ్‌గా జరుగుతున్న బెంగళూరు మ్యాచ్‌పైనే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆర్సీబీ సొంత గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తలపడుతోంది. కోల్‌కత్తా వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఓటమి చవిచూసిన ఆర్సీబీ తమ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలనిచూస్తోంది. మరోవైపు వరుస విజయాలతో పూర్తిగా చతికిలపడిన కెకెఆర్ ఆర్సీబీని ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలనుకుంటోంది. దాంతో ఈమ్యాచ్‌కూడా అభిమానులకు మరింత ఆసక్తికరంగా మారనుంది. రాజస్థాన్ రాయల్స్‌తో గత మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించిన ఆర్సీబీకి మిడిలార్డర్ వైఫల్యం వేధిస్తోంది. కోహ్లీ, ఫాఫ్‌డుప్లెసిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్‌మినహా మరే బ్యాటర్‌రాణించడంలేదు. బౌలింగ్‌లో సిరాజ్‌కు తోడుగా డేవిడ్ విల్లే, హర్షల్‌పటేల్ అద్భుతంగా రాణించారు. యువపేసర్ విజయకుమార్ వైశాక్ మరోసారి విఫలం కాగా వనిందు హసరంగా తన మార్క్‌ను చూపించలేకపోతున్నాడు. చీలమడ గాయంతో టోర్నీ ఫస్టాఫ్ మ్యాచ్‌లకు దూరం అయిన జోష్ హేజిల్‌వుడ్ పూర్తిగా కోలుకున్నాడు. కెకెఆర్‌తో ఆతడు ఆడే అవకాశాలున్నాయి. జోష్ హేజిల్‌వుడ్ జట్టులోకి వస్తే మరో విదేశ ఈప్లేయర్ డేవిడ్ విల్లేను పక్కనపెట్టాల్సి ఉంటుంది. డుప్లెసిస్, మాక్స్‌వెల్‌లు టీమ్ బ్యాటింగ్ చేపడుతుంటే స్పెషల్ స్పిన్నర్‌గా వనిందు హసరంగా కొనసాగుతున్నాడు. డేవిడ్ విల్లేసైతం అద్భుతంగా బౌలింగ్‌చేస్తున్నారు. హాజిల్‌వుడ్‌ను కచ్చితంగా ఆడించాలనుకుంటే మాత్రం విల్లేనే పక్కనపెడుతున్నారు. మైఖేల్‌బ్రేస్‌వెల్, మహీపాల్ లోమ్రోర్, సుయాశ్ ప్రభుదేశాయ్‌లకు ఛాన్స్‌రావచ్చు. దినేశ్‌కార్తీక్‌సైతం స్థాయికి తగిన ప్రదర్శన చేయాలి. ఫాఫ్‌డుప్లెసిస్ ఈమ్యాచ్‌లోనూ ఇంపాక్ట్‌ప్లేయర్‌గానే వస్తున్నాడు. ఇక ఆర్సీబీ తుదిజట్టు అంచనాపరంగాచూస్తే కోహ్లీ కెప్టెన్‌గా ఉంటాడు. ఫాఫ్‌డుప్లెసిస్, మహీపాల్‌లోమ్రోర్, గ్లెన్‌మ్యాక్స్‌వెల, షెహబాజ్ అహ్మద్, దినేశ్‌కార్తీక్, సుయాశ్‌ప్రభుదేశాయ్, వనిందు హసరంగా, మైకేల్‌బ్రేస్‌వెల్, డేవిడ్ విల్లే, జోష్ హాజిల్‌వుడ్, హర్షల్‌పటేల్, మహ్మద్‌సిరాజ్‌లు కాగా ఇంపాక్ట్‌ప్లేయర్‌గా విజయ్‌కుమార్ వైశాక్ నిలిచారు.

## లక్ష మార్క్ కోసం గోల్డ్-సెన్సెక్స్ పోటాపోటీ!




**ముంబై, ఏప్రిల్ 25:** కొందరికి బంగారంలో పెట్టుబడులు పెట్టడం అంటే ఇష్టం. కొందరికి ఈక్విటీలంటే ఎంతో ఇష్టం. రెండూ పెట్టుబడి సాధనాలే. ఈక్విటీల్లో అస్థిరతలు ఎక్కువ. బంగారంలో కాస్త తక్కువ. ఈక్విటీల్లో దీర్ఘకాలంలో రాబడులు ఎక్కువ. బంగారంలోనూ రాబడులు వస్తాయి. కాకపోతే ఈక్విటీలతో పోలిస్తే తక్కువ. ఈ రెండింటికి పెట్టుబడి సాధనాలుగా గుర్తింపు ఉంది. ప్రస్తుతం 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.62వేల స్థాయిలో ఉంది. ప్రస్తుతం సెన్సెక్స్ 60,100 పాయింట్ల స్థాయిలో ఉంది. బంగారం గడచిన యేడాది కాలంలో 15శాతం ప్రతిఫలా నిచ్చింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు, సంక్షోభాలు, ద్రవ్యోల్బణం పెరిగిపోయిన సందర్భాల్లో బంగారం ధరలు పెరగడం సహజం. కానీ గడచిన యేడాది కాలంలో సెన్సెక్స్ రాబడి బంగారం కంటే తక్కువగానే ఉంది. అంతెందుకు 2008 నుంచి చూసినా, ఈక్విటీలతో పోలిస్తే బంగారమే ఒక శాతం అదనపు రాబడి నిచ్చింది. కాకపోతే చారిత్రకంగా చూస్తే ఈక్విటీల్లోనే అధిక రాబడులున్నాయి. అన్ని ప్రముఖ కేంద్ర బ్యాంకులు దూకుడుగా ద్రవ్యపరపతి విధానాలు చేపట్టడంతో అంతర్జాతీయంగా ఆర్థిక మందగమనం చోటు చేసుకుంది. ఇది బంగారానికి మద్దతుగా నిలుస్తుంది. దీనికి తోడు అన్ని కేంద్ర బ్యాంకులు సురక్షిత సాధనమైన బంగారం కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇవ్వడం ధరలకు మద్దతునిచ్చింది అని స్టాక్ నిపుణులు వెల్లడించారు. బంగారం ఎప్పుడూ 7-8 శాతం మేర దీర్ఘకాలంలో రాబడులను ఇస్తుంది. సెన్సెక్స్ 12 నుంచి 15 శాతం మేర వార్షిక రాబడులను అందించగలదు. భారత్ వృద్ధి సామర్థ్యాలను గమనిస్తే బంగారం కంటే సెన్సెక్స్ ముందుగా కొత్త గరిష్టాలకు చేరుకుంటుందని భావించవచ్చు అని నిపుణులు వెల్లడించారు.

## మస్క్‌ను దాటేసిన లూయిస్ విట్టన్ ఆర్నాల్డ్..



**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** యూరప్‌కు చెందిన ప్రపంచంలోని అతి పెద్ద లగ్జరీ గూడ్స్ గ్రూప్ ఎల్‌వీఎంహెచ్ మార్కెట్ కేపిటలైజేషన్ 500 బిలియన్ డాలర్లను చేరుకుంది. దీంతో కంపెనీ ప్రపంచంలోనే టాప్-10 అతి పెద్ద కంపెనీల జాబితాలో ప్రవేశించిన కొద్ది రోజులకే రికార్డులు సృష్టిస్తోంది. ఈనెలలో దాని షేర్లు దాదాపు 7శాతం మేర పెరగడంతో మార్కెట్ విలువ కూడా పెరిగి కంపెనీ తాజా రికార్డును సృష్టించింది. మొదటి త్రైమాసికంలో బలమైన అమ్మకాలతో రికార్డు సాధించిన యూరోపియన్ కంపెనీగా నిలిచింది. అయితే ఇదే క్రమంలో టెస్లా విలువ 23శాతం పడిపోయింది. టెస్లా ధరల తగ్గింపును ప్రకటించడంతో లాభాలపై ప్రభావం చూపడంతో విలువ కూడా 505 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎల్‌వీఎంహెచ్ విలువ పెరుగుదలతో బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద దాదాపు 212 బిలియన్ డాలర్లకు చేరుకుంది. దీంతో ఎలాన్ మస్క్ తొలి స్థానాన్ని కోల్పోయారు. దీనికి ముందు భూమిపై అత్యంత ధనికుడిగా ఉన్న మస్క్ సంపద 165 బిలియన్ డాలర్లుగా ఉంది. 73యేళ్ల వయస్సులో ఆర్నాల్ట్ కొత్త రికార్డును సృష్టించారు. ఒక నివేదిక ప్రకారం లూయిస్ విట్టన్ చైర్మన్, బెర్నార్డ్ ఆర్నాల్ట్ తన తర్వాత పగ్గాలను వారసులకు అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రధాన కార్యాలయంలో ఓ ప్రైవేట్ డైనింగ్ విందుకు తన ఐదుగురు పిల్లలను పిలిచారు. 90 నిమిషాల పాటు జరిగిన భోజనం సమావేశంలో బిలియనీర్ పిల్లలను కంపెనీకి సంబంధించిన అనేక విషయాలపై ప్రశ్నించారు. అయితే దీనిలో మెరిట్ ఆధారంగా ఉత్తీర్ణత సాధించిన వారికి కంపెనీ పగ్గాలు అదే అవకాశం ఉందని తెలుస్తోంది.

## డిస్నీలో రెండోసారి లేఆఫ్‌లు




**ముంబై, ఏప్రిల్ 25:** ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి వల్ల లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోవాల్సి వచ్చింది. దిగ్గజ సంస్థలు కూడా సిబ్బందిని తొలగించాయి. ఈ లేఆఫ్‌లు ఒక్క టెక రంగానికే పరిమితం కాలేదు. వివిధ సెక్టార్స్‌లోనూ ఉద్వాసనలకు మార్గం తెరిచాయి. ఉద్యోగుల సంఖ్యను ఒకేసారి తగ్గిస్తే భారీ సంఖ్యలో కొలువులు కోల్పోయి, ఆయా సంస్థల బ్రాండ్ ఇమేజ్ తగ్గుతుందని కాబోలు, రెండు, మూడు అంటూ విడతల వారీగా కార్పొరేట్ కంపెనీలు సిబ్బందిని తొలగిస్తున్నారు. ఎంటర్‌టైన్ మెంట్ దిగ్గ. సంస్థ డిస్నీ 4వేల మంది ఉద్యోగులను ప్రభావితం చేసే రెండవ రౌండ్ తొలగింపులను ప్రకటించింది. అయితే మూడవ రౌండూ త్వరలోనే మొదలవుతుందని సిఎన్‌బిసి నివేదిక పేర్కొంది. డిస్నీ తన శ్రామిక శక్తిలో 7వేల ఉద్యోగాలను తగ్గించాలని యోచిస్తోంది. తద్వారా 5.5 బిలియన్ డాలర్ల ఖర్చులు తగ్గించుకోవాలని భావిస్తోంది. భవిష్యత్తు ప్రణాళికరపే అమలు చేయడానికి సీనియర్ లీడర్ షిప్ శ్రద్ధగా పని చేస్తోందని కంపెనీ ఉద్యోగులకు రాసిన ఓ నోట్‌లో వెల్లడించింది. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి నిర్ణయించినట్లు చెప్పింది. రెండవ రౌండ్ ఉద్యోగాల కోతలు డిస్నీ ఎంటర్‌టైన్‌మెంట్, ఇఎస్‌పిఎన్‌లలో ఉండనున్నాయి. డిస్నీ పార్క్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఉత్పత్తులపై ఇవి తీవ్ర ప్రభావం చూపనున్నాయి. ఈలేఆఫ్ బాధితులు బర్బాంక్, కాలిఫోర్నియా, న్యూయార్క్ మరియు కనెక్టికట్ వరకు దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్నట్లు పిఎన్‌బిసి నివేదించింది. డిస్నీ ప్రధాన విభాగంగా కార్యాచరణ నియంత్రణ, ఆర్థిక బాధ్యతతో ముందుకు సాగుతూ సమర్థవంతమైన, చురుకైన మార్గాలను అన్వేషించాల్సి ఉంటుందని ఇఎస్‌పిఎన్ సిఇఒ జిమ్మీ పిటారో ఉద్యోగులకు తెలిపారు.

## ఎంజీ మోటార్స్, బివైడి ఇండియాతో జెఎస్‌డబ్ల్యూ చర్చలు!




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** సజ్జన్ జిందాల్ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వాహన తయారీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. అందుకోసం ప్రముఖ వాహన తయారీ సంస్థ ఎంజీ మోటార్స్ ఇండియాతో చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. చైనాకు చెందిన బివైడి ఇండియా కంపెనీలో కూడా వాటా కొనుగోలు కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈ యేడాది ప్రారంభంలో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఇతర రంగాలకు కూడా విస్తరించాలనే లక్ష్యంతో ఉందని కంపెనీ చీఫ్ ఫైనాన్సింగ్ ఆఫీసర్ శేషగిరి రావు తెలిపిన విషయం విదితమే. అందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఉన్న భవిష్యత్తు అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిక్ వాహనాల తయారీలోకి ప్రవేశించే ఆసక్తి ఉన్నట్లు చెప్పారు. ముందుగా కార్ల తయారీలోకి ప్రవేశించాలని కంపెనీ భావిస్తోందని, ప్రస్తుతం దీనిపై సంస్థలో అంతర్గత చర్చలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. తాజాగా వాటా కొనుగోలు ప్రక్రియపై ఎంజీ మోటార్స్ ఇండియా, బివైడి ఇండియాలతో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ చర్చలు జరుపుతోందని కంపెనీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ అంశంపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

# వాణిజ్యం

## లాభాల్లోకి ఎల్‌ఐసి షేర్లు



**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ దిగ్గజ బీమా సంస్థ ఎల్‌ఐసి యేటా కేంద్ర ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూరుస్తూ భారత ఆర్థిక రంగం వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం ప్రీమియం ఆదాయంలో 17శాతం పెరుగుదల నమోదు చేసినట్లు వెల్లడించింది. ఎల్‌ఐసి మొత్తం ప్రీమియం ఆదాయం యేడాది క్రితం 1.99 లక్షల కోట్లు కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2.32 లక్షల కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. క్రితం ముగింపుతో పోలిస్తే మంగళవారం ప్రారంభ ట్రేడింగ్‌లో ఎల్‌ఐసి స్టాక్ 0.31 శాతం లాభంతో 551 వద్ద ట్రేడవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ 3.48 లక్షల కోట్లకు చేరింది. సాంకేతిక అంశాలపరంగాచూస్తే, ఆర్‌ఎస్‌ఐ 46.3 వద్ద ఉంది. స్టాక్ 5, 20 రోజుల మూవింగ్ యావరేజ్‌లపైన ట్రేడవుతోంది. అయితే 50, 100 మరియు 200రోజుల ఎస్‌ఎంఎ కంటే దిగువన ఉంది. ఈ యేడాది మొత్తంలో ఎల్‌ఐసి స్టాక్ 19.76 శాతం క్షీణించింది. 17 మే, 2022న 920 వద్ద ట్రేడయ్యి యేడాది గరిష్టస్థాయిని, 29, మార్చి 2023న 530.20 వద్ద యేడాది కనిష్టస్థాయిని నమోదుచేసింది. యేడాది కనిష్టానికి 3.77 శాతం దూరంలో బిఎస్‌ఇలో స్టాక్ ట్రేడవుతోంది. వసూలు చేసిన ప్రీమియం పరంగా మార్చి 2023 నాటికి ఎల్‌ఐసి 62.58 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ డేటా ప్రకారం ప్రైవేట్ బీమా సంస్థలు కూడా మార్చిలో గణనీయమైన ప్రీమియంను సేకరించాయి. నాన్-లింక్డ్ పాలసీలకు ఏప్రిల్ 1న పన్ను మినహాయింపు ఉపసంహారణకు ముందు చివరి నిమిషంలో కస్టమర్ల హడావిడి కారణంగా లాభపడినట్లు తెలుస్తోంది.

## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించడం వంటి పరిణామాలతో మార్కెట్లు కాస్త ఒడుదుడుకులకు లోనయ్యాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.91 వద్ద నిలిచింది. ఉదయం 60,202 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్, కాసేపటికి స్వల్ప నష్టాల్లోకి జారుకుంది. మళ్లీ కోలుకుని 60,268 పాయింట్ల వద్ద గరిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 74.61 పాయింట్లు పుంజుకొని 60,130.71 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 25.85 పాయింట్లుపెరిగి17,769.25 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్ 2.38 శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 2.11 శాతం, ఎయిర్‌టెల్ 1.60శాతం, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా 1.28శాతం చొప్పున ఈ షేర్లు లాభాల్లో ముగి సాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.47శాతం, హెచ్‌డిఎఫ్‌సి 1.15శాతం, టెక్ మహీంద్రా 0.90 శాతం, సన్‌ఫార్మా 0.67శాతం, యాక్సిస్ బ్యాంకు 0.51శాతం ఇండస్ ఇండ్ బ్యాంకు 1.76 శాతం, భారతీ చొప్పున నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.